PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 346 | విజయవాడ, గురువారం 17 జులై 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday17 July 2025 | Rs

నేడు ఒడిస్సా బంద్

- ముఖ్యమంత్రి రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్
- మృతురాలి తండ్రిని పరామర్శించిన రాహుల్

7

టాప్‌లోనే బుమ్రా

- ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల

8

జల వివాదాలపై నిపుణుల కమిటీ

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి, తెలుగురాష్ట్రాల సిఎంల సమావేశంలో నిర్ణయం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జల వివాదాల పరిష్కారానికి నిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాలని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సిఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కార్యాలయంలో బుధవారం ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కృష్ణా, గోదావరి జలాలపై ఇప్పటికే ఉన్న వివాదాలపై సాంకేతిక, పరిపాలన నిపుణులతో కమిటీ వేసి, పరిష్కారం చేసుకోవడానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అంగీకరించారు. సోమవారం లోగా ఈ కమిటీ ఏర్పాటు కానుంది. తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాలపై చర్చించడం కోసమే ప్రత్యేకంగా నిర్వహించిన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు సాగిన ఈ సమావేశంలో వివిధ అంశాలు చర్చకు వచ్చాయి. కృష్ణా నది ప్రాజెక్టుల నుండి విడుదలవుతున్న నీటి లెక్కలు సేకరించడానికి టెలిమెట్రీ యంత్రాలను ఏర్పాటు చేయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు. వీటితో పాటు మరికొన్ని నిర్ణయాలనూ తీసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డితోపాటు కేంద్ర ప్రభుత్వ, ఇరు రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు.

నిపుణుల కమిటీ రిపోర్టు మేరకే తదుపరి చర్యలు : రేవంత్ రెడ్డి

నిపుణుల కమిటీ నివేదిక మేరకే తదుపరి చర్యలు ఉంటాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశంలో ఏపి ప్రభుత్వం నుంచి గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని అన్నారు. అ జెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చ ఉండదన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగిందని, ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించిందని తెలిపారు. రెండు రాష్ట్రాలు గొడవలు పెట్టుకోవాలని కొందరు చూస్తున్నారని, వివాదాలు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవడమే తమ అజెండా అని అన్నారు. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదిక టెలీమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపి ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలు ఉన్నాయని, అందుకే టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు.

రెండు రాష్ట్రాలకు న్యాయం చేసేందుకే : నిమ్మల రామానాయుడు

రెండు రాష్ట్రాలకు న్యాయం చేసేందుకే కమిటీ వేయాలన్న నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాధించిన పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు, అలాగే తెలంగాణ లేవనెత్తిన కృష్ణా, గోదావరి నదీ జలాల సమస్యలు సాంకేతిక అంశాలతో కూడుకుని ఉన్నాయని అన్నారు. ఈ సాంకేతిక అంశాలకు పరిష్కారం చూపేందుకు కమిటీ నిర్ణయం తీసుకోవాలని అన్నారు.కాలయాపన లేకుండా సోమవారంలోగానే కమిటీ వేసేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

ఇవీ నిర్ణయాలు

- రెండు రాష్ట్రాల్లోని గోదావరి, కృష్ణా నదీ జలాల వివాదాల పరిష్కారానికి నిపుణుల కమిటీ ఏర్పాటు.
- ప్రాజెక్టుల నుండి నీటి విడుదల లెక్కల కోసం టెలిమెట్రీ యంత్రాల ఏర్పాటు
- అమరావతిలో కృష్ణా నదీ జలాల యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి), హైదరాబాద్‌లో గోదావరి నదీ జలాల యాజమాన్య బోర్డు (జిఆర్ఎంబి) ఏర్పాటు
- శ్రీశైలం ప్రాజెక్ట్‌కు మరమ్మత్తులు

కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్ సమక్షంలో న్యూఢిల్లీలో సమావేశమైన చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి

అమెరికా సెనెటర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే

రష్యాతో వ్యాపారం చేస్తే 100 శాతం సుంకాలు

- భారత్‌కు నాటో హెచ్చరిక
- చైనా, బ్రెజిల్‌కు కూడా
- పుతిన్‌కు ఫోన్‌చేసి శాంతి చర్చలకు ఒప్పించాలని హుకుం

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బాటలోనే నాటో కూడా నడుస్తోంది. తాజాగా రష్యాతో వ్యాపార లావాదేవీలను మానుకోవాలని భారత్‌కు సూచించింది. తమ సూచనలు ఖాతరు చేయకుండా మాస్కోతో వ్యాపార సంబంధాలను కొనసాగిస్తే భారత్‌పై వందశాతం సుంకాలు విధిస్తామని హెచ్చరించింది. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే ఈ హెచ్చరికలు జారీ చేశారు. భారత్ తో పాటు చైనా,బ్రెజిల్‌కు కూడా ఇదే హెచ్చరికలు వర్తిస్తాయని ఆయన చెప్పారు. అమెరికాకు చెందిన సెనెటర్లతో బుధవారం ఆయన సమావేశమైనారు. ఈ సందర్భంగానే ఆయన ఈ హెచ్చరికలు జారీ చేశారు.

'చైనా అధ్యక్షుడు, భారత ప్రధాని, బ్రెజిల్ అధ్యక్షుడు ఎవరైనా సరే, రష్యాతో వ్యాపారం చేస్తూ, చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తే తీవ్రంగా పరిగణిస్తాం.ఆ దేశాలపై 100శాతం సుంకం విధిస్తాం. మాస్కోలోని ఆ వ్యక్తి (రష్యా అధ్యక్షుడు పుతిన్) శాంతి చర్చలకు రాకపోతే పరిస్థితి ఇంకా తీవ్రంగా ఉంటుంది. ఈ పరిణామాలు రష్యాతో వ్యాపారం చేసే దేశాలను తీవ్రంగా దెబ్బతీస్తాయి. ' అని ఆయన అన్నట్లు పలు వార్తాసంస్థలు పేర్కొన్నాయి.

'ఈ అంశాలను ఆ దేశాలు దృష్టిలో ఉంచుకోవాలి. వెంటనే పుతిన్‌కు ఫోన్ చేసి శాంతి చర్చలకు ఒప్పించి తీసుకురావాలి' అని కూడా నాటో సెక్రటరీ జనరల్ అన్నట్లు వార్తలు వచ్చాయి. ఉక్రెయిన్‌కు ఒక వైపు ఆయుధాలు సరఫరా చేస్తున్న అమెరికా అదే సమయంలో యుద్ధాన్ని ఆపాలంటూ రష్యాపై ఒత్తిడి తీసుకువస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రష్యా ఎగుమతుల కొనుగోలుదారులపై వంద శాతం సుంకం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మంగళవారం ప్రకటించారు. ఆ ప్రకటన వెలువడిన 24 గంటల్లోనే నాటో సైతం అదే హెచ్చరికను జారీ చేయడం గమనార్హం. అయితే, దీనిపై భారత్ అధికారిక స్పందన బుధవారం రాత్రి పొద్దుపోయేంతవరకు వెలువడలేదు.

రాజధాని రెండవ దశ భూసమీకరణకు నిధులు ఎలా?

- ప్రభుత్వంలో చర్చ

2

మేక్ ఇన్ ఇండియాకు తూట్లు..!

- ట్రంప్ అధిక టారిఫ్‌లు, దిగుమతుల ఎఫెక్ట్
- ఆటో, ఫార్మా, స్టీల్ రంగాలపై ఒత్తిడి
- నేటితో ముగియనున్న వాణిజ్య చర్చలు

3

సెజ్‌కు భూములిచ్చేది లేదు

- తేల్చి చెప్పిన కె కోటపాడు రైతులు
- భూములు ఇవ్వబోమని తహశీల్దార్‌కు వ్యక్తిగత దరఖాస్తులు

3

228 మందికి ఒక్కటే మరుగుదొడ్డా..?

ప్రభుత్వ హాస్టల్స్‌లో సౌకర్యాలపై హైకోర్టు విస్మయం

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ, బిసి, గురుకుల హాస్టళ్ల పరిస్థితి దయనీయంగా ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిల్లలు చదవుకునే హాస్టళ్ల దుస్థితిపై విస్మయం వ్యక్తం చేసింది. బెడ్లు, బెడ్ షీట్లు, దిండ్లు ఇవ్వడం లేదని, తాగునీరు, పౌష్టికాహారం కూడా సరిగ్గా లేదని ఆక్షేపించింది. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్లు మరుగుదొడ్లు, బాత్రూములు లేకపోతే ఎలాగని ప్రశ్నించింది. ఉన్నవి కూడా వాడుకునేలా లేవంది. హాస్టల్ బిల్డింగ్స్ కూలిపోయే దశలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఏదైనా జరిగితే అందులోని విద్యార్థుల పరిస్థితి ఏం కావాలని అధికారులను నిలదీసింది.

రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ప్రభుత్వం నిర్వహించే 65 హాస్టళ్లను పరిశీలించిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆఫీసర్ నివేదిక ప్రకారం.. 'నర్సీపట్నంలోని బాలిక హాస్టల్‌లో 228 మంది విద్యార్థినులుంటే ఒకే ఒక్క మరుగుదొడ్డి, ఒక్కటే బాత్రూమ్ ఉంది. విజయనగరంలోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో 33 మంది విద్యార్థులుంటే అసిస్టెంట్ పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. విజయనగరంలోని ఒక ప్రభుత్వ హాస్టల్లో ఇంటర్మీడియట్, డిగ్రీ చదివే విద్యార్థినులు 168 మంది ఉంటే, 16 మంది ఒకే గదిలో నివాసం ఉంటున్నారు. పది గదులే ఉన్నాయి' అని హైకోర్టు చెప్పింది. ఈ ఏడాది సాంఘిక సంక్షేమ, బిసి, గురుకుల హాస్టళ్లు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం రూ.633 కోట్లు కేటాయించిందని, అయినా పరిస్థితులు దయనీయంగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ గైడ్‌లైన్స్ ప్రకారం ఎంత మేరకు నిధులు అవసరమో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. వీటిపై వివరాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్లు ఈ నెల 21న జరిగే విచారణలో ఆన్‌లైన్‌లో హాజరై స్వయంగా చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఆదేశించింది. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా హాస్టల్స్‌లో వసతులు లేవంటూ కీతినీడి అఖిల్ శ్రీగురు తేజ 2023లో వేసిన పిల్ విచారణ సమయంలో హైకోర్టు గతంలో ఐదు హాస్టల్స్‌లో పరిస్థితులపై నివేదిక తెప్పించుకుంది.

వంద జిల్లాల్లో ధన ధాన్య కృషి యోజన

- కొత్త పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం
- శుభాంశు శుక్లాకు అభినందనలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా వంద జిల్లాలో ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన అనే నూతన పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బుధవారం నాడిక్కడ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన మంత్రి వర్గం సమావేశం పలు నిర్ణయాలు తీసుకుంది. అలాగే యాక్సియం – 4 మిషన్ విజయం కావడంపై హర్షం వ్యక్తం చేసింది. ఈ మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష యాత్రకు సురక్షితంగా వెళ్లి తిరిగివచ్చిన భారతీయ వ్యోమగామి శుక్లాను అభినందిస్తూ కేంద్ర మంత్రివర్గం తీర్మానం ఆమోదించింది. క్యాబినేట్ అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించారు. రైతుల అభ్యున్నతి కోసం తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగా ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని అన్నారు. ఈ పథకం కింద 100 జిల్లాల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. 11 విభాగాలకు సంబంధించి ప్రస్తుతం అమల్లో ఉన్న 36 రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ప్రైవేటు రంగంతో భాగస్వామ్యం ఉన్న పథకాలను ఏకీకృతం చేస్తూ ఈ పథకం అమలవుతుందని తెలిపారు. రూ.24 వేల కోట్లతో ఈ పథకం అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పంటకోత తర్వాత నిల్వను పెంచుతుందన్నారు. పంటల వైవిధ్యం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరుస్తుందన్నారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుందని, ఈ కార్యక్రమంతో 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడానికి ఎన్‌టిపిసి రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్, జాయింట్ వెంచర్స్, అనుబంధ సంస్థలలో పెట్టుబడులు పెట్టడానికి ఎన్‌టిపిసి లిమిటెడ్‌కు విద్యుత్ కేటాయింపును పెంచేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గం కమిటి (సిసిఈఎ) ఆమోదం తెలిపిందని అన్నారు. ఎన్‌టిపిసి అనుబంధ సంస్థ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను అభివృద్ధి పరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు కేటాయింపును మంజూరు చేసిందని తెలిపారు. ఎన్‌టిపి ఈక్విటీ ఇన్ఫ్యూషన్ రూపంలో ఎన్‌జిఈఎల్‌లో ఇప్పటి వరకు రూ. 7,500 పెట్టుబడి పెట్టినట్లు వివరించారు. ఇక ఎన్‌జిఈఎల్‌లో రూ. 20 వేల కోట్ల పెట్టుబడికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపారు. దీంతో 2032 నాటికి 60 గిగా వాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడానికి పునరుత్పాదక ఇంధన (ఆర్‌ఈ) సామర్థ్యాన్ని పెంచుతుందని అన్నారు. నవరత్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు (సిపిఎస్‌ఈలు) వర్తించే ప్రస్తుత పెట్టుబడి మార్గదర్శకాల నుండి ఎన్‌ఎల్‌సి ఇండియా లిమిటెడ్ (ఎన్‌ఎల్‌సిఐఎల్)కు ప్రత్యేక మినహాయింపును కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గం కమిటి (సిసిఈఎ) ఆమోదించిందన్నారు. ఈ వ్యూహాత్మక నిర్ణయం ఎన్‌ఎల్‌సిఐఎల్ పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ఎన్‌ఎల్‌సి ఇండియా రెన్యూవబుల్స్ లిమిటెడ్ (ఎన్‌ఐఆర్‌ఎల్)లో రూ.7,000 కోట్లు పెట్టుబడి పెట్టడానికి, ఎన్‌ఐఆర్‌ఎల్ వివిధ ప్రాజెక్టులలో నేరుగా, లేకపోతే జాయింట్ వెంచర్ల ఏర్పాటుతో పెట్టుబడి పెట్టడానికి వీలు కల్పిస్తుందని అన్నారు.

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్

ప్రశ్నిస్తే కేసులు... దాడులు

- ప్రభుత్వ మోసాలపై 21 నుండి ఇంటింటికి..
- విలేకరుల సమావేశంలో జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రతిపక్ష పార్టీగా రాష్ట్రంలోని సమస్యలపై ప్రశ్నిస్తుంటే కేసులు బనాయిస్తున్నారని, దాడులకు పాల్పడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలోబుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీకి చెందిన కీలక నేతలందరిని ఏదోఒక పేరుతో కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని చెప్పారు. డిజి స్థాయి పోలీసు అధికారులపైనా కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. వేధింపులు తట్టుకోలేక యువ ఐపిఎస్‌లు రాజీనామా చేసి పోతున్నారని అన్నారు. పార్టీ కార్యక్రమానికి వెళుతున్న కృష్ణాజిల్లా జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికపైనా, నెల్లూరు జిల్లాలో మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపైనా పోలీసుల సమక్షంలోనే దాడులు జరిగాయని తెలిపారు. దాడులు, దౌర్జన్యాలు, కేసులతో చంద్రబాబు అనుసరిస్తున్న ఈ విధానం ఇప్పుడు విత్తనంగానే ఉన్నా, భవిష్యత్తులో చెట్టు అవుతుందని అన్నారు. ప్రభుత్వం మారిన తరువాత ఇప్పుడు వేధింపులు చేస్తున్న వారందరి సంగతి చూస్తామని, వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరిస్తూ ఈ నెల 21వ తేది నుండి ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. ఏడాది కాలం నుండి కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదన్నారు. 18 వేల కోట్ల రూపాయల విద్యుత్ భారం వేశారని అన్నారు. కొన్ని చోట్ల డిఐజిలు మాఫియా డాన్లుగా వ్యవహరిస్తూ ఇసుక, మద్యం, బెల్టుషాపుల నుండి పెద్దఎత్తున వసూళ్లు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై మాట్లాడేందుకు వెళుతుంటే మిగతా 7లో



'నారాయణ' విద్యార్థి ఆత్మహత్య

- కళాశాల వద్ద విద్యార్థి సంఘాల నిరసన
- 14 మంది నేతల అరెస్టు
- స్టేషన్‌కు తరలింపు

ప్రజాశక్తి- విజయవాడ సిటీ

విజయవాడ భవానీపురం క్యాంపస్‌కు చెందిన నారాయణ కళాశాల విద్యార్థి రత్నాకరం జీవన్ సాయి (17) బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జీవన్ సాయి విద్యాధరపురంలోని ఇంట్లో ఉరివేసుకున్నాడు. సాయి ఆత్మహత్యకు కళాశాల యాజమాన్యం వేధింపులే కారణమంటూ ఆ విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల నేతలు, విద్యార్థులు ఆందోళనకు దిగాయి. విద్యార్థి సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... రత్నాకరం జీవన్ సాయి... భవానీపురంలోని నారాయణ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి చదువుతున్నాడు. మాథ్స్ లెక్చరర్ ఎం.వి.రావు సరైన మార్కులు రాలేదంటూ, సరిగా చదవడంలేదంటూ సాయిని క్లాసు రుములో తోటి విద్యార్థుల మధ్య దుర్భాషలాడి కొట్టారు. దీంతో, ఆ విద్యార్థి గత రెండు రోజుల నుండి కళాశాలకు వెళ్లలేదు. తీవ్ర మనస్తాపంతో బుధవారం విద్యాధరపురంలోని ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో కళాశాల ముందు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యాన విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు, విద్యార్థి సంఘాల నేతలకు మధ్య తోపులాట జరిగింది. ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, వైసిపి విద్యార్థి విభాగం నాయకులను పోలీసులు ఈడ్చి పడేశారు. మొత్తం 14 మంది నాయకులను అరెస్టు చేసి జీపుల్లో బలవంతంగా వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

నారాయణను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలి : విద్యార్థి సంఘాల నాయకులు

ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ కళాశాల యజమాని అయిన మంత్రి నారాయణను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని, కళాశాల గుర్తింపు రద్దు చేయాలని, ప్రిన్సిపల్, సంబంధిత అధ్యాపకుడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడితే యాజమాన్యం కనీసం స్పందించలేదన్నారు. విద్యార్థి ఆత్మహత్యకు కళాశాల యాజమాన్యమే బాధ్యత వహించాలని, విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో విద్యార్థి జీవన్ సాయి మృతదేహం, ఇన్‌సెట్‌లో ఫైల్‌ఫొటో

నల్లపరెడ్డికి ముందస్తు బెయిల్ నిరాకరణ

ప్రజాశక్తి-అమరావతి

కోవూరు టిడిపి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. నల్లపరెడ్డిపై పోలీసులు నమోదు చేసిన కేసులోని సెక్షన్లు అన్నీ ఏడేళ్లలోపు శిక్ష పడేవే కాబట్టి సుప్రీంకోర్టు అర్నేష్ కుమార్ కేసులో ఇచ్చిన మార్గదర్శకాలను అమలు చేయాలని పోలీసులను ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆదేశాలతో ఆమె అనుచరులు పిటిషనర్ ఇంటిని ధ్వంసం చేశారని న్యాయవాది చెప్పారు. దీనిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్పందిస్తూ, భావప్రకటనా స్వేచ్ఛ పేరుతో పిటిషనర్ హద్దు మీరి మాట్లాడారని, ఆ తర్వాత కూడా తన నిర్ణయాన్ని సమర్థించుకుంటూ వీడియో రిలీజ్ చేశారని చెప్పారు.

స్థానిక సంస్థల నిధులపై సర్కారు కన్ను

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

స్థానిక సంస్థలను బలోపేతం చేసే సంగతి అటుంచి ఆ సంస్థలకు అందే అరకొర నిధులపై సైతం రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు మళ్లిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో పాటు, అధికారులు కూడా ఈ విషయమై ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ పెద్దగా ఫలితం ఉండటం లేదు. రెండు నెలల క్రితమే విశాఖ, విజయవాడ కార్పొరేషన్లలో వసూలు చేస్తున్న వృత్తి పన్నును తమకే ఇవ్వాలని ఆర్థికశాఖ ఆదేశించిన సంగతి తెలిసిందే. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా వసూలు చేస్తున్న రహదారి సెస్‌ను కూడా ఖజానాకే బదలాయించాలని నిర్దేశించింది. ఈ తరహాలోనే త్వరలో మరికొన్ని స్థానిక సంస్థలు వసూలు చేసే పన్నులను కూడా నేరుగా ఖజానాలో జమ చేయించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ దిశలో ఇప్పటికే ఆర్థికశాఖ కొన్ని ప్రతిపాదనలను సిద్ధం చేసింది. దీంతో ఇప్పటికే అంతంతమాత్రంగా ఉన్న తమ పరిస్థితి మరింత ఘోరంగా మారుతుందన్న ఆందోళన స్థానిక సంస్థల ప్రతినిధుల్లో వ్యక్తమవుతోంది.

ప్రసన్నకుమార్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు

- హోం శాఖ మంత్రి అనిత

ప్రజాశక్తి - పాయకరావుపేట (అనకాపల్లి)

మహిళా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ఆమె బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో అనిత మాట్లాడుతూ.. వైసిపి అధినేత జగన్ వ్యవహార శైలిపై ధ్వజమెత్తారు. రప్పా రప్పా అని వైసిపి నేతలు అనడాన్ని జగన్ సమర్థిస్తున్నారని, మానవత్వం ఉన్న మనిషిలా ఆయన వ్యవహరించడంలేదని విమర్శించారు. చెల్లి వరసయ్యే ప్రశాంతి రెడ్డిపై ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయస్థానాలు కూడా తప్పు పట్టాయని, జగన్‌కు మాత్రం ఆ వ్యాఖ్యలు తప్పులుగా కనిపించడం లేదన్నారు. జగన్ దగ్గరే అలాంటి వ్యవహార శైలిని ప్రసన్నకుమార్ రెడ్డి నేర్చుకున్నారని, సొంత చెల్లి గురించే తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్‌దని విమర్శించారు. రౌడీషీటర్లను, బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగొట్టుకొని ఆత్మహత్య చేసుకున్న వారినే జగన్ పరామర్శిస్తున్నారని సెటైర్లు వేశారు. జగన్ ఒకసారి తలకాయ, మరోసారి మామిడికాయ తొక్కించారని ఎద్దేవా చేశారు.

కోర్టుల్లోని మసాల్చీలకు వేతనం పెంపు

- న్యాయశాఖ మంత్రి ఫరూక్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కోర్టుల పరిధిలో దినసరి వేతనంతో పనిచేస్తున్న మసాల్చీల వేతనాన్ని రూ.300 నుంచి రూ.570కు పెంచినట్లు రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. వీరు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వేతన సమస్యను ప్రభుత్వం పరిష్కరించినట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేతనాన్ని పెంచడమే కాకుండా నెలలో 26 రోజులకు వర్తింపజేయనున్నట్లు తెలిపారు. నెలకు రూ.14,820 వేతనం అందుకోనున్నట్లు పేర్కొన్నారు.

'ఇండోసోల్'కు భూసేకరణ ఆపండి

- కరేడులో వైసిపి బృందం పర్యటన

ప్రజాశక్తి- ఉలవపాడు

కరేడులో ఇండోసోల్ కంపెనీ కోసం బలవంతపు భూసేకరణ ఆపాలని ప్రభుత్వాన్ని ఎంఎల్‌సి పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి, కందుకూరు మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ డిమాండ్ చేశారు. వైసిపి బృందం కండేరులోని పలు కాలనీల్లో బుధవారం పర్యటించింది. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడింది. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే కొన్ని తరాలుగా బతుకుతున్నామని, తమ భూములు ఇచ్చేది లేదని రామకృష్ణాపురం సంఘం కాలనీకి చెందిన పొన్నం రామలక్ష్మమ్మ తేల్చి చెప్పారు. ప్రభుత్వం తమను భూములు, ఇళ్లు, ఊరు నుంచి బలవంతంగా వెళ్లగొట్టాలని చూస్తుండడం దుర్మార్గమన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక సెంటు భూమి కూడా ఇచ్చేది లేదన్నారు. వ్యవసాయ కార్మికులు మాట్లాడుతూ బలవంతంగా ఇక్కడి భూములు తీసుకుంటే తాము ఉపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి, బుర్రా మధుసూదన్ యాదవ్ స్పందిస్తూ, కరేడు రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

వైద్య బిల్లుల చెల్లింపుల్లో అలసత్వం

- వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల వైద్య ఖర్చుల బిల్లుల చెల్లింపుల్లో అలసత్వం లేకుండా వెంటనే చెల్లించాలని వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ అసోసియేషన్ ట్రెజరర్ వి రెడ్డి శేఖర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యవసర పరిస్థితిలో ప్రభుత్వ గుర్తింపు లేని ఆస్పత్రుల్లో వైద్య పరీక్షలు చేసుకున్న వారి రెండువేల బిల్లులకు పైగా ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఆస్పత్రుల్లో ముందస్తుగా ఖర్చులు పెట్టి ఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉన్నారని పేర్కొన్నారు. చెల్లింపుల్లో ఆర్థికశాఖ తీవ్రమైన జాప్యం చేస్తుందని, వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పోరాటాలతో ప్రభుత్వాన్ని మేల్కొల్పుదాం

- ఎపి మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు
- నేడు 'చలో డిఆర్ఎం'
- రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె

నెల్లూరులో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-యంత్రాంగం

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా మొద్దు నిద్రపోతున్న టిడిపి కూటమి ప్రభుత్వాన్ని పోరాటాలతో మేల్కొల్పాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్‌గ్రేషియా, జిఒ నంబర్ 36 ప్రకారం వేతనాలు అమలు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మె బుధవారమూ కొనసాగింది. ఇందులో భాగంగా నిరసన ప్రదర్శనలు, బైక్ ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగుతుందని కార్మికులు స్పష్టం చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ ధర్నా చౌక్‌లో కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. టిడిపి కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు తీవ్ర ద్రోహం చేసిందని, ఇటువంటి ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకునేందుకు గురువారం నిర్వహించే "చలో డిఎంఎ" కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నందిగామలో చెవిలో పువ్వు, చేతిలో ఖాళీ ప్లేటుతో నిరసన తెలిపారు. తిరువూరులో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.సిహెచ్ సుప్రజతో కలిసి కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకొని మోకాళ్ళపై కూర్చొని నిరసన తెలిపారు. బాపట్ల జిల్లా రేపల్లె పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ వద్ద ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె శిబిరాన్ని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి సందర్శించి.. సిపిఎం తరపున మద్దతు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే టిడిపి కూటమి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. అనంతపురంలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద చేపట్టిన దీక్షకు కెవిపిఎస్ నాయకులు డప్పులు వాయిస్తూ మద్దతు తెలిపారు. గుత్తిలో కార్మికులు గడ్డి తిని నిరసన తెలిపారు. రాయదుర్గంలో చెవిలో పూలు పెట్టుకుని దీక్షా శిబిరం వద్ద సమ్మెను కొనసాగించారు.

సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ధర్మవరం, హిందూపురం ప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలు కొనసాగాయి. నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయ ఎదుట ఆందోళన చేశారు. సమ్మెలో భాగంగా తొలుత బారాషహీద్ దర్గా గ్రౌండ్ నుంచి నగరపాలక సంస్థ కార్యాలయం ప్రధాన గేటు వరకు భారీ నిరసన ర్యాలీ చేశారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఏలూరు జిల్లా నూజివీడులో ర్యాలీ నిర్వహించారు. చింతలపూడి నగర పంచాయతీ ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులు నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు. తిరుపతి జిల్లా గూడూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరాల నుండి టవర్‌క్లాక్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు కార్మికులు ప్రదర్శనగా చేరుకుని నిరసన తెలిపారు. నాయుడుపేటలో బైక్ ర్యాలీ నిర్వహించారు. విజయనగరం, గుంటూరు జిల్లాలో సమ్మె కొనసాగింది.

ఎన్‌టిఆర్ జిల్లా నందిగామలో చెవిలో పువ్వులు పెట్టుకొని, ఖాళీ ప్లేట్లతో నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రమోటీ జూనియర్ లెక్చరర్లకు న్యాయం చేయాలి

- డిపిసి లెక్చరర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ విద్యలో పనిచేస్తున్న ప్రమోటీ జూనియర్ లెక్చరర్లకు న్యాయం చేయాలని డిపిసి గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియోషన్ కోరింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆ అసోసియేషన్ నాయకులు బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. 1998, 1999, 2000, 2001లో కామన్ సీనియార్టీ ద్వారా స్కూల్ అసిస్టెంట్లను జూనియర్ లెక్చరర్లుగా ఉద్యోగోన్నతి కల్పించారని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ సీనియార్టీ ప్రకారం 2018 వరకు ప్రిన్సిపల్‌గా, డిగ్రీ కళాశాలల లెక్చరర్లుగా ఉద్యోగోన్నతి పొందారని తెలిపారు. గతేడాది సీనియార్టీ లిస్ట్‌లో ఉన్న ప్రమోటీలను పక్కనపెట్టి డైరెక్ట్‌గా నియామకమైన వారికి మాత్రమే ప్రిన్సిపల్స్‌గా ప్రమోషన్ కల్పించడంతో సీనియర్లకు అన్యాయం జరిగిందన్నారు. ఒకే కేడర్‌లో పాతికేళ్ల పైగా సేవలు అందిస్తూ అన్ని అర్హతలు ఉన్నప్పటికీ పక్కన పెట్టడం చాలా అన్యాయమని పేర్కొన్నారు. ప్రమోటీ లెక్చరర్లు 210 మంది ఉన్నారని, వీరిలో చాలా మంది 2030 నాటికి రిటైర్ అవుతారని తెలిపారు. ఒకే కేడర్‌లో 30 ఏళ్లకు పైగా పనిచేసి ప్రమోషన్ లేకుండా రిటైర్ కావడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రమోటీ లెక్చరర్లకు న్యాయం చేయాలని కోరారు. హైస్కూల్ ప్లస్‌లకు వీరిని నియమిస్తే న్యాయం జరుగుతుందన్నారు. మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ నాగసురేష్, గౌరవ అధ్యక్షులు రామాంజనేయులు ఉన్నారు.

రైతుల కోసం ఏం చేశారో చర్చకు సిద్ధమా?

- వైసిపి నేతలకు నాదెండ్ల మనోహర్ ప్రశ్న

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి ప్రభుత్వ హయంలో రైతులకు జరిగిన మేళ్లపై చర్చకు సిద్ధమా అని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. విజయవాడ కానూరులోని పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల పక్షాన మాట్లాడుతున్నానని చెప్పుకుంటున్న వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన హయాంలో రైతులకు చెల్లించాల్సిన రూ.1674 కోట్లు ధాన్యం బకాయిలు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టి పదవి నుంచి దిగిపోయారని చెప్పారు. గోదావరి జిల్లాల్లో క్రాఫ్ హాలిడే ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా జగన్‌కు గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రబీ, ఖరీఫ్ సీజన్‌లో రూ.12,857కోట్లు విలువచేసే ధాన్యంన ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ఇప్పటి వరకు రూ.12వేల కోట్లను 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. జగన్‌కు రైతాంగ సమస్యలపై అవగాహన లేదని గుగుల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సమాచారం తెలుసుకుని అవగాహన పెంచుకోవాలని నాదెండ్ల మనోహర్ సూచించారు.

రాజధాని రెండవ దశ భూసమీకరణకు

నిధులు ఎలా?

- ప్రభుత్వంలో చర్చ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతి రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రకటించిన రెండవ దశ భూ సమీకరణకు నిధుల సర్దుబాటు ఎలా అన్న అంశం ప్రభుత్వ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రెండోదశలో 20,496 ఎకరాలు సమీకరించేందుకు సిఆర్‌డిఏ అథారిటీ ఆమోదం తెలిపినా ఆ ప్రక్రియ ప్రారంభం కాకపోవడాకి నిధుల ప్రధాన కారణమని తెలిసింది. ఇటీవల రాష్ట్ర ముఖ్య మంత్రి వద్ద జరిగిన సమావేశంలోనూ ఈ విషయంపైనే ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. గతంలో ఉన్న 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అభివృద్ధి చేసేందుకుగానీ, ఆమోదించిన పనులు పూర్తి చేసేందుకుగానీ కనీసం రూ.64 వేల కోట్లు ఖర్చవుతాయని లెక్కలు వేశారు. రూ.42 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచారు. రూ.20,400 కోట్ల విలువైన పనులు అప్పగించారు. ఇందులోనూ ప్రపంచబ్యాంకు నుండి రూ.15 వేలకోట్లు, హడ్కో, జర్మనీ బ్యాంకుల నుండి మరికొంత మొత్తాన్ని తీసుకుంటున్నారు. ఇవన్నీ కూడా తిరిగి చెలించాల్సిన అప్పులే. మరోవైపు నెలవారీ నిర్వహణ కోసం ఆర్‌బిఐ నుండి ఇతర ఆర్థిక సంస్థల నిధులు సేకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా చేపట్టబోయే సమీకరణకు నిధులను సర్దుబాటు చేయడం కీలకంగా మారింది. పూలింగుకు వెళితే అక్కడ మూడేళ్లలో అభివృద్ధి చేసి ప్లాట్లు తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుత రాజధాని మాస్టర్‌ప్లానును అక్కడ కూడా అమలు చేయాలి. అంటే ఎకరానికి రూ.1.25 కోట్లు చొప్పున ఎంతకాదన్నా కనీసం రూ.25 వేల కోట్ల నుండి రూ.30 వేల కోట్ల రూపాయలు అభివృద్ధికే కావాల్సి ఉంటుంది. ఇంత పెద్దమొత్తం ఎక్కడ నుండి సేకరించాలనే ఆలోచన ప్రభుత్వంలో మొదలైంది.

ఆర్థిక సంస్థల నుండి సేకరణ కష్టమే...

దేశవాళీగా ఎక్కువ అప్పులిచ్చే హడ్కో నుండి ఇప్పటికే రూ.11 వేలకోట్లకుపైనే సిఆర్‌డిఏ తీసుకుంది. బ్యాంకర్ల కన్సార్టియం నుండి కూడా తొలిదశ పూలింగు సమయంలోనే అప్పు తీసుకున్నారు. ఆ మొత్తాన్ని మొత్తాన్ని తిరిగి చెల్లిస్తేనే కొత్తగా అప్పు ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. గత ఐదేళ్లలో బ్యాంకర్ల కన్సార్టియంకు చెల్లించాల్సిన వాయిదాలూ చెల్లించకపోవడంతో వారు కూడా సిఆర్‌డిఏకు నోటీసులు పంపించారు.

వేరే ఆర్థిక సంస్థల నుండి తీసుకొన్న డబ్బుతో వాయిదాలు చెల్లించారు. కొంత అప్పు తీరింది. అయినా కొత్తగా భారీ మొత్తంలో రుణాలు ఇచ్చే అవకాశం లేదని అంటున్నారు. గతంలో తీసుకున్న 217 చదరపు కిలోమీటర్ల రాజధాని చుట్టూ ఇన్నర్ రింగురోడ్డు, అవుటర్‌రింగురోడ్లు నిర్మించి అక్కడ వ్యాపారాభివృద్ధి, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహిస్తే ఆర్థికంగా నిధులు సమకూరుతాయని దాని ద్వారా ఆర్థికంగా ఒడ్డున పడొచ్చని, ఈ లోపు అమరావతి భూములకు ధరలొస్తే అమ్మి అప్పులు తీర్చొచ్చని ప్రభుత్వం లెక్కలు గట్టింది. స్విస్‌ఛాలెంజ్ పద్ధతిలో మందడం తాళ్లాయపాలెం వద్ద 1,850 ఎకరాల్లో సీడ్ క్యాపిటల్ నిర్మించడం ద్వారా భూములకు విలువ పెరుగుతుందని అంచనా వేశారు. అదీ జరగలేదు. 2019లో ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోవడంతో పాటు భూముల విలువలు భారీగా పడిపోయాయి, విలువ పెరగాలంటే రాజధానిలో నిర్మాణాలు చేపట్టాలి. ఈ నేపథ్యంలో సిఎం ఢిల్లీ పర్యటన నుండి తిరిగివచ్చిన తరువాతే ఆర్థిక పరిస్థితిపై స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

తీవ్ర సంక్షోభంలో వ్యవసాయం రంగం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణం
- కౌలు రైతు సంఘం సెమినార్‌లో హరిబాబు

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తోన్న విధానాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభానికి గురైందని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు అన్నారు. నెల్లూరు నగరంలోని జెట్టి శేషారెడ్డి భవన్లో రెండ్రోజులపాటు కౌలు రైతుల సమస్య పరిష్కారంపై సెమినార్ నిర్వహించనున్నారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ అధ్యక్షతన బుధవారం ఈ సెమినార్ ప్రారంభమయ్యాయి. సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గుర్నాథం అధ్యక్షత వహించిన కార్యక్రమంలో హరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల రైతులు, కౌలు రైతులు అత్యంత విలువైన తమ ప్రాణాలను సైతం తీసుకుంటున్నారంటే వ్యవసాయ రంగం ఎంతటి తీవ్రమైన సంక్షోభంలో ఉందో అర్థమౌతోందన్నారు. రాష్ట్రంలో పేదలందరికీ, ప్రతి మనిషికీ రెండెకరాల భూమిని పంపిణీ చేసే అవకాశం ఉందని కోనేరు రంగారావు కమిటీ పేర్కొందన్నారు. భూ పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలూ లేవన్నారు. కార్పొరేట్ సంస్థలకు ఇచ్చేందుకు చట్టాలను తయారు చేస్తున్నాయని తెలిపారు. ఉలవపాడు, కరేడు వంటి ప్రాంతాలల్లో ఎనిమిది వేల ఎకరాల భూమినికార్పొరేట్ సంస్థకు అప్పగించేందుకు ప్రభుత్వం చట్టాలు తయారు చేసిందన్నారు. అమరావతిలో ఎంతో విలువైన భూములను ఏడాదికి ఎకరాకు 99 పైసల చొప్పున లీజుకు ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం సీనియర్ నాయకులు బి బలరాం, బాబూరావు, పొట్టేపాళెం చంద్రమౌలి రైతు సంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తుళ్లూరు గోపాల్ ప్రసంగించారు.

21న సిడిపిఒ కార్యాలయాల ఎదుట ఆందోళనలు

- 3 'అంగన్వాడీ' యూనియన్ల ప్రకటన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్వాడీలకు, బాలింతలకు, గర్భిణులకు, చిన్న పిల్లలకు ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రికగ్నేషన్ విధానం)ను రద్దు చేయాలని, ప్రీ స్కూల్ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ నెల 21న అన్ని సిడిపిఒ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేయనున్నట్లు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్లు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. సెంటర్ల నిర్వహణకు ఒక్క యాప్ మాత్రమే ఉండాలని, గతంలో వలే సంతకం పెట్టించుకుని సరుకులు ఇచ్చే విధానాన్ని కొనసాగించాలని కోరుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి జి సంధ్యారాణి, ఆ శాఖ ముఖ్యకార్యదర్శికి, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి జె లలితమ్మ, ఎపి ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ప్రధాన కార్యదర్శి విఆర్ జ్యోతి సంయుక్తంగా వినతిపత్రాన్ని పంపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలతో గర్భిణి, బాలింతలు, పిల్లలకు అందిస్తున్న సరుకులు పోషణ్ ట్రాకర్, బాల సంజీవిని యాప్ ద్వారానే ఇవ్వాలని నిర్ణయించాయని, అదేవిధంగా సరుకులు ఇచ్చే సమయంలో ఫొటోలు తీసి ఇవ్వాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నట్లు చెప్పారు. బియ్యం, పప్పు, ఆయిల్, గుడ్లు సరుకులు అన్నీ ఒకేసారి రావడం లేదని, మరోవైపు లబ్ధిదారులు వచ్చినప్పుడు ఫోన్లు పనిచేయకపోవడంతో వారు వేచి ఉండటానికి ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. దీంతో అంగన్వాడీలు మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. అంగన్వాడీలకు 2022లో ఫోన్‌లు ఇచ్చారని, వాటిలో 90 శాతం పాడైనట్లు పేర్కొన్నారు. యాప్‌ల నిర్వహణకు కావాల్సిన నెట్ స్పీడ్ ఇవ్వలేదని, ఎటువంటి శిక్షణ లేదన్నారు. మారుమూల ప్రాంతాలు, ఏజెన్సీల్లో అస్సలు సిగ్నల్ ఉండటం లేదని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రీ స్కూల్ నిర్వహణ సక్రమంగా లేక దెబ్బతింటుందన్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్టర్ అయితేనే వచ్చే నెలలో సరుకులు వస్తాయని బెదిరిస్తున్నారని, దీనివల్ల రాబోయే కాలంలో అంగన్వాడీ సెంటర్లకు వచ్చే లబ్ధిదారులు, పిల్లల సంఖ్య తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు.

పూర్ణచంద్రరావు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న వై వెంకటేశ్వరరావు తదితరులు

మోటూరు పూర్ణచంద్రరావుకు కన్నీటి వీడ్కోలు

- మహాప్రస్థానంలో ముగిసిన అంత్యక్రియలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిపిఎం సీనియర్ నాయకులు మోటూరు పూర్ణచంద్రరావు (81)కు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆయన అంత్యక్రియలు బుధవారం జూబ్లిహిల్స్ మహాప్రస్థానంలో ముగిశాయి. హైదరాబాద్‌లోని కాకతీయ నగర్‌లోగల తన నివాసంలో ఆదివారం గుండెపోటుతో పూర్ణచంద్రరావు మృతి చెందారు. ఆయన నివాసంలో ఉంచిన పూర్ణచంద్రరావు భౌతికకాయానికి మాజీ ఎంపి పి మధు, ఆంధ్రప్రదేశ్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, ప్రజాశక్తి సిజిఎం వై అచ్యుతరావు పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, ఎస్ వీరయ్య, జ్యోతి, తెలంగాణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి ప్రభాకర్, డిజి నరసింహారావు, పలువురు ప్రజా సంఘాల నాయకులు కలిసి పూర్ణచంద్రరావు భౌతికకాయంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. అంత్యక్రియల్లోనూ వీరు పాల్గొన్నారు. ఉదయం 11 గంటల సమయంలో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో కాకతీయ నగర్‌లోని నివాసం నుంచి పూర్ణచంద్రరావు అంతిమయాత్ర ప్రారంభమైంది. మధ్యాహ్నం 12 గంటలకు జూబ్లిహిల్స్ మహాప్రస్థానంలో అంతిమ సంస్కారాలను ఆయన పెద్ద కుమారుడు ప్రమోద్ నిర్వహించారు. సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఫార్మా ఇండస్ట్రీలో భద్రతకు తక్షణ చర్యలు

- ప్రజారోగ్య వేదిక డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఫార్మా ఇండస్ట్రీలో భద్రత కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజారోగ్య వేదిక రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి రమణయ్య, టి కామేశ్వరరావు బుధవారం లేఖ రాశారు. ఫార్మా ఇండస్ట్రీలో పెరుగుతున్న ప్రమాదాలు ఆందోళనకర స్థాయికి చేరాయని పేర్కొన్నారు. 2009 నుంచి 2023 మధ్య ఫార్మా ఇండస్ట్రీలో ప్రమాదాల కారణంగా 32 మరణించగా, 41 మంది గాయపడ్డారని తెలిపారు. 2024లో ఎసెన్షియా ఫార్మా అనే ఒకే సంస్థలో 36 మంది మరణించగా, 40 మందికిపైగా గాయాలపాలైనట్లు వెల్లడించారు. ఇటీవల ఎస్ఎస్ ఫార్మాలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. తెలంగాణలోని సిగాచి పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో 44 మంది మరణించారని, అనేక మంది గాయపడ్డారన్నారు. ఈ సంఘటన ఫార్మా రంగంలోని ప్రమాదాలపై దృష్టి సారించాల్సిన అవశ్యకతను స్పష్టం చేస్తోందని తెలిపారు. ఇలాంటి దుర్ఘటనలు కార్మికులతోపాటు సమీపంలోని ప్రజలకు ప్రమాదమన్నారు. ఇది రాష్ట్రానికి ఒక హెచ్చరికలా భావించాల్సి ఉందన్నారు. విశాఖలో 2020లో ఎల్జీ పాలిమర్స్‌లో స్టైరిన్ గ్యాస్ లీక్ అనంతరం మన రాష్ట్రంలో ఫార్మా రంగంలో అనేక ప్రమాదాలు జరిగాయని, ఈ ఘటనలు భద్రతా చర్యల అమలు, పర్యవేక్షణలో లోపాలను సూచిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఫార్మా, కెమికల్ రంగాల్లోని పరిశ్రమల్లో కఠినమైన పర్యవేక్షణ, క్రమం తప్పకుండా భద్రతా తనిఖీలు చేయాలని కోరారు. పరిశ్రమలశాఖకు తగిన వనరులు కేటాయించి, శిక్షణ పొందిన సిబ్బందిని నియమించి, వారికి అవసరమైన పరికరాలను అందించాలని సూచించారు. భద్రతా నిబంధనలు పాటించని, పరిశ్రమలపై లైసెన్స్ రద్దు సహా కఠిన శిక్షలు విధించాలన్నారు. అన్ని పరిశ్రమల్లో కార్మికులకు సమగ్ర భద్రతపై అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్మికుల జీవితాలు, ప్రజల ఆరోగ్యం, భద్రత కంటే పరిశ్రమల లాభాలు ముఖ్యం కాదని, సురక్షితమైన పని వాతావరణం ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

- విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌శాఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎరువులు అక్రమంగా నిల్వ చేసినా, అధిక ధరలకు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎపి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌శాఖ పేర్కొంది. విత్తనాలు, ఎరువుల వ్యాపారులు నిబంధనలకు లోబడి వ్యాపారం నిర్వహించుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో వివిధ షాపులపై వ్యవసాయశాఖతో కలిసి నిర్వహించిన ఉమ్మడి తనిఖీల్లో భాగంగా రెండవ రోజు నిర్వహించిన తనిఖీల్లో రూ.30 కోట్ల విలువైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలు నిలిపివేసినట్లు, 27.78 లక్షల విలువైన ఎరువులు సీజ్ చేసినట్లు తెలిపింది. మొత్తం 450 షాపుల్లో తనిఖీలు చేసినట్లు పేర్కొంది. 93 విత్తనాల దుకాణాల్లో 86.16 క్వింటాళ్ల విత్తనాల అమ్మకాలు నిలిపివేసినట్లు, 208 పురుగు మందుల దుకాణాల్లో 1.54 లక్షల లీటర్ల పురుగు మందుల విక్రయాలు నిలిపివేసినట్లు తెలిపింది. 238 ఎరువుల దుకాణాల్లో 7,278 మెట్రిక్ టన్నుల ఎరువులు విక్రయాలు నిలిపివేసినట్లు, 36.61 మెట్రిక్ టన్నుల ఎరువులు సీజ్ చేసినట్లు పేర్కొంది.

కరేడులో గ్రామస్తులతో మాట్లాడుతున్న డాక్టర్లు, కవులు, కళాకారుల బృందం

మీ పోరాటానికి తోడుగా ఉంటాం

- కరేడు రైతులకు డాక్టర్లు, కవులు, కళాకారుల మద్దతు
- దళిత వాడల్లో పర్యటన

ప్రజాశక్తి-ఉలవపాడు

కరేడు పోరాటానికి ప్రజా సంఘాలు, డాక్టర్లు, కవులు, కళాకారులు, మత్స్యకార సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ బృందాలు కరేడు పంచాయతీ పరిధిలోని పల్లె, పట్టపు, గిరిజన కాలనీల్లో బుధవారం పర్యటించాయి. ఈ సందర్భంగా ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎంవి రమణయ్య మాట్లాడుతూ కరేడు గ్రామంలో రైతులు, వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులు, దళితులు, గిరిజనులు, గ్రామ ప్రజలు ఐక్యంగా చేస్తోన్న పోరాటం చారిత్రాత్మకమని, స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. పచ్చని పంట పొలాలను, నర్సరీలను, వేరుశనగ, చామదుంపలు, ఆకుకూరలు తదితర పంటలను పరిశీలించారు. కరేడు గ్రామం ఎంతో వైవిధ్యభరితంగా ఉందని, ఇలాంటి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా భూ సేకరణ చేయడం దారుణమని అన్నారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో అనేక బీడు భూములున్నాయని, వాటిని వదిలేసి ఇక్కడ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ఇండోసోల్ కంపెనీ కోసం భూసేకరణకు జిఒ ఇవ్వడం సరికాదని తెలిపారు. దళిత, గిరిజన కాలనీలను ఖాళీ చేయించాలనుకోవడం, రైతులకు హడావుడిగా నోటీసులు ఇవ్వడం వంటి ప్రభుత్వ చర్యలు కరేడు ప్రజలకు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయన్నారు. అందుకే జాతీయ రహదారిని దిగ్బంధం చేశామని తెలిపారు. మీరు చేస్తున్న పోరాటానికి కవులు, కళాకారులు, డాక్టర్ల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. మీ ఉద్యమాన్ని డాక్యుమెంటరీగా చేసి ప్రజల్లో ప్రచారం చేసి మీకు మద్దతుగా నిలుస్తామని తెలిపారు. సిఐటియు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, ప్రజాకవి గోపీనాథ్, ప్రజాకళాకారులు రవికుమార్, మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రమణి తదితరులు ప్రసంగించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జివిబి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎం.సుబ్బరాచయుడు, వెంకట సుబ్బయ్య (ఫైల్)

మరణంలోనూ వీడని బంధం

- తండ్రి అంత్యక్రియలకు వచ్చి కుమారుడు మృతి

ప్రజాశక్తి-గోపవరం (వైఎస్ఆర్ కడప)

వైఎస్ఆర్ కడప జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. తండ్రి అంత్యక్రియలకు వచ్చి గుండెపోటుతో కుమారుడు మృతి చెందిన సంఘటన గోపవరం మండలం కాల్వపల్లె గ్రామంలో బుధవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కాల్వపల్లెకు చెందిన మున్నెల్లి సుబ్బరాయుడు (70) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన పెద్ద కుమారుడు వెంకటసుబ్బయ్య (45) కువైట్‌లో పని చేస్తూ పదిరోజుల క్రితం నెల్లూరుకు వచ్చారు. తండ్రి మృతివార్త తెలిసిన వెంటనే ఆయన బుధవారం ఉదయం నెల్లూరు నుండి కాల్వపల్లెకు వచ్చారు. దహన సంస్కారాలకు కావలసిన సామగ్రి కోసం బద్వేల్ వెళ్లిన వెంకటసుబ్బయ్య, తిరుగు ప్రయాణంలో బద్వేల్ చెరువు కట్ట వద్ద అకస్మాత్తుగా కళ్లు దిరగడంతో బైకు ఆపేశారు. వెంట ఉన్న బంధువులు ఆయనను వెంటనే ఆటోలో ఇంటికి పంపించారు. ఆటో దిగుతుండగానే గుండెపోటుతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఒకే రోజు తండ్రి, కుమారుడు ఇద్దరూ మరణించడంతో గ్రామంలో విషాదం నెలకొంది. సుబ్బారాయుడికి ఇద్దరు కుమారులు కాగా.. చిన్న కుమారుడు వెంకటరమణ అనారోగ్య సమస్యలతో దశాబ్దం క్రితం కువైట్‌లో మరణించాడు. ఉన్న ఒక్క కుమారుడు తండ్రి అంత్యక్రియలకు వచ్చి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

ప్రజాప్రతినిధులు హుందాగా వ్యవహరించాలి

- విఆర్ఒల సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజా ప్రతినిధులు ప్రజల ముందు ప్రభుత్వ ఉద్యోగులను కించపరుస్తూ అసభ్యంగా మాట్లాడకుండా హుందాగా ఉండేలా సిఎం ఆదేశాలు జారీ చేయాలని విఆర్ఒల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కడప ఎమ్మెల్యే మాధవీ రెడ్డి స్థానిక పర్యటనలో అక్కడున్న మున్సిపల్ కమిషనరుకు బ్రోకర్‌గా పనిచేస్తున్నావా? అంటూ గ్రామ రెవెన్యూ అధికారిపై నెపం మోపుతూ కించపరుస్తూ మాట్లాడటం తగదన్నారు. ఎమ్మెల్యే మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

సెజ్‌కు భూములిచ్చేది లేదు

- తేల్చి చెప్పిన కె కోటపాడు రైతులు

ప్రజాశక్తి- కె.కోటపాడు (అనకాపల్లి)

తమ ప్రాంతంలో ఏర్పాటు చేయదలచిన సెజ్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ తమ భూములు ఇచ్చేది లేదని అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం ఆర్లి, చింతపాలెం, గరుగుబిల్లి, గుల్లేపల్లి గ్రామాల రైతులు తేల్చి చెప్పేశారు. సెజ్‌కు వ్యతిరేకంగా కోటపాడు పాత విజయ సినిమా హాలు నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. భూములు ఇవ్వబోమని వ్యక్తిగత దరఖాస్తులను తహశీల్దార్‌కు అందజేశారు. రైతులను ఒప్పించే ప్రయత్నం తహశీల్దార్ చేసినా ఎవ్వరూ ఒప్పుకోలేదు. అక్కడ నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో పోలీసులకు, రైతులకు మధ్య వాగ్వాదం జరిగింది. తమకు తెలియకుండా రెవెన్యూ అధికారులు రహస్య సర్వే ఎలా నిర్వహిస్తారని రైతులు ప్రశ్నించారు. వారి పోరాటానికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న, రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన బాబు, గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యర్రా దేముడు మద్దతు తెలిపారు.



తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న వారికి మద్దతు తెలిపి మాట్లాడుతున్న లోకనాథం

లోకనాథం మాట్లాడుతూ 1,200 ఎకరాలకుపైగా విలువైన భూమిని సెజ్ కోసం కేటాయించేందుకు తీవ్ర ప్రయత్నం జరుగుతోందన్నారు. సెజ్‌లకు స్థల కేటాయింపులు రెడ్, ఆరెంజ్, గ్రీన్ జోన్లలో దేనికిందకు వస్తాయో స్పష్టం చేయకుండా భూముల కేటాయింపు చేయరాదని తెలిపారు. ఇప్పటికే అచ్యుతాపురం, పరవాడ ప్రాంతాల్లో వేల ఎకరాలను సెజ్‌లకు కేటాయించినా అక్కడ పూర్తి స్థాయిలో కంపెనీల నిర్మాణం జరగలేదన్నారు.

'శ్రీశైలం'లో పెరిగిన విద్యుదుత్పత్తి

ప్రజాశక్తి -శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం జలాశయం నుండి కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల్లో భారీ స్థాయిలో 35.541 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు జూరాల నుండి విద్యుత్ ఉత్పాదన ద్వారా 36,613 క్యూసెక్కులు, సుంకేసుల నుండి 16,688 క్యూసెక్కులను కలిపి 53,301 క్యూసెక్కుల నీరు జలాశయానికి చేరుతోంది. జలాశయం నీటిమట్టం 885 అడుగులకుగానూ ప్రస్తుతం 881.70 అడుగులు ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 215 టిఎంసిలకుగాను ప్రస్తుతం 197.4616 టిఎంసిలుగా నమోదైంది. గడచిన 24 గంటలలో ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్తు కేంద్రంలో 17.634 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. 36,087 క్యూసెక్కుల నీటిని వినియోగించారు. కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రంలో 17.907 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. 33,106 క్యూసెక్కుల నీటిని వినియోగిం చారు. మొత్తం 35.541 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ దిగువ నాగార్జునసాగర్‌కు 68,338 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి పోతిరెడ్డిపాడుకు 20 వేలు, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 1,600 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

టీచర్ల కాంట్రాక్టు పునరుద్ధరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే ఎపి బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ పరిధిలోని రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న టీచర్ల కాంట్రాక్టును ప్రభుత్వం పునరుద్ధరించింది. ఈ మేరకు బిసి సంక్షేమశాఖ ఎక్స్‌అఫిషియో కార్యదర్శి ఎస్ సత్యనారాయణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ పోస్టులకు సంబంధించి మొత్తం 62 మంది కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లను ఈ ఏడాది జూన్ ఒకటి నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకూ 11 నెలలపాటు పని చేసేలా కాంట్రాక్టును పునరుద్ధరిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సొసైటీ కార్యదర్శి ప్రతిపాదనల మేరకు రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో తరగతులు నిర్వహణ, పరిపాలనలో సమస్యలు లేకుండా ఉండేందుకు ఈ చర్య తీసుకున్నట్లు వెల్లడించారు.

షిర్డీ సాయి, ఇండోసోల్‌పై సిబిఐ విచారణ : బిసివై పార్టీ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్, ఇండోసోల్ సంస్థలపై సిబిఐ విచారణకు ఆదేశించాలని బిసివై పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత బి రామచంద్ర యాదవ్.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు బుధవారం లేఖ రాశారు. 2019 నుంచి ఈ సంస్థలకు ఇచ్చిన భూ కేటాయింపులు, కాంట్రాక్టులపై విచారణ జరపాలన్నారు. అర్హత లేకపోయినా షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్‌కు రూ.వేల కోట్ల కాంట్రాక్టులు కట్టబెట్టారని లేఖలో పేర్కొన్నారు. ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టుకు నిబంధనలకు విరుద్ధంగా భూములు కేటాయించినట్లు తెలిపారు.

మైక్రో ఫైనాన్స్ సంస్థల అక్రమ వసూళ్లను అరికట్టాలి

- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి

ప్రజాశక్తి-రేపల్లె (బాపట్ల జిల్లా)

మహిళల వద్ద నుంచి మైక్రో ఫైనాన్స్ సంస్థల అక్రమ వసూళ్లు, అవినీతిని అరికట్టాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లా రేపల్లె పట్టణంలోని ఎన్‌టిఆర్ నగర్‌లో 'మైక్రో ఫైనాన్స్ అప్పులు, అధిక వడ్డీలు, డ్వాక్రా మహిళల దగ్గర అక్రమ వసూళ్లు' అనే అంశంపై డ్వాక్రా మహిళలు, బాధితులు, పట్టణంలో పలు డ్వాక్రా సంఘాల లీడర్లతో బుధవారం సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డి రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబాల నిర్వహణలో మహిళల బాధ్యత చాలా చోట్ల పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలో పిల్లల చదువులు, ఆరోగ్యాల కోసం తప్పని పరిస్థితుల్లో అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ బ్యాంకులు, డ్వాక్రాలో ఉన్న మహిళలకు కూడా సక్రమంగా ప్రభుత్వం లోన్లు ఇవ్వని నేపథ్యంలో ప్రయివేటు మైక్రో ఫైనాన్స్ కంపెనీలు వద్ద అధిక వడ్డీలకు అప్పులు తీసుకుంటున్నారని, పేదల దగ్గర ప్రయివేట్ సంస్థలు దోపిడీ చేస్తున్నాయని తెలిపారు. మహిళలపై మైక్రో సంస్థల వేధింపులు, అధిక వడ్డీలు ఆపాలయా ఈ నెల 22, 23 ఢిల్లీలో సదస్సు జరుగుతుందన్నారు. 28న విజయవాడలో రాష్ట్రవ్యాప్త సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఐద్వా రేపల్లె పట్టణ నాయకులు కె నాంచారమ్మ అధ్యక్షత వహించారు. సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి తదితర నాయకులు

ప్రభుత్వ బలవంతపు భూసేకరణ ఆపాలి

- భూసేకరణపై 20న రాష్ట్ర స్థాయి సదస్సు
- ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం చేపడుతున్న బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ఈ నెల 20న నంద్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నంద్యాల ఎన్‌జిఒ కాలనీలోని రైతు సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడుతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో సోలార్ ప్రాజెక్టు, గ్రీన్ ఎనర్జీ, ఎస్‌ఇజడ్‌లు వివిధ ప్రాజెక్టుల పేరుతో శ్రీకాకుళం నుండి సత్యసాయి జిల్లా వరకు ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, గ్రామసభల అనుమతి లేకుండా ప్రభుత్వం ఇష్టానుసారంగా భూ సేకరణ చేపడుతూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని, చౌకబారుగా లక్షల ఎకరాల భూములను కట్టబెడుతోందని తెలిపారు. 2013 భూసేకరణ చట్టాన్ని ఉల్లంఘిస్తూ.. రైతులకు న్యాయంగా ఇవ్వాల్సిన పరిహారాన్ని నిరాకరిస్తోందన్నారు. ప్రభుత్వం రైతుల నుండి దౌర్జన్యంగా భూములను లాక్కొని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నం చేస్తోందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో బాధిత రైతులతో రాష్ట్రస్థాయి సదస్సు నంద్యాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు.

'అనంత'లో ఇద్దరు రైతులు ఆత్మహత్య

ప్రజాశక్తి-గుత్తి (అనంతపురం జిల్లా)

నారాయణ, రేవంత్ కుమార్ యాదవ్ (ఫైల్)

అనంతపురం జిల్లాలోని ఇద్దరు రైతులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారు. ఇందుకు సంబంధించి మృతుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... గుత్తి మండలం టి కొత్తపల్లి గ్రామానికి చెందిన యువరైతు నంద్యాల రేవంత్ కుమార్ యాదవ్ (28) తనకున్న ఎనిమిది ఎకరాల పొలంలో పలు పంటలు సాగు చేశారు. వ్యవసాయంతో పాటు బొలెరో వాహనాన్ని బాడుగలకు తిప్పుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవారు.

వర్షాభావంతో గత నాలుగేళ్లుగా సాగుచేసిన పంటల్లో దిగుబడులు రాక నష్టం వాటిల్లడం, బొలెరో బాడుగుల లేకపోవడంతో రూ. 16 లక్షలు అప్పులయ్యాయి. దీంతో మనస్తాపానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి పచ్చిమరిపకాయల లోడుతో తెలంగాణ రాష్ట్రానికి వెళ్లారు. మార్గమధ్యలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. గడ్డం నాగయ్యపల్లికి చెందిన రైతు చిగిచెర్ల నారాయణ (64) తనకున్న 2.20 ఎకరాలతో మరో మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని అరటి పంట చేస్తున్నారు. పంట సాగుకు రూ.పది లక్షల వరకు అప్పులు చేశారు. వరుసగా నష్టాలు రావడంతో తీవ్ర మనస్తాపం చెంది బుధవారం తన ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు.

రోడ్డెక్కిన అన్నదాతలు

శివారు ప్రాంత భూములకు సాగునీరివ్వాలంటూ ఏలూరు, పెదపాడుల్లో రాస్తారోకోలు

ప్రజాశక్తి - ఏలూరుఅర్బన్

కృష్ణా డెల్టా శివారు ప్రాంత భూములకు సాగునీరు అందించాలని ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు బుధవారం ఏలూరు-కైకలూరు రహదారిని దిగ్బంధించారు. ఎండిన వరి నారు, మట్టిగడ్డలతో అన్నదాతలు నిసన తెలిపారు. దీంతో పెద్దఎత్తున ట్రాఫిక్ స్తంభించడంతో ఏలూరు రూరల్ ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు, ప్రత్యేక పోలీసు బలగాలు రంగంలోకి దిగాయి. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. కృష్ణా డెల్టా శివారు ప్రాంత భూములకు సాగునీరందక నారుమళ్లు, నాట్లు వేసిన చేలు ఎండిపోతున్నా ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఏలూరు రూరల్ మండలంలో పది వేల ఎకరాలకుపైగా సాగునీరు అందడం లేదన్నారు. ఇక్కడ సాగునీటి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌కు సాగునీటి సరఫరాపై కనీస అవగాహన లేదని తెలిపారు. రూరల్ ఎస్ఐ ద్వారా రెండు రోజుల్లో నీరందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు చెప్పారని, నీరందించకపోతే మళ్లీ ఆందోళనబాట పడతామని శ్రీనివాస్ స్పష్టం చేశారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

ఏలూరు-కైకలూరు రహదారిపై రాస్తారోకోలో నినదిస్తున్న రైతులు, కౌలురైతులు, నేతలు

పెదపాడు మండలంలో వట్లూరు-పెదపాడు రహదారిపై ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు, కౌలు రైతులు రాస్తారోకో నిర్వహించారు. దమ్ములు చేసుకోవడానికి నీళ్లు లేక అదును దాటిపోతే పంట దిగుబడి రాదని ఆందోళన వ్యక్తం చేశారు.

'పశ్చిమ'లో అమానుషం

- మహిళను స్తంభానికి కట్టేసి చిత్రహింసలు
- వివాహేతర సంబంధం నెపంతో దాడి

ప్రజాశక్తి- భీమవరం

వివాహేతర సంబంధం పెట్టుకుందనే నెపంతో ఒంటరి మహిళపై దాడికి పాల్పడిన అమానుష ఘటన పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలంలో బుధవారం జరిగింది. పాలకోడేరు ఎస్ఐ ఎం.రవివర్మ తెలిపిన వివరాల ప్రకారం... మోగల్లు గ్రామానికి చెందిన దొంగ సుబ్బారావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అదే గ్రామానికి చెందిన మరో ఒంటరి మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. సుబ్బారావు కుమారుడు గల్ఫ్ నుంచి పంపుతున్న సొమ్ముతోపాటు ఇతర ఆస్తి దస్తావేజులు కూడా మహిళకు కట్టబెడుతున్నాడు. దీంతో, భార్యాభర్తల మధ్య కొంతకాలంగా తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సుబ్బారావు భార్య, కుటుంబ సభ్యులు బుధవారం వేకువజామున అత్తిలిలో ఒక గదిలో ఉన్న సుబ్బారావు, ఒంటరి మహిళను గ్రామానికి తీసుకొచ్చి స్థానిక గుడి వద్ద ఉన్న షెడ్డులో స్తంభానికి కట్టేశారు. భార్య, ఆమె కుటుంబ సభ్యులు కలిసి దాడి చేసి వారిద్దరిని గాయపర్చారు. పోలీసులకు సమాచారం అందడంతో గ్రామానికి చేరుకుని మహిళను విడిపించి భీమవరం ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందించారు. సుబ్బారావు భార్యతోపాటు పలువురిని అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

స్తంభానికి మహిళను కట్టేసిన దృశ్యం

విద్యార్థిని హత్య కేసులో కీలక ఆధారాలు

- లోకేష్ పాత్ర లేదు
- మృతురాలిపై అత్యాచారం జరగలేదు
- కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్

ప్రజాశక్తి- జమ్మలమడుగు రూరల్/ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు

గండికోటలో ఇంటర్ విద్యార్థిని వైష్ణవి హత్య కేసులో ప్రియుడి పాత్ర లేదని కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ తెలిపారు. గండికోటలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థిని తన ప్రియుడు లోకేష్‌తో కలిసి గండికోటకు ఉదయం ఎనిమిది గంటలకు వచ్చిందని, 10.40 గంటలకు లోకేష్ ఆ విద్యార్థినిని అక్కడే వదిలిపోయాడని తెలిపారు. విద్యార్థినిపై లోకేష్ కానీ, ఇతరులు కానీ అత్యాచారం చేయలేదని తమ దర్యాప్తులో తేలిందని చెప్పారు. విద్యార్థినిని వివస్త్రగా చెట్ల పొదల్లో పడేయడం చాలా బాధాకరమని, దుర్మార్గపు చర్యని అన్నారు. ఈ కేసుకు సంబంధించి పలు కీలక ఆధారాలు సేకరించామని, త్వరలో పూర్తి వివరాలు తెలియజేస్తామని చెప్పారు. దీనికి ముందు ఆయన ఎస్‌పి అశోక్ కుమార్, జమ్మలమడుగు డిఎస్‌పి వెంకటేశ్వరరావులతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సమావేశంలో వీరితోపాటు జమ్మలమడుగు అర్బన్ సిఐ లింగప్ప పాల్గొన్నారు.

సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న కర్నూలు రేంజ్ డిఐజి

విద్యార్థిని మృతదేహానికి అంత్యక్రియలు

హత్యకు గురైన విద్యార్థిని వైష్ణవి అంత్యక్రియలు ఎర్రగుంట్ల మండలంలోని హనుమనగుత్తిలో కుటుంబ సభ్యులు, బంధువులు బుధవారం నిర్వహించారు. తల్లిదండ్రుల, బంధువుల రోదనలు మిన్నంటాయి.

హంతకులను శిక్షించాలని ఐద్వా ఆందోళన

విద్యార్థినిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయ గాంధీ విగ్రహం వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు గురమ్మ, రమాదేవి మాట్లాడుతూ జిల్లాలో మహిళలు, బాలికపై దాడులు విపరీతంగా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి సత్యనారాయణ ప్రసంగించారు. ఈ ఘటనపై రాష్ట్ర హోం శాఖ మంత్రి స్పందించాలని సిఐటియు కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులురెడ్డి, బి.మనోహర్, కోశాధికారి లక్ష్మీదేవి, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఐఎన్.సుబ్బమ్మ ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.

మేక్ ఇన్ ఇండియాకు తూట్లు..!

- ట్రంప్ అధిక టారిఫ్‌లు, దిగుమతుల ఎఫెక్ట్
- ఆటో, ఫార్మా, స్టీల్ రంగాలపై ఒత్తిడి
- నేటితో ముగియనున్న వాణిజ్య చర్చలు

ప్రజాశక్తి - బిజినెస్ డెస్క్

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియాకు అమెరికా తూట్లు పొడిచే ప్రయత్నంలో ఉంది. ఇప్పటికే దేశంలో మందగమనాన్ని ఎదుర్కొంటున్న తయారీ రంగం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చర్యలతో మరింత ఒత్తిడిని ఎదుర్కొనే సంకేతాలు కనబడుతున్నాయి. అమెరికా-భారత్ మధ్య జరుగుతున్న నాలుగు రోజుల వాణిజ్య చర్చలు గురువారం నాటితో ముగియనున్నాయి. ఆగస్టు 1 గడువు ముందు తాత్కాలిక ఒప్పందం కుదుర్చుకునే దిశగా చర్చలు వేగంగా సాగుతున్నాయి. జన్యు మార్పిడి విత్తనాలు, పాడి రంగం, స్టీల్, ఆల్యూమినియం, ఆటోమొబైల్ రంగాలు ఈ చర్చలలో కీలక అంశాలుగా ఉన్నాయి. ఈ చర్చల వివరాలను ఇరు దేశాలు చాలా రహస్యంగా ఉంచుతున్నాయి. భారత అధికారులు ఎలాంటి అంశాలను బయట పెట్టడం లేదు. ఈ సంప్రదింపుల్లో అమెరికా ఒత్తిడికి భారత్ తలొగ్గితే ముఖ్యంగా స్టీల్, ఫార్మా, ఆటో పరిశ్రమ రంగాలు సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

యుఎస్‌లో పూర్తిగా తయారయిన విద్యుత్ వాహనాలు భారత్‌కు భారీగా దిగుమతి కానున్నాయి. దీంతో ఇక్కడి వాహన పరిశ్రమ గడ్డుకాలాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ఫార్మా రంగంపై యుఎస్ అధిక టారిఫ్‌లు విధిస్తే ఎగుమతులు తగ్గనున్నాయి. మరోవైపు స్టీల్ రంగంలో 50 శాతం టారిఫ్‌లు ఎగుమతులను దెబ్బతీయనున్నాయి. దీంతో భారత్‌లోని ఈ పరిశ్రమల్లో తయారీ తగ్గనుంది. స్టీల్ ఉత్పత్తులపై అధిక టారిఫ్‌ల వల్ల 2024-25లో ఆ రంగం ఎగుమతులు 2.8 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఈ టారిఫ్‌లను 20 శాతం కంటే తక్కువకు తగ్గించాలని భారత్ కోరుతోంది. మరోవైపు తనకు ఆకర్షణీయమైన ఒప్పందం కోసం అమెరికా అన్ని ఒత్తిడిలను చేస్తోందని సమాచారం.

వాహనాలపై సుంకాల తగ్గింపునకు డిమాండ్..

అమెరికా తన ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి) కంపెనీలైన టెస్లా, ఫోర్డ్‌కోసం భారత మార్కెట్‌లో సులభమైన ప్రవేశం కోరుతోంది. ప్రస్తుతం వీటిపై ఉన్న 70-100 శాతం దిగుమతి సుంకాలను తగ్గించాలని డిమాండ్ చేస్తోంది. అదనంగా బ్యాటరీలు, సెమీకండక్టర్ తదితర ఆటో కాంపోనెంట్‌లపై 15-30 శాతం సుంకాలను తగ్గించాలని అడుగుతోంది. తక్కువ సుంకాలను విధిస్తే రెడీమేడ్ కార్లను భారత్‌కు ఎగుమతి చేయాలని యుఎస్ భావిస్తోంది. ఇందుకు టెస్లా కార్ల దిగుమతినే ముఖ్య ఉదాహరణ. కాగా.. భారత్ ఇక్కడి వాహనాల కంపెనీలకు మద్దతుగా మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉత్పత్తిని పెంచేలా ప్రోత్సాహాలను ఇస్తుంది. ఒక వేళ అమెరికా కంపెనీలకు సులభ మార్కెట్‌ను అనుమతిస్తే.. ఇక్కడి వాహన పరిశ్రమలు ఆర్థిక ఒత్తిడిలోకి జారుకునే ప్రమాదం ఉంది.

సవాళ్లు..

అమెరికా భారత ఉత్పత్తులపై టారిఫ్‌లను పెంచితే ఎగుమతులు పడిపోతాయి. మరోవైపు యుఎస్ వాహనాలపై భారత్ సుంకాలు తగ్గిస్తే ఇక్కడి కంపెనీలు పోటీని తట్టుకోలేవు. ఈ రెండు అంశాల పర్యవసానం ఇక్కడి తయారీ రంగం క్షీణిస్తుంది. ఫలితంగా మేక్ ఇన్ ఇండియా లక్ష్యం నీరుగారుతుంది. దీంతో ఉపాధి కల్పన దెబ్బతింటుంది. అంతిమంగా భారత ఆర్థిక వ్యవస్థ సైకిల్ సంక్షోభంలోకి నెట్టబడే అవకాశాలున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

దళితులపై పెరుగుతున్న దాడులు

- ఆర్‌పిఐ అధ్యక్షులు ఉప్పులేటి దేవీ ప్రసాద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో దళితులపై దాడులు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి దేవీ ప్రసాద్ తెలిపారు. విజయవాడలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల మధ్య అవాంతరాలు పెంచి దాడులు ఉసిగొల్పుతోందని అన్నారు. దళితుల్లోనూ రెండు కులాల మధ్య పరస్పరం ఘర్షణలు రెచ్చగొడుతోందని, ఒక వర్గానికి కొమ్ముకాస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో అనుభవం ఉన్నా ఇలాంటి చర్యలు జరుగుతుండటం అన్యాయమని పేర్కొన్నారు. తెనాలిలో దళిత యువకులను రోడ్డుపై ఇష్టం వచ్చినట్లు కొట్టినా చర్యలు లేవని అన్నారు. ఈ సందర్భంగా ఆర్‌పిఐలో పలువురికి పార్టీ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జి రామారావు, బండి కనకవరప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామాంజనేయులు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కె ప్రసాద్, పిల్లి రాజును నియమించారు.

చిరు వ్యాపారులకు జిఎస్‌టి అధికారుల వేధింపులు

- నోటీసులు జారీ
- బెంగళూరులో నగదు చెల్లింపుల వైపు మొగ్గు

బెంగళూరు : చిరు, చిన్న వ్యాపారులపై జిఎస్‌టి అధికారులు తమ ప్రతాపం చూపిస్తున్నారు. ఇటీవల కర్నాటక వాణిజ్య పన్నుల శాఖ చిన్న వ్యాపారులు పన్నులు చెల్లించాలని నోటీసులు జారీ చేస్తోంది.. కొన్ని లక్షల రూపాయల పన్ను చెల్లింపు డిమాండ్‌తో చిన్న వ్యాపారుల్లో భయాందోళనలు సృష్టించారు. ఈ భయాలతో బెంగళూరులోని చిన్న వ్యాపారులు యుపిఐ చెల్లింపులను వదిలేసి మళ్లీ నగదు చెల్లింపుల వైపు మొగ్గు చూపుతున్నారు. చాలా మంది వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులు యుపిఐ క్యూఆర్ స్కానర్లు పక్కన పడేసి, నగదు ఇవ్వాలని వినియోగదారులను కోరుతున్నారు. చాలా షాపుల ముందు 'నో యుపిఐ.. ఓన్లీ క్యాష్' అనే బోర్డులు దర్శనమిస్తున్నాయి. 'రోజుకు సుమారు రూ.3,000 వ్యాపారం చేసి వచ్చే కొద్దిపాటి లాభంతో జీవిస్తున్నాను. నేను ఇకపై యుపిఐ చెల్లింపును అంగీకరించలేను' అని ఓ దుకాణదారుడు తెలిపాడు. స్ట్రీట్ ఫుడ్ దుకాణాలు, తోపుడు బండ్లు, కార్నర్ షాపులు సహా అధికారికంగా నమోదు కాని వేలాది చిన్న వ్యాపారాలకు జిఎస్‌టి నోటీసులు అందాయని వ్యాపారులు, న్యాయవాదులు, అకౌంటెంట్లు పేర్కొంటున్నారు. చాలా మంది విక్రేతలు జిఎస్‌టి అధికారుల వేధింపులు, పౌర అధికారుల నుంచి ఒత్తిడి పెరుగుతుందని భయపడుతున్నారని ఫెడరేషన్ ఆఫ్ బెంగళూరు స్ట్రీట్ వెండర్స్ అసోసియేషన్స్ సంయుక్త కార్యదర్శి న్యాయవాది వినయ్ కె శ్రీనివాస తెలిపారు. దాంతో చాలామంది ఇప్పటికే కస్టమర్ల నుంచి నగదు కోరుతున్నారన్నారు. ఈ వ్యవహారంపై వాణిజ్య పన్నుల శాఖ స్పందిస్తూ.. 2021-22 నుంచి యుపిఐ లావాదేవీల డేటా జిఎస్‌టి రిజిస్ట్రేషన్ అవసరమయ్యే టర్నోవర్ స్థాయిలను చేరిన వారికే నోటీసులు జారీ చేసినట్లు పేర్కొంది.

సంపాదకీయం

ఐక్య పోరాట విజయం

మూడేళ్ళకు పైగా అకుంఠిత దీక్షతో, కృతనిశ్చయంతో మహోద్యమాన్ని సాగించి ఏరోస్పేస్ పార్క్ భూ సేకరణ ప్రక్రియను ఉపసంహరించుకునేలా కర్ణాటక ప్రభుత్వ మెడలు వంచిన అన్నదాతలకు అభినందనలు. ఎన్ని బెదిరింపులు, అణచివేత చర్యలు చేపట్టినా వాటికి వెరవకుండా రైతులు కొనసాగించిన తీవ్ర నిరసనలు, ఐక్య పోరాటాల మూలంగానే దేవనహళ్లి తాలుకాలోని 13 గ్రామాల్లో 1777 ఎకరాల భూమి సేకరణ ప్రక్రియ వెనక్కుపోయింది. రైతులు ప్రారంభించిన నిరసనలు మంగళవారానికి 1198వ రోజుకు చేరిన నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటన వెలువడింది. దేశవ్యాప్తంగా బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా పోరాడే రైతాంగ ఉద్యమాలకు ఈ విజయం చాలా ఉత్సాహాన్నిస్తుంది. భూములను తీసుకుని తమకివ్వాల్సిన నష్టపరిహారం సరిపోలేదు, ఇంకా ఎక్కువ ఇవ్వాలని కాకుండా వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం బలవంతంగా ఎలా స్వాధీనం చేసుకుంటారని వారు ప్రశ్నించారు, పోరాడారు, విజయం సాధించారు. భారతదేశ వ్యాప్తంగా ఈ చారిత్రక పోరాటం గురించి, మహత్తర విజయాన్ని సాధించిన తీరు గురించి సమాచారం అందరికీ తెలియజేయడం ఉద్యమ శక్తుల కర్తవ్యం.

బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో బహుళ పంటలు పండే భూమిపై కార్పొరేట్ సంస్థలు కన్నేశాయి. వారికి వత్తాసుగా గతంలోని బిజెపి ప్రభుత్వం ఆ భూములను స్వాధీనం చేసుకునేలా ఏర్పాట్లు చేసింది. కానీ 13 గ్రామాల్లో రైతులు తీవ్రంగా ప్రతిఘటించారు. అవి మంచి సాగు భూములని, పక్కనే బెంగళూరు మార్కెట్లలో తమ పంటలకు మంచి ధర వస్తోందని, అటువంటి భూములను ఏరోస్పేస్ పార్కు కోసం ఎలా స్వాధీనం చేసుకుంటారని రైతులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అయితే విభజించి పాలించు అన్న చందాన అందులో మూడు గ్రామాలను సేకరణ ప్రక్రియ నుండి పక్కకు పెట్టేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినా రైతుల ఐక్యత చెక్కు చెదరలేదు. దశలవారీ ఆందోళనలు సాగిస్తూ వచ్చారు. గత నెల 26న శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న రైతులపై పోలీసులు దారుణంగా లాఠీచార్జి చేయడమేగాక అనేకమందిని అరెస్టు చేశారు. వెంటనే రచయితలు, కళాకారులు, పౌరసమాజ గ్రూపులు ఇలా అందరూ కలిసి రైతులకు సంఘీభావం ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు హోరెత్తాయి. ఎఐకెఎస్, సిఐటియు, ఐద్వా ఇంకా అనేక ప్రగతిశీల సంఘాలు మద్దతును ప్రకటించాయి. రైతుల డిమాండ్లు పెడచెవిన పెడితే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దీంతో ఇక గత్యంతరం లేక ముఖ్యమంత్రి, రైతు నేతలను చర్చలకు ఆహ్వానించారు. రెండు సార్లు చర్చల తరువాత తమ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోరాదని గట్టిగా పట్టుబడుతున్న రైతుల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని ఇక ఈ భూ సేకరణ ప్రక్రియను పూర్తిగా నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సిఎం సిద్ధరామయ్య ప్రకటించారు. ఈ ప్రాజెక్టు కోసం ఎవరైనా స్వచ్ఛందంగా ఇవ్వాలనకుంటే ఆ భూమిని ప్రభుత్వం సేకరిస్తుందని, అధిక ధరలకు కొనుగోలు చేయడమే కాకుండా, ఆ రైతులకు అభివృద్ధిపరిచిన భూమిలో కొంత భాగాన్ని ఇవ్వడం వంటివి చేస్తామని సిఎం ప్రకటించడం మోసపూరితం. భవిష్యత్తులో దొడ్డిదారిన కుత్సితాలకు పాల్పడే ప్రమాదముంది. తస్మాత్ జాగ్రత్త!

ఏళ్ల తరబడి ఉద్యమించి విజయాలు సాధించిన స్ఫూర్తిమంతమైన పోరాటాలు చాలా వున్నాయి. ఢిల్లీ రైతు ఉద్యమం సమకాలీన చరిత్రలో మకుటాయమానమైనది. శ్రీకాకుళం జిల్లా సోంపేట థర్మల్ ప్లాంటుకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో పోలీసు దమనకాండకు ముగ్గురు బలైనా వెరవకుండా 2,166 రోజులపాటు నిరాహార దీక్ష సాగించిన అనంతరమే ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకు చెల్లుచీటీ చెప్పింది. ఇలాంటి అనేక ఉదాహరణలున్నాయి. పట్టుదలగా సుదీర్ఘ కాలంపాటు నిరంతరాయంగా బాధితులంతా ఐక్యంగా ఉద్యమించడంతోపాటు మిగిలిన తరగతులవారి మద్దతు కూడగడితే విజయం ఖాయమనడానికి దేవనహళ్లి ఏరోస్పేస్ పార్క్ వ్యతిరేక పోరాటం తాజా తార్కాణం. ఐక్య పోరాటానికి జేజేలు.

మంచి మాట

మనిషికి ప్రాధాన్యత ఇవ్వాలి. మతానికి కాదు.

- ఎన్.ఎఫ్.ఎస్. గ్రుండ్‌విగ్, డేనిష్ రచయిత, తత్త్వవేత్త.

విశ్లేషణ

దగాకోరు ఎఫ్‌పిపిసిఎ విధానం

ఎం.వేణుగోపాలరావు

ఇంధనం, విద్యుత్ కొనుగోలు వ్యయం సర్దుబాటు (ఎఫ్‌పిపిసిఎ) విధానం వినియోగదారుల నుండి అనవసరంగా, అన్యాయంగా అధిక మొత్తాలను ముందుగానే వసూలు చేయడానికి విద్యుత్ పంపిణీ కంపెనీలకు (డిస్కాం), ప్రసార సంస్థ (ట్రాన్స్‌కో)కు వీలు కల్పించే విధానమది. ఏ ఆర్థిక సంవత్సరానికైనా విద్యుత్ చార్జీలను పెంచరాదని ప్రభుత్వం నిర్ణయిస్తే, అది భరించాల్సిన సబ్సిడీని తగ్గించేందుకు తన రెగ్యులేషన్‌ని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఎపిఈఆర్‌సి) తానే ఉల్లంఘిస్తున్నది. వినియోగదారులకు ట్రూడౌన్ కింద ఈ విద్యుత్ సంస్థలు తిరిగి చెల్లించాల్సిన మొత్తాలు వినియోగదారులకు నేరుగా అందకుండా ఉండే రీతిలో కమిషన్ ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తున్నది. ఆ మొత్తాలను డిస్కాంలు గుండుగుత్తగా వాటి రెవెన్యూ లోటును తగ్గించేందుకు ముందుగానే పొందే విధంగా కమిషన్ అసంబద్ధ నిర్ణయాలు తీసుకొంటున్నది. వ్యవసాయ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సరఫరా విధానం కింద అదనంగా సరఫరా చేసిన విద్యుత్‌కు అవుతున్న అదనపు వ్యయంలో అధిక మొత్తాన్ని వ్యవసాయేతర విద్యుత్ వినియోగదారులపై మోపే రీతిలో కమిషన్ ఎఫ్‌పిపిసిఎ రేట్లను నిర్ణయిస్తూ, ప్రభుత్వం భరించాల్సిన సబ్సిడీని తగ్గిస్తున్నది.

ఒక ఆర్థిక సంవత్సరానికి కమిషన్ చార్జీల ఉత్తర్వును (మార్చి నెలలో) జారీ చేశాక, మరుసటి నెల (తదుపరి ఆర్థిక సంవత్సర ఏప్రిల్ మాసం నుండే) ఎఫ్‌పిపిసిఎ కింద యూనిట్‌కు 40 పైసల చొప్పున చార్జీలకు అదనంగా వినియోగదారుల నుండి వసూలు చేస్తున్న విధానం అనేక విధాలుగా ప్రశ్నార్థకంగా మారింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని డిస్కాంల రెవెన్యూ లోటును భర్తీ చేసే విధంగా కమిషన్ చార్జీలను నిర్ణయించాక, మరుసటి నెల నుండే ఇలా అదనపు మొత్తాలను వసూలు చేసుకొనేందుకు డిస్కాంలకు అనుమతి ఇవ్వటం అంటే, కమిషన్ చేసిన నిర్ధారణలు రెండు విధాలుగా అసమగ్రమైనవి, అవాస్తవికమైనవి అని భావించాలి. దీనివల్ల డిస్కాంలు వినియోగదారుల నుండి చాలా అధిక మొత్తాలను అనవసరంగా, ముందస్తుగా వసూలు చేయడానికి వీలు కలుగుతున్నది. డిస్కాంల రెవెన్యూ లోటును వాస్తవంగా ఉండేదాని కన్నా తక్కువగా కమిషన్ నిర్ధారించి, చార్జీలను నిర్ణయిస్తే, ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీ అవసరం తగ్గించడానికి దారితీస్తున్నది. చార్జీలను పెంచలేదని చూపుతూ, ఏడాది అంతా యూనిట్‌కు 40 పైసల చొప్పున అదనంగా వసూలు చేయటంతో పాటు, వేల కోట్ల రూపాయలను ఆర్థిక సంవత్సరం ముగిశాక ట్రూఅప్ కింద డిస్కాంలు క్లెయిమ్ చేయడానికి దారితీస్తున్నది.

కమిషన్‌లో దాఖలు చేసిన పిటిషన్ల ప్రకారం, 2024-25 సంవత్సరానికి, రాష్ట్రంలోని మూడు డిస్కాంలు కలిపి ఎఫ్‌పిపిసిఎ కింద మొత్తం రూ.2376.94 కోట్ల మేరకు ట్రూఅప్ క్లెయిమ్‌లను చూపగా, నెలకు యూనిట్‌కు 40 పైసల చొప్పున అవి వసూలు చేసిన మొత్తం రూ.2787.19 కోట్లు. ఇపిడిసిఎల్ రూ.1292.28 కోట్ల మేరకు ట్రూడౌన్ క్లెయిమ్‌ను చూపింది. ఆ మేరకు అనవసరంగా వినియోగదారుల నుండి ఇపిడిసిఎల్ వసూలు చేయడం ఎఫ్‌పిపిసిఎ విధానం ఎంత లోపభూయిష్టంగా ఉన్నదీ స్పష్టం చేస్తున్నది. కాగా, వసూలు చేసిన మొత్తంతో కలిపి ఎస్‌పిడిసిఎల్ రూ.1599.33 కోట్లు, సిపిడిసిఎల్ రూ.963.77 కోట్ల మొత్తాన్ని ట్రూఅప్ కింద చూపడం అనేక ప్రశ్నలకు తావిస్తున్నది. ఇలాంటి వ్యత్యాసాలకు కారణమైన అంశాలపై వివరమైన అధ్యయనం చేయాల్సి ఉంది. మూడు డిస్కాంల క్లెయిమ్‌లను సర్దుబాటు చేసి వినియోగదారులకు రూ.449.60 కోట్లు ట్రూడౌన్ కింద తిరిగి ఇవ్వజూపటం ఘనకార్యమన్నట్లు మూడు డిస్కాంల సిఎండిల తరపున ఇచ్చిన వివరణ హాస్యాస్పదం. మూడు డిస్కాంలు గత ఆర్థిక సంవత్సరంలో యూనిట్‌కు రూ.40 పైసల చొప్పున వినియోగదారుల నుండి వసూలు చేసిన రూ.2787.19 కోట్ల నుండి రూ.449.60 కోట్ల మొత్తాన్ని వినియోగదారులకు తిరిగి ఇవ్వజూపుతున్నాయి తప్ప తమ వ్యయాన్ని తగ్గించుకొని, పొదుపు చేసి ఈ మొత్తాన్ని వినియోగదారులకు ఇవ్వటం లేదు. వాస్తవానికి, కమిషన్ ఉత్తర్వులో అనుమతించిన చార్జీలకు మించి గత ఆర్థిక సంవత్సరంలో రూ.2787 కోట్ల మేరకు వినియోగదారులపై అదనపు భారాన్ని మోపాయి.

ట్రాన్స్‌కో వసూలు చేయాల్సిన ప్రసార చార్జీలను, డిస్కాంలు వసూలు చేయాల్సిన పంపిణీ చార్జీలను కమిషన్ అయిదేళ్ళ నియంత్రణ కాలానికి ఏటా ఎంత ఉండాలో నిర్ణయిస్తూ బహుళ సంవత్సర చార్జీల (ఎంవైటి) ఉత్తర్వులను జారీ చేస్తున్నది. ప్రసార, పంపిణీ వ్యాపారాలకు సంబంధించి ట్రాన్స్‌కో, డిస్కాంల రెవెన్యూ అవసరాలలో వస్తున్న తేడాలను బట్టి వచ్చే ట్రూ అప్ లేదా ట్రూ డౌన్ మొత్తాలను అయిదేళ్ళ నియంత్రణ కాలం ముగిశాక సర్దుబాటు చేయాలని కమిషన్ రెగ్యులేషన్‌లో నిర్దేశించింది. డిస్కాంల విద్యుత్ సరఫరా వ్యాపారానికి సంబంధించి, ఏడాది ముగిశాక కమిషన్ ఇస్తున్న ట్రూ అప్ సర్దుబాటు ఉత్తర్వుల ప్రకారం ఎన్ని నెలల పాటు నెలకు యూనిట్‌కు మూడు డిస్కాంలు వసూలు చేసుకొనేందుకు అవసరమైన మొత్తాలను కమిషన్ నిర్ణయిస్తున్నది. ప్రతి నెలా వినియోగదారుల నుండి వసూలు చేస్తున్నాయి. సాధారణంగా, విద్యుత్ సరఫరా వ్యాపారానికి డిస్కాంలు ట్రూఅప్ మొత్తాలను చూపుతున్నాయి. ప్రసార, పంపిణీ వ్యాపారాలకు సంబంధించి, ట్రాన్స్‌కో, డిస్కాంలు ప్రతిపాదించిన, కమిషన్ అనుమతించిన మేరకు నియంత్రణ కాలంలో ఏటా అవి పెట్టుబడి వ్యయం చేయటం లేదు. దానివల్ల, వాటి రెవెన్యూ అవసరాలు కమిషన్ ఎంవైటి ఉత్తర్వులలో నిర్ధారించిన దానికన్నా తక్కువగా తేలి, ట్రూడౌన్ మొత్తాలను చూపుతున్నాయి. ఈ ట్రూడౌన్ మొత్తాలు తేలుతున్నది వాటి నిర్వహణ సామర్థ్యం మెరుగుపడటం వల్ల కాదు. అవసరమైన దానికన్నా అధిక మొత్తాలను చార్జీల రూపంలో వసూలు చేస్తుండటం వల్లనే.

2023-24 సంవత్సరంతో ముగిసిన అయిదేళ్ళ నాల్గవ నియంత్రణ కాలానికి ఎ.పి ట్రాన్స్‌కో తన ప్రసార వ్యాపారానికి రూ.1059.75 కోట్ల మొత్తాన్ని ట్రూడౌన్ కింద చూపింది. ఇదిగాక, మరో రూ.510 కోట్ల ట్రూడౌన్ మొత్తాన్ని గత ఆర్థిక సంవత్సరానికి డిస్కాంల రెవెన్యూ లోటును తగ్గించేందుకు కమిషన్ విద్యుత్ సరఫరా చార్జీల ఉత్తర్వులో సర్దుబాటు చేసింది. దానివల్ల, చార్జీలను పెంచరాదని నిర్ణయించిన ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీ అవసరం ఆ మేరకు తగ్గింది. కమిషన్ అలా సర్దుబాటు చేయకుండా ఉంటే, ఆ మొత్తాన్ని కూడా డిస్కాంలు వినియోగదారులకు తిరిగి చెల్లించాల్సి వచ్చేది. అదేవిధంగా, డిస్కాంలు తమ పంపిణీ వ్యాపారానికి నాల్గవ నియంత్రణ కాలానికి చూపిన ట్రూఅప్, ట్రూడౌన్ క్లెయిమ్‌ల మొత్తాల నుండి 2024-25 సంవత్సరానికి రెవెన్యూ లోటులో ఎస్‌పిడిసిఎల్‌కు సంబంధించి రూ.2000 కోట్లు, ఇపిడిసిఎల్‌కు రూ.1800 కోట్లు, సిపిడిసిఎల్‌కు రూ.1400 కోట్ల మేరకు సర్దుబాటు చేసింది. ఆ మేరకు కూడా ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీ అవసరం తగ్గింది. వినియోగదారులకు తిరిగి చెల్లించాల్సిన మొత్తం రాకుండా పోయింది. అలా సర్దుబాటు చేయకుండా ఉంటే ఆ మొత్తాలను కూడా డిస్కాంలు వినియోగదారులకు తిరిగి చెల్లించాల్సి వచ్చేది.

విద్యుత్ సరఫరా వ్యాపారానికి సంబంధించి అదనపు విద్యుత్ కొనుగోళ్ళు, ఆదాయ వ్యయాలలో వస్తున్న తేడాలను డిస్కాంలు ప్రతినెలా సమర్పిస్తున్నా, ఇపిడిసిఎల్ నెలకు యూనిట్‌కు 40 పైసల చొప్పున అనవసరంగా వసూలు చేస్తున్నా, కమిషన్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది. అదేవిధంగా, ట్రాన్స్‌కో ప్రసార వ్యాపారానికి, డిస్కాంల పంపిణీ వ్యాపారానికి సంబంధించి కమిషన్ ప్రతి ఏటా సమీక్ష చేస్తున్నా, అనవసరమైన అదనపు వసూళ్ళకు సంబంధించి కూడా కమిషన్ అదేవిధంగా వ్యవహరించింది. ఎఫ్‌పిపిసిఎ మొత్తాలను ప్రతి నెలా విద్యుత్ బిల్లులో చూపి వసూలు చేసేందుకు డిస్కాంలకు అనుమతిస్తున్న కమిషన్, ట్రూడౌన్ మొత్తాలను కూడా అదేవిధంగా విద్యుత్ బిల్లులో చూపి ఆ మేరకు బిల్లు మొత్తాలను తగ్గించాలని ఆదేశించకుండా ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తున్నది. ప్రసార, పంపిణీ వ్యాపారాలకు సంబంధించి అయిదేళ్ళ నియంత్రణ కాలం ముగిసిన తరువాతనే ట్రూఅప్, ట్రూడౌన్ మొత్తాలను సర్దుబాటు చేయాలని రెగ్యులేషన్‌లో నిర్దేశించిన కమిషన్ ట్రూడౌన్ మొత్తాలను డిస్కంల ఆర్థిక లోటును తగ్గించేందుకు వాటి వార్షిక చార్జీల ఉత్తర్వులో సర్దుబాటు చేస్తూ తన రెగ్యులేషన్‌ను తానే ఉల్లంఘిస్తోంది.

ఎఫ్‌పిపిసిఎ కింద ట్రూ అప్ మొత్తాలను, రేట్లను మూడు డిస్కాంలకు వేర్వేరుగా, కమిషన్ నిర్ణయిస్తున్నది. ప్రతి డిస్కాముకు యూనిట్‌కు ఈ మొత్తాన్ని అన్ని కేటగిరీల వినియోగదారులకు ఒకే విధంగా నిర్ణయించం వల్ల అనేక అసంబద్ధతలు చోటు చేసుకుంటున్నాయి. దీనివల్ల సబ్సిడీ పొందుతున్న వినియోగదారులకు క్రాస్ సబ్సిడీ, ప్రభుత్వ సబ్సిడీ లేకుండా పోయి, అధిక మొత్తాలను వారు చెల్లించాల్సి వస్తున్నది. అదనపు విద్యుత్‌ను ఏ వినియోగదారులకు, ఏ మేరకు సరఫరా చేశారు? అందుకు ఎంత అదనపు మొత్తం ఖర్చయింది? చార్జీల రూపంలో వారి నుండి ఎంత వసూలు చేశారు? ఎంత వసూలు చేయలేదనే దానితో నిమిత్తం లేకుండా, ఎఫ్‌పిపిసిఎ మొత్తాలను అందరికీ సమానంగా నిర్ణయించటం ద్వారా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ విధానం కింద అదనపు సరఫరాకు ప్రభుత్వం అదనంగా చెల్లించాల్సిన సబ్సిడీలో గణనీయమైన మొత్తం వ్యవసాయేతర వినియోగదారులపై ఈ లోపభూయిష్ట విధానంలో మోపుతున్నారు. క్రాస్ సబ్సిడీ ఇస్తున్న, సబ్సిడీ పొందుతున్న వినియోగదారుల నుండి అదనపు విద్యుత్ సరఫరాకు కమిషన్ నిర్ణయించిన చార్జీలను వసూలు చేస్తున్నారు. దానితో, ఆ చార్జీలకు మించిన అదనపు వ్యయాన్ని మాత్రమే డిస్కాంలు ట్రూఅప్ కింద వసూలు చేయాలి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఉచిత విద్యుత్ పొందుతున్న మరికొన్ని కేటగిరీల వినియోగదారుల నుండి అదనపు విద్యుత్ సరఫరాకు చార్జీలను వసూలు చేయటం లేదు. ఈ విధంగా ఉచిత విద్యుత్ పొందుతున్న వినియోగదారులకు అదనంగా సరఫరా చేసిన విద్యుత్‌కు అయ్యే అదనపు మొత్తాన్ని పూర్తిగా ప్రభుత్వ సబ్సిడీగా ఇవ్వాలి. అలాగాకుండా, ఆ వినియోగదారుల నిమిత్తం అయిన అదనపు వ్యయాన్ని కూడా మొత్తం వినియోగదారుల నిమిత్తం అయిన అదనపు మొత్తంలో చేర్చి అందరికీ సమానంగా యూనిట్‌కు ఎఫ్‌పిపిసిఎ మొత్తాన్ని నిర్ణయిస్తున్నారు. దీనివల్ల, ప్రభుత్వం తన విధానం ప్రకారం ఇవ్వాల్సిన సబ్సిడీని తగ్గించుకుని ఇతర వినియోగదారులపై ఆ భారాన్ని అన్యాయంగా మోపటం ఎఫ్‌పిపిసిఎ విధానంలో జరుగుతున్న మరొక మోసం.

డిస్కాంలకు వార్షిక రెవెన్యూ లోటు భిన్నంగా ఉంటున్నది. దాని ప్రకారం ఆయా కేటగిరీల వినియోగదారులకు కాస్ట్ ఆఫ్ సర్వీస్ (విద్యుత్ సరఫరాకు యూనిట్‌కు అయ్యే మొత్తం వ్యయం) ఒకే కేటగిరీ వినియోగదారులకు మూడు డిస్కాంలలో భిన్నంగా ఉంటున్నది. దాని ప్రకారం చార్జీలను నిర్ణయిస్తే, ఒకే కేటగిరీ వినియోగదారులకు ఒకో డిస్కాంలో ఒకో రకంగా చార్జీలు తేలుతాయి. అలాగాకుండా రాష్ట్రమంతటా ఒకే కేటగిరీ వినియోగదారులకు యూనిట్‌కు చార్జీ ఒకే విధంగా ఉండేందుకు ప్రతి డిస్కాంకు అవసరమైన మేరకు ప్రభుత్వ సబ్సిడీని సమకూర్చుతున్నారు. ఎఫ్‌పిపిసిఎలో అలాంటి సమతూకం ఉండేందుకు అవసరమైన సబ్సిడీని ప్రభుత్వం సమకూర్చటం లేదు. దీనివల్ల, రాష్ట్రంలో ఒకే కేటగిరీ వినియోగదారులకు ఒకో డిస్కాంలో ఒకో రకమైన ఎఫ్‌పిపిసిఎ రేటు అమలవుతున్నది.. ఈ విధానంలో ఉన్న మరొక అసమతూకం ఇది.

డిస్కాంలు 2024-25 సంవత్సరానికి సమర్పించిన ఎఫ్‌పిపిసిఎ క్లెయిమ్‌ల ప్రకారం, ఇపిడిసిఎల్ ట్రూ డౌన్ మొత్తం రూ.1292.28 కోట్ల నుండి సిపిడిసిఎల్ ట్రూఅప్ మొత్తం రూ.349.01 కోట్లు, ఎస్‌పిడిసిఎల్ ట్రూఅప్ మొత్తం రూ.492.77 కోట్ల మొత్తాన్ని సర్దుబాటు చేసి, మిగిలిన ట్రూడౌన్ మొత్తం రూ.449.60 కోట్ల మొత్తాన్ని మూడు డిస్కాంల మధ్య సర్దుబాటు చేసే విధానం పైకి సమతూకం పాటిస్తున్నట్లు కన్పిస్తున్నా, వాస్తవానికి ఇది అన్యాయమైన ఏర్పాటు. ఇపిడిసిఎల్ తన వినియోగదారుల నుండి అనవసరంగా, అన్యాయంగా వసూలు చేసిన అధిక మొత్తాన్ని ఇలా మూడు డిస్కాంలకు సర్దుబాటు చేయటం ఇపిడిసిఎల్ వినియోగదారులకు అన్యాయం చేయటమే అవుతుంది. మిగిలిన రెండు డిస్కాంల వినియోగదారుల నిమిత్తం అయిన అదనపు వ్యయంలో రూ.1202.28 కోట్ల మొత్తాన్ని ఇపిడిసిఎల్ వినియోగదారులపై అన్యాయంగా మోపినట్లవుతుంది. మూడు డిస్కాంల మధ్య సమతూకం ఉండాలంటే, ఇపిడిసిఎల్ వసూలు చేసిన అధిక మొత్తాన్ని ఆ డిస్కాం వినియోగదారులకు ట్రూ డౌన్ కింది తిరిగి ఇవ్వాలి. మిగిలిన రెండు డిస్కాంల వినియోగదారుల నుండి వసూలు చేసిన, చేయనున్న ట్రూఅప్ మొత్తాలను (సిపిడిసిఎల్‌కు రూ.950.80 కోట్లు, ఎస్‌పిడిసిఎల్‌కు రూ.1587.18 కోట్లు) వడ్డీతో సహా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా చెల్లించాలి. అలా చేస్తేనే, కమిషన్ ఏడాదికి ఒకసారి నిర్ణయిస్తున్న విద్యుత్ సరఫరా చార్జీలు రాష్ట్రమంతటా ఒకే కేటగిరీ వినియోగదారులకు ఒకే విధంగా ఉండేందుకు పాటిస్తున్న సమతూకం సూత్రాన్ని ఎఫ్‌పిపిసిఎ విధానంలో కూడా పాటించినట్లు అవుతుంది.

ఇతర కారణాలతో పాటు, పై కారణాల వల్ల ఎఫ్‌పిపిసిఎ, ట్రూఅప్ విధానాన్ని ఎత్తివేయాలని, ఒక ఆర్థిక సంవత్సరంలో ఏర్పడిన అదనపు ఆర్థిక లోటు ఉంటే, దానిని తదుపరి ఆర్థిక సంవత్సరానికి డిస్కాములు ప్రతిపాదించే రెవెన్యూ అవసరంలో చేర్చి క్లెయిమ్ చేసే విధానాన్ని అమలు చేయాలని అనేక సంవత్సరాలుగా కమిషన్‌లను కోరుతూ వస్తున్నాము. ప్రతి ఏటా నవంబరు మాసంలో డిస్కాంలు సమర్పించాల్సిన తదుపరి సంవత్సర ఆదాయ అవసరాలలో గత సంవత్సర అదనపు లోటు ఉంటే దానిని కూడా చేర్చి సమర్పించవచ్చు. ఎనిమిది మాసాల లోటు ప్రకారం మిగిలిన నాలుగు మాసాలు (డిసెంబరు నుండి మార్చి వరకు) అదే నిష్పత్తిలో లెక్కగట్టి చూపవచ్చు. ఇది ఖచ్చితంగా లేకపోయినా, ప్రస్తుత లోపభూయిష్ట విధానంతో పోల్చితే, ఈ ప్రత్యామ్నాయ విధానం అనేక విధాలుగా మెరుగైనది. సి.ఆర్.శేఖర్‌రెడ్డి ఎపిఈఆర్‌సి ఇన్‌చార్జి చైర్మన్‌గా ఉన్నపుడు ఈ సూచనను అంగీకరించి, అమలు చేసేందుకు ఉత్తర్వులిచ్చారు. ఆ తరువాత కమిషన్లు దానిని మళ్ళీ మార్చి లోపభూయిష్ట విధానాలను అమలు చేస్తూ వస్తున్నాయి.

/ వ్యాసకర్త విద్యుత్ రంగ నిపుణులు /

'మూడు డిస్కాంల క్లెయిమ్‌లను సర్దుబాటు చేసి వినియోగదారులకు రూ.449.60 కోట్లు ట్రూడౌన్ కింద తిరిగి ఇవ్వజూపటం ఘనకార్యమన్నట్లు మూడు డిస్కాంల సిఎండిల తరపున ఇచ్చిన వివరణ హాస్యాస్పదం. మూడు డిస్కాంలు గత ఆర్థిక సంవత్సరంలో యూనిట్‌కు రూ.40 పైసల చొప్పున వినియోగదారుల నుండి వసూలు చేసిన రూ.2787.19 కోట్ల నుండి రూ.449.60 కోట్ల మొత్తాన్ని వినియోగదారులకు తిరిగి ఇవ్వజూపుతున్నాయి తప్ప తమ వ్యయాన్ని తగ్గించుకొని, పొదుపు చేసి ఈ మొత్తాన్ని వినియోగదారులకు ఇవ్వటం లేదు. వాస్తవానికి, కమిషన్ ఉత్తర్వులో అనుమతించిన చార్జీలకు మించి గత ఆర్థిక సంవత్సరంలో రూ.2787 కోట్ల మేరకు వినియోగదారులపై అదనపు భారాన్ని మోపాయి.'

సమస్య

ఆట మొదలయ్యాక నిబంధనలు మార్చొద్దు

"ఆట మొదలైన తర్వాత నియమ నిబంధనలు మార్చడం అన్యాయం" అంటూ డీఎస్సీ 2003 ద్వారా నియమితులైన వేలాది మంది ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. నోటిఫికేషన్ సమయంలో అమలులో ఉన్న పాత పెన్షన్ విధానాన్నే (ఒపిఎస్) వర్తింపజేయాలని, రెండు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మరోసారి ఆందోళన బాట పట్టారు. ఈ నెల 18వ తేదీన, ఉమ్మడి 13 జిల్లాల కేంద్రాలలో రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు.

ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఉద్యోగులకు నష్టం

ఉపాధ్యాయ, పోలీస్ కానిస్టేబుల్ తదితర పోస్టుల భర్తీకి ప్రభుత్వం 2003 నవంబర్‌లో నోటిఫికేషన్లు జారీ చేసింది. ఆ నోటిఫికేషన్లలో పాత పెన్షన్ విధానం వర్తిస్తుందని స్పష్టంగా ఉంది. ఆ ప్రకారమే 2004 ఏప్రిల్‌లో పరీక్షలు, జూన్‌లో ఫలితాలు వెలువడ్డాయి. నియామక ప్రక్రియ దాదాపుగా పూర్తి కావస్తున్న దశలో ఎన్నికలు రావడం, ప్రభుత్వాలు మారడంతో వీరి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం...బదిలీలు, ప్రమోషన్లు, పోలీస్ ట్రైనింగ్ సెంటర్లలో ఖాళీలు లేకపోవడం వంటి పరిపాలనా పరమైన కారణాలు చూపిస్తూ నియామకాలను ఏడాదిన్నర పాటు ఆలస్యం చేసింది. చివరికి 2005 చివరి నాటికి పోస్టింగులు ఇచ్చి, అప్పటికే 2004 సెప్టెంబర్ 1 నుండి అమల్లోకి వచ్చిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) పరిధిలోకి తమను బలవంతంగా చేర్చారని సుమారు 11 వేల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయ, పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "నియామక ప్రక్రియ అనే ఆట మొదలైనప్పుడు ఉన్న నిబంధనలనే కొనసాగించాలి. కానీ, ఆట మధ్యలో నిబంధనలు మార్చి మమ్మల్ని ఓడించారు. ఆట ప్రారంభమైన తర్వాత ఆట నియమాలను మార్చలేరన్న కనీస సూత్రాన్ని ప్రభుత్వాలు విస్మరించాయి" అని ఫోరమ్ నాయకులు వాపోతున్నారు.

ఆర్థిక భారం శూన్యం
అనుకూల తీర్పులు అనేకం

డీఎస్సీ 2003 ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై ఒక్క రూపాయి అదనపు భారం కూడా పడదు. ప్రస్తుతం ఈ ఉద్యోగుల సిపిఎస్ ఖాతాలలో ఎన్.ఎస్.డి.ఎల్ వద్ద సుమారు రూ. 2500 కోట్లు జమ అయ్యాయి. కేంద్ర ప్రభుత్వ మెమో నంబర్ 57 ప్రకారం, వీరికి పాత పెన్షన్ అమలు చేస్తే ఈ మొత్తం రాష్ట్ర ప్రభుత్వానికే తిరిగి వస్తుంది. ఇందులో ప్రభుత్వ వాటా రూ. 1500 కోట్లు నేరుగా రాష్ట్ర ఖజానాకు, ఉద్యోగుల వాటా రూ.1000 కోట్లు వారి పి.ఎఫ్ ఖాతాలకు జమ అవుతుంది. కాబట్టి ప్రభుత్వానికి ఆర్థికంగా ఎలాంటి నష్టం లేదు.

ఇదే తరహా కేసులలో ఢిల్లీ, పంజాబ్, హైదరాబాద్ హైకోర్టులు సైతం ఉద్యోగులకు అనుకూలంగా తీర్పులిచ్చాయని మరువకూడదు. దేశంలోని 16 రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం కూడా నియామక ప్రక్రియ పాత పెన్షన్ విధానంలో ప్రారంభమైన వారికి ఒపిఎస్ అమలు చేశాయి.

చిరుద్యోగులపై చిన్నచూపు

గత ప్రభుత్వం సమస్య పరిష్కారానికి ఫైల్ నెం.1273065 సిద్ధం చేసినప్పటికీ, రాజకీయ కారణాలతో దానిని పక్కన పెట్టిందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. తమ న్యాయమైన డిమాండ్‌ను ప్రస్తుత నూతన ప్రభుత్వం వెంటనే గుర్తించి, మానవతా దృక్పథంతో పరిష్కరించాలని వారు కోరుతున్నారు. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న వారికి న్యాయం చేసి, ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని నిరూపించుకోవాలి.

- మోపిదేవి శివశంకరరావు,
డీఎస్సీ 2003 టీచర్స్ ఫోరమ్ ఎ.పి రాష్ట్ర అధ్యక్షులు,
సెల్: 9491337482

అటు ఇటు

రాజును మించిన రాజభక్తి

మోర్ లాయల్ దేన్ ది కింగ్ (రాజును మించిన రాజభక్తి) అనే మాట గుర్తుకు వస్తుంది...ఎపిలో టిడిపి, జనసేన కీలక నేతల మోడీ/ బిజెపి భజన చూస్తుంటే. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సనాతన స్పెషల్ అదనపు ఎఫెక్టు. ఈ మధ్య భాషాచాందసం కూడా తోడు చేశారు. తెలుగు టీచర్ల నియామకం లేదు గానీ తెలుగు సూక్తులు మాత్రం చాలా వినిపించారు. ఇక మొన్నటి రాజభాష (అంటే హిందీ అని చదువుకోవాలి) దినోత్సవాన పవన్ కల్యాణ్ మాట్లాడుతూ హిందీ భాష పెద్దమ్మ లాంటిదని వరస కలిపేశారు. అమ్మ భాష సరేగాని ఈ పెద్దమ్మ, చిన్నమ్మ, మేనత్త భాషలెలా నిర్ణయిస్తారు? వాస్తవానికి హిందీ, హిందూ, హిందుత్వ అనేది బిజెపి సంఘ పరివార్ సూత్ర త్రయం. ఏదో విధంగా హిందీని రుద్దాలని ప్రయత్నించి మొన్నటి ఫలితాల దెబ్బతో వెనక్కు తగ్గారు. ఆఖరుకు వారి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ కూడా మహారాష్ట్రలో మరాఠీలకు భయపడి త్రిభాషా సూత్రాన్ని పక్కన పెట్టేశారు. పవన్ మాత్రం హిందీ నేర్చుకోవలసిందే నంటున్నారు. హిందీ సినిమాలు తీయడం లేదా మనం డబ్బింగ్ చేయడంలేదా అని సినీ ప్రశ్నలు కూడా వేస్తున్నారు. విద్యామంత్రి లోకేష్ మరో అడుగు ముందుకేసి హిందీ మన జాతీయ భాష అని చెబితే ఇంటర్వ్యూ చేసే జర్నలిస్టు కూడా ఖండించాల్సి వచ్చింది. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు పి.వి.నరసింహారావు స్మారకోపన్యాసం ఇస్తూ ఆయన 17 భాషలు నేర్చుకుంటే కొంతమంది మాత్రం హిందీ వద్దంటున్నారని దెప్పి పొడిచారు. ఆసక్తి వున్నవవారు ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చు. కాకపోతే హిందీయేతర రాష్ట్రాలు బలవంతంగా రుద్దవద్దనేది ప్రజాస్వామ్య సమస్య తప్ప సెంటిమెంటు కాదు.

నటీమణి ఔన్నత్యం

నిన్నటి తరాల ప్రేక్షకుల మన్నన పొందిన బెంగుళూరు సరోజాదేవి 87వ ఏట కన్నుమూశారు. ఒక్క వివాదం, సమస్య కూడా లేకుండా తుది శ్వాస విడిచిన ఆమె విషయంలో నిజానికి విచారించవలసిందేమీ లేదు. పైగా విలక్షణమైన సంగతులే వున్నాయి. తెలుగు, తమిళ, కన్నడ భాషలలో అగ్ర కథానాయకులందరితో సాంఘిక, పౌరాణిక పాత్రల్లో నటించడమే గాక హిందీలోనూ పాత్రలు పోషించారు. అక్కినేని నాగేశ్వరరావు ఎప్పుడూ సావిత్రి డేట్లు ముందే తీసేసుకుంటుండటంతో ఎన్టీఆర్ ఎక్కువగా సరోజా దేవితో నటించారు. దాగుడు మూతలు, మంచీ చెడు వంటి చిత్రాల్లో ఎన్టీఆర్‌కే ధైర్యం చెప్పి నడిపే పాత్రలు వేశారు. శ్రీకృష్ణార్జున యుద్ధంలో ఆ ఇద్దరు ఉద్దండుల మధ్యన ఆమె నటించారు. వ్యక్తిగతంగా ఆమె ఔన్నత్యం కూడా చెప్పుకోదగింది. తన పాత్ర గౌరవం, పద్ధతుల విషయంలో రాజీ పడేవారు కాదట. ఐ.టి దాడులు తదితర సమస్యలలో భర్త శ్రీహర్ష ఆమెకు బాగా తోడుగా వుండటంతో సావిత్రి వంటి విషాద పరిస్థితి రాకుండా బయటపడ్డారంటారు. అలాంటి వ్యక్తి 1987లో మరణించినా తట్టుకున్నారు. మళ్లీ పెళ్లి చేసుకోకపోవడంపై మాట్లాడుతూ ఆ దశలో మరో పురుషుడు తోడు లేకపోతే జీవించలేనని తాను అనుకోలేదని చెప్పారు. అవకాశాలు వచ్చినా మళ్లీ నటించలేదు కూడా. చిటపట చినుకులు, ఎక్కడికి పోతావు చిన్నవాడా వంటి పాటలతో ఆమెను ప్రేక్షకులకు బాగా దగ్గర చేసిన ఆత్మబలం సినిమా గురించి మాట్లాడుతూ దాంట్లో తనకన్నా జగ్గయ్య పాత్ర క్లిష్టమైందని చెప్పడం నటిగా ఆమె విశాలతను చెబుతుంది. ఆఖరి వరకూ సరోజా దేవి కళ్లను గురించి ప్రత్యేకంగా చెబుతుండేవారు కదా. అలాంటి కళ్లను తన మరణానంతరం తీసేసుకోవాలని ఆమె అయిదేళ్ల కిందటే రాసిపెట్టారట.

- పీపీ

స్మార్ట్ మీటర్లు మాకొద్దు..

- పలుచోట్ల అడ్డుకున్న పోరాట కమిటీ

ప్రజాశక్తి - యంత్రాంగం

అపార్ట్‌మెంట్లలో అదాని స్మార్ట్‌మీటర్లు బిగించేందుకు వచ్చిన సిబ్బందిని విజయనగరం అయ్యప్పనగర్ పోరాటకమిటీ సభ్యులు అడ్డుకున్నారు. విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లపై సిపిఎం పోరుబాటలో భాగంగా రాష్ట్రంలోక నిరసనలు కొనసాగుతున్నాయి. విజయనగరం పూల్‌బాగ్‌లోని అయ్యప్పనగర్ సాయి అమృత రెసిడెన్సీలో బుధవారం స్మార్ట్ మీటర్లు బిగించేందుకు విద్యుత్తుశాఖ సిబ్బంది వెళ్లారు. విషయం తెలుసుకున్న అయ్యప్పనగర్ పోరాట కమిటీ కన్వీనర్ యుఎస్ రవికుమార్ ఆ సిబ్బందిని మీటర్లు బిగించకుండా అడ్డుకున్నారు. 2024లో రూ.600 వచ్చిన కరెంట్ బిల్లు నేడు రూ.రెండు వేలు వస్తోందని, ఇప్పటికే ఈ భారం మోయలేకపోతున్నామని. అదాని స్మార్ట్ మీటర్ బిగిస్తే వేలాది రూపాయలు బిల్లులు చెల్లించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మాకొద్దు ఈ స్మార్ట్ మీటర్' అంటూ తిప్పి పంపారు. ఇక్కడే కాదు నగరంలో ఎక్కడ బిగించినా అడ్డుకుంటామని హెచ్చరించారు.

విశాఖపట్నం అపార్ట్‌మెంట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన సీతమ్మధారలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ మాట్లాడారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న అదాని కంపెనీ ప్రతినిధులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అదానిని పెంచి పోషించడానికి నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు వత్తాసు పలకడం అన్యాయమన్నారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా జివిఎంసి ఒకటో వార్డు పరిధి కొత్తపేట, జ్యూట్ కార్మికవాడ ప్రాంతాల్లో సిపిఎం భీమిలి జోన్ నాయకులు ప్రచారం నిర్వహించారు. 58వ వార్డు కోడి పందాల దిబ్బలో పాదయాత్ర నిర్వహించారు. మల్కాపురంలోని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యాన ధర్నా జరిగింది. అల్లూరి జిల్లా రంపచోడవరంలో జరిగిన సమావేశంలో ఎకెఎంఎస్ జాతీయ నాయకులు పి.టాన్యా మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. విజయవాడ పశ్చిమ కమిటీ ఆధ్వర్యంలో గాంధీజీ కొండ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు.

అందరికీ విద్యలో అసమానతలు

- సామాజిక అవసరాలకు అనుగుణమైన విద్యతోనే స్థిరమైన అభివృద్ధి
- జెవివి సెమినార్‌లో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

సెమినార్‌లో మాట్లాడుతున్న పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

అభివృద్ధిలో మన దేశం వెనుకబాటుకు కారణం పాఠశాల విద్య అందరికీ అందించడంలో అసమానతలు ఉండటమేనని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. సామాజిక అవసరాలు తీర్చేందుకు అనుగుణమైన విద్యా విధానం ద్వారానే ఏ దేశంలోనైనా స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. జెవివి 18వ రాష్ట్ర మహాసభల నేపథ్యంలో 'విద్యారంగ పరిణామాలు- శాస్త్రీయ పరిశీలన' అనే అంశంపై విజయనగరంలోని ఎన్‌జిఒ హోమ్‌లో బుధవారం సదస్సు నిర్వహించారు. జెవివి జిల్లా అధ్యక్షులు ఎంవిఎన్ వెంకటరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడతూ.. ఆరోగ్యం, పర్యావరణ రంగాల్లో శాస్త్రీయ విజ్ఞానం కోసం జెవివి పని చేస్తుందన్నారు. నేటి పరిస్థితుల్లో విద్యా రంగంపై చర్చించుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. చదువు ఎంత వచ్చు అనేదానిపైనే చర్చిస్తున్నారుగానీ బడి బయట పిల్లల గురించి ఆలోచించడం లేదన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో రాష్ట్రంలో కోటి 23 లక్షల మంది నిరక్షరాస్యులు ఉన్నట్లు తేలిందన్నారు. 15 ఏళ్ల నుంచి 50 ఏళ్ల లోపు వయస్సు ఉన్న వారు 52 శాతం మంది బడికెళ్లి చదువు రాని వారు ఉన్నారన్నారు. వీరంతా అట్టడగు వర్గాలు వారేనని తెలిపారు. ఉల్లాస్ పేరుతో వంద గంటల్లో చదువు చెప్పించే ప్రయత్నం నేడు ప్రభుత్వం చేస్తోందన్నారు. ఐదేళ్లలో రాని చదువు వంద గంటల్లో వస్తుందా? అని ప్రశ్నించారు. ఇది మోసం తప్ప మరొకటి కాదన్నారు. మెగా పేరెంట్స్ డే రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి వనరులు అనే పాఠ్యాంశం బోధించారని, రాష్ట్రంలో తెలుగు మీడియం లేకుండా చేసి తెలుగులో బోధించారని, ఈ విషయాన్ని అందరూ గమనించాలని కోరారు. మన రాష్ట్రంలో చదువుకు రైతు ఖర్చు చేసినంత దేశంలో ఎక్కడా చూడలేదని జయతి ఘోష్ కమిటీ చెప్పిందన్నారు. అందుకే రైతులు ఆత్మహత్యకు కారణాలుగా ఉన్నాయని చెప్పిందన్నారు. నేడు బలమైన విద్యా వ్యవస్థ, విద్యా సంస్థలు లేవని తెలిపారు. ఆధునిక అవసరాలకు తగిన విధంగా బోధన ఉండాలన్నారు. దీనిపై ప్రజల్లో చర్చ జరిగేలా జెవివి కృషి చేయాలని తెలిపారు.

ఎమ్‌డిఎం కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో భాగంగా ఇంటర్మీడియట్ కళాశాలల్లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్‌కు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి వినతిపత్రాన్ని బుధవారం అందజేశారు. ప్రతి నెలా 5వ తేదీలోపు వేతనాలు, బిల్లులు చెల్లించాలని, యోగా డే, మెగా పేరెంట్స్ మీట్‌కు పెట్టిన భోజనాల మెనూ ఛార్జీలు వెంటనే చెల్లించాలని, అక్షయపాత్ర నిర్వహిస్తున్న పాఠశాలల్లో వర్కర్ల బ్యాంకు ఖాతాల్లోనే వేతనాలు జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేలు వేతనం చెల్లించాలన్నారు. అక్షయపాత్రను తప్పించి వర్కర్లతోనే మధ్యాహ్న భోజనం పథకం కొనసాగించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కూల్ విద్యార్థుల మెనూ ఛార్జీలు కనీసం రూ.20 ఇవ్వాలని, కాలేజీ విద్యార్థులకు రూ.40 ఇవ్వాలని కోరారు. వంట సమయంలో ప్రమాదాలకు ఆస్కారం ఉన్నందున కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంతోపాటు పాఠశాలల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని, పథకం అమలుకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో యూనియన్ నాయకులు జి సమ్మక్క, ఎం లలితకుమారి, ఎస్ చంటి తదితరులు ఉన్నారు.

పార్టీని బతికించుకోవాలనే జగన్ ప్రెస్‌మీట్

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆనంద్‌బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అవసానదశలో ఉన్న పార్టీని బతికించుకోవాలనే ఆలోచనతో వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీడియా ముందుకు వస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు. వైసిపి పాలనలో హత్యలు, దౌర్జన్యాలు చేసి ఏం తెలియనట్టు ప్రెస్‌మీట్‌లో కూర్చున్నారని విమర్శించారు. టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ ఐపిఎస్ సిద్ధార్థ కౌశల్ స్వచ్ఛంధంగా రాజీనామా చేస్తే దానిని రాజకీయం చేస్తున్నారని పేర్కొన్నారు. జగన్ అవినీతికి సహకరించి కటకటాల్లోకి వెళ్లిన పోలీసులు మంచివారని, ఏ తప్పూ చేయలేదని తనతో జగన్ చర్చకు రాగలరా? అని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మరో సమావేశంలో ప్రశ్నించారు. జగన్ ప్రెస్‌మీట్‌లో చెప్పినవన్నీ అబద్ధాలే అని విమర్శించారు. మద్యం కేసులో అనుమానితులు ఎంతటివారు ఉన్నా వారి పాస్‌పోర్టులను కోర్టు అనుమతితో వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. గతేడాది ఎన్నికల్లో వచ్చిన ఓటమి జగన్‌కు ఇంకా అర్థం కాలేదని మరో పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గవర్నరుపేటలో కత్తిపోట్ల కలకలం

- ఇద్దరు యువకుల మృతి

ప్రజాశక్తి - విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ గవర్నర్‌పేటలో బుధవారం కత్తిపోట్ల కలకలం రేపింది. డబ్బుల విషయంలో తేడాలొచ్చి ముగ్గురు యువకుల మధ్య ఘర్షణ జరగడంతో అది కత్తిపోట్లకు దారితీసింది. మద్యం మత్తులో ఇద్దురు యువకులను ఓ వ్యక్తి కత్తితో పొడవడంతో వారు అక్కడికక్కడే మరణించారు. సిఐ అడపా నాగమురళి తెలిపిన వివరాల ప్రకారం.. గవర్నరుపేట అన్నపూర్ణ థియేటర్ సమీపంలోని సుధీర్ విహార్‌లో రామ్ అనే మేస్త్రీ వద్ద ఎం.రాజు (35), గాదె వెంకట్రావు (35), జమ్ము కిషోర్ క్యాటరింగ్ పని చేస్తున్నారు. ఈ ముగ్గురు యువకులు ఒకే గదిలో ఉంటున్నారు. డబ్బుల విషయంలో తేడా రావడంతో ముగ్గురూ ఘర్షణ పడ్డారు. కిషోర్ అనే యువకుడు రాజు, వెంకట్రావులను కత్తితో పొడవటంతో వారు అక్కడికక్కడే మరణించారు. అనంతరం నిందితుడు పరారయ్యాడు. విషయం తెలిసిన వెంటనే గవర్నర్‌పేట పోలీసులు రంగంలోకి దిగి డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీమ్ సాయంతో విచారణ ప్రారంభించారు. పరారీలో ఉన్న నిందితుడి ఆచూకీ కోసం ఎనిమిది బృందాలు గాలిస్తున్నాయి. మృతుల్లో రాజు విజయవాడకు చెందిన వ్యక్తికాగా, వెంకట్రావు విజయనగరం జిల్లాకు చెందినవారు. హత్య చేసిన కిషోర్‌ది విజయవాడ వించిపేట. మేస్త్రీ రామ్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

సుమారు రూ.60.00 లక్షల విలువ గల (1) ఒక కల్వర్టు మరమ్మత్తు పని కొరకు నిట్ నెం.SE/R&B/GNT/14/2025-26, తేది: 09-07-2025 ద్వారా టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. వివరములకు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.tender.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది:28-07-2025, సా.3-30గం.ల వరకు ఫోన్: 9491063144

సం/- పర్యవేక్షక ఇంజనీరు, (ర.భ.) వలయము, గుంటూరు

DIPRNo: 17007/CL/ADVT/1/1/2021-22

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచి చిరునామా: 7-2-41/బి, గ్రౌండ్ ఫ్లోర్, భవనం వారి వీధి,గంగానమ్మపేట, తెనాలి-522201.ఫోన్:08644-225838,9731451228.

స్థిరాస్తి అమ్మకం కొరకు వేలం ప్రకటన

అనుబంధం- (రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనలను చూడండి) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటిసు.

ఈ నోటిసు ద్వారా ప్రత్యేకించి "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)" మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా / కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, తెనాలి బ్రాంచి యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకొని కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు చెందిన బకాయి మొత్తమును శ్రీ చిలువూరి జగదీశ్ బాబు (ఋణగ్రహీత) మరియు శ్రీమతి చిలువూరి శాంత కుమారి (గ్యారంటర్), ల నుండి తేది. 16-07-2025 నాటికి భవిష్య వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలుపుకొని రూ.12,23,275/- (అక్షరాల పన్నెండు లక్షల ఇరవై మూడు వేల రెండు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో", "ఏది ఎలా ఉన్నదో" మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదికన తేది. 21-08-2025 న అమ్ముటకు నిర్ణయించడమైనది. సదరు ఆస్తి యొక్క రిజర్వు ధర రూ.12,00,000/- (అక్షరాల పన్నెండు లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.1,20,000/- (అక్షరాల ఒక లక్ష ఇరవై వేలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, తెనాలి, తెనాలి మున్సిపాలిటి,డోర్ నెం.14-58-39, 1వ వార్డు, 17వ బ్లాకు, టి.యస్. నెం. 598/1లో 145 చ॥గ॥ల ఖాళీ స్థలం. దీని సరిహద్దులు : తూర్పు: తోక నాగేశ్వరరావు గారి సైట్, దక్షిణం: పినపాటి రాజు గారి సైట్, పడమర: చందోలి రత్తయ్య గారి సైట్, ఉత్తరం: 18 అడుగుల జాయింట్ బజార్.

ఎన్‌కంబ్రెన్స్‌సెస్ - నిల్

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వద్ద (https://www.canfinhomes.com/searchaution.aspx). లభించును.

వేలంలో పాల్గొనడానికి లింక్ : www.bankeauctionwizard.com

తేది : 16-07-2025
స్థలము : తెనాలి

సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)
IDFC FIRST Bank
CIN: L65110TN2014PLC097792
రిజిష్టర్డు ఆఫీసు:- కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హరింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031. టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022

అనుబంధం IV (రూల్ 8(1)
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, తేది: **27.02.2025** న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. పిలువబడిన రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు **1. వేమవరపు ప్రసన్న, 2. వేమవరపు రవికాంత్** లను నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న మొత్తం **రూ.5,04,984.32/-** (ఐదు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు రూపాయల ముప్పై రెండు పైసలు మాత్రమే) 26.02.2025 నాటికి పేర్కొన్న నోటీసు రసీదు తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **09 జులై, 2025న స్వాధీనం** చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపేందుకు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో సమ్మిళితమైంది)** కు మొత్తం **రూ.5,04,984.32/-** (ఐదు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు రూపాయల ముప్పై రెండు పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించి జరుపవలెను.

రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తుల వివరణ

పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజి.జిల్లా, సత్తెనపల్లి ఉపజిల్లా, సత్తెనపల్లి మండలం, ఫణిదం గ్రామ పంచాయతీ ఫణిదం గ్రామంలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.571, డో.నం.1-172, మూల్యాంకనం నం.195 సైట్ విస్తీర్ణం 145.2 చ.గ.లు. లేదా 121.968 చ.మీ.లు. తో 5 సం॥కు ముందు నిర్మించబడిన ఆర్.సి.సి. రూఫ్ గ్రౌండ్‌ఫ్లోర్ రెసిడెన్షియల్ భవన సైట్ 200 చ.అ.లు. సైట్ బయట 242 చ.గ.లు. అందులో సైట్ బయట మొత్తం పరిధి ఎ.లు. 25.88 సెంట్లు. మరియు **హద్దులు: తూర్పు : 1వ కార్యానిర్వాహకుని మిగిలిన సైట్, పడమర : వేమవరపు సీమోను ఇల్లు, ఉత్తరం : సి సి రోడ్డు, దక్షిణం : వలేటి జీవ రత్నం ఇల్లు.**

పై సరిహద్దుల సైట్ పరిధి 145.2 చ.గ.లు. లేదా 121.968 చ.మీ.లు. 5 సం॥లకు ముందు నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ భవన సైట్ 200 చ.అ.లు. బయట 242 చ.గ.లు. అందులో సైట్ బయట మొత్తం పరిధి ఎ.లు. 25.38 సెంట్లు.తో అన్నీ సౌలభ్య హక్కులు.

తేది: 09.07.2025
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
రుణ ఖాతా నం: 99759265

సం/- అధీకృత అధికారి, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

రిజిష్టర్డ్ & హెడ్ ఆఫీస్: పి.బి. నెం. 599, మహావీర సర్కిల్, కంకనాడి, మంగళూరు-575002.	ఫోన్: 0824-2228103 ఇ-మెయిల్: legal.recovery@ktkbank.com వెబ్‌సైట్: : www.karnatakabank.com CIN: L85110KA1924PLC001128

లీగల్ & రికవరీ డిపార్ట్‌మెంట్

(1) మెస్సర్స్ శ్రీ విజయ సాయి ట్రేడర్స్ ప్రతినిధిగా దాని భాగస్వాములు: ఎ) శ్రీ వెంకట సత్యనారాయణ గజవెల్లి, బి) శ్రీ గజవెల్లి డి వెంకట అహల్య, చిరునామా: జనరల్ మర్చంట్స్ & కమీషన్ ఏజెంట్స్, డి.నెం. 24-11-191, 1వ అంతస్తు, పట్నం బజార్, మెయిన్ రోడ్, గుంటూరు-522003 **ఇంకా ఇక్కడ కూడా చిరునామా:** డి.నెం. 24-2-35/ఎఫ్2, అమ్మ కాంప్లెక్స్, చాపరాలవారి వీధి, పట్నం బజార్, మెయిన్ రోడ్, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్. **(2) శ్రీ వెంకట సత్యనారాయణ గజవెల్లి తండ్రి శ్రీ వెంకటేశ్వర్లు,** చిరునామా: డి.నెం. 25-4-131, 5వ లేన్, రమణమక్షేత్రం, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం **ఇంకా ఇక్కడ కూడా చిరునామా:** డోర్ నెం. 4-5-61/16, శాంతి నగర్, 2వ లైన్, సాయి బాబా రోడ్డు, గుంటూరు-522007, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. **(3) కుమారి గజవెల్లి డి వెంకట అహల్య తండ్రి వెంకట సత్యనారాయణ జి, చిరునామా:** ఫ్లాట్ నెం. 101, బృందావన్ అపార్ట్‌మెంట్, సాయిబాబా రోడ్డు, 2వ లైన్, శాంతి నగర్, ప్రొఫెషనల్ బ్యూటీ హబ్ ఎదురుగా, గుంటూరు-522007, గుంటూరు (జిల్లా), ఆంధ్రప్రదేశ్. **(4) శ్రీమతి శారద గజవెల్లి భర్త శ్రీ వెంకట సత్యనారాయణ గజవెల్లి, చిరునామా:** డి.నెం. 25-4-131, 5వ లేన్, రమణమక్షేత్రం, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం **ఇంకా ఇక్కడ కూడా చిరునామా:** డోర్ నెం. 4-5-61/16, శాంతి నగర్, 2వ లైన్, సాయి బాబా రోడ్డు, గుంటూరు-522007, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

మీలోని నెం. (1) మెస్సర్స్ శ్రీ విజయ సాయి ట్రేడర్స్ ప్రతినిధిగా దాని భాగస్వాములు, మీలోని నెం. (2) శ్రీ వెంకట సత్యనారాయణ గజవెల్లి మరియు మీలోని నెం. (3) కుమారి గజవెల్లి డి వెంకట అహల్యలు రుణగ్రహీతలుగా మరియు మీలోని నెం. (2) శ్రీ వెంకట సత్యనారాయణ గజవెల్లి, మీలోని నెం. (3) కుమారి గజవెల్లి డి వెంకట అహల్య & మీలోని నెం. (4) శ్రీమతి శారద గజవెల్లిలు కో-ఆబ్లిగెంట్స్‌గా మా గుంటూరు బ్రాంచ్ నుండి పొందిన **PSOD ఖాతా నెం. 2557000600471701, తేది: 30.03.2024 (రెన్యువల్)**న రూ. **165,22,000.00** గాను **తేది: 05.06.2025** న **నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది** మరియు SARFAESI చట్టం క్రింద చర్య బ్యాంక్ యొక్క అధీకృత అధికారి ద్వారా సంబంధిత పార్టీలకు **తేది: 25.06.2025** న సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) & (3) క్రింద సవివరమైన డిమాండ్ నోటీసు జారీ చేయడం ద్వారా తీసుకొనబడినది. పైన తెలిపిన చిరునామాలకు తిరుగు రశీదులతో స్పీడ్ పోస్ట్ ద్వారా సదరు డిమాండ్ నోటీసులు పంపగా, అవి బట్వాడా కాకుండగా తిరిగి వచ్చినవి. అందువలన SARFAESI చట్టం, 2002లో ఉన్న విధానాలను అనుసరిస్తూ ఈ నోటీసు ద్వారా డిమాండ్ నోటీసులోని విషయమును మేము ప్రచురించాము. **తేది: 24.06.2025** నాటికి **PSOD ఖాతా నెం. 2557000600471701 క్రింద రావలసిన బకాయి మొత్తం రూ. 1,70,43,605.68 (రూపాయలు ఒక కోటి డెబ్బై లక్షల నలభై మూడు వేల ఆరు వందల ఐదు మరియు పైసలు అరవై ఎనిమిది మాత్రమే)**లను **01.06.2025** నుండి వర్తింపుతో సాలుకు నెలవారి చక్రవడ్డీ క్రింద **9.82%** వంతున భవిష్య వడ్డీతో చెల్లించవలసియున్నది. ఈ పత్రిక ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

తనఖాపెట్టిన ఆస్తి (సెక్యూర్డ్ ఆస్తి) యొక్క సంక్షిప్త వివరణ

ఐటం నెం. 1: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, మేడికొండూరు మం॥, పోలేరమ్మ గుడి దగ్గర, కైలాసగిరి రోడ్, కైలాసగిరి హిల్స్ & శ్రీశైలం కాలనీ, పెరెచెర్ల పంచాయతీ వద్ద డి.నెం. 583/3, 2197 చ॥గ॥లు లేదా 1836.95 చ॥మీ॥ల విస్తీర్ణములోని నివాస ఖాళీ స్థలం యావదాస్తి.

ఐటం నెం. 2: గుంటూరు జిల్లా, తాడికొండ రెవెన్యూ మం॥, దామరపల్లి గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ, గరికపాడు డొంక & అభయ ఆంజనేయస్వామి గుడి దగ్గర, దామరపల్లి డి.నెం. 110/1ఎ & 110/1సి లో ఒక్కొక్కటి 30 సెంట్ల విస్తీర్ణములోని (మొత్తం విస్తీర్ణం 60 సెంట్లు) మార్చబడిన భూమి యావదాస్తి.

గమనిక: 1) పైన పేర్కొన్న సెక్యూరిటీలు కూడా మెస్సర్స్ స్వర్ణలత ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధిగా దాని భాగస్వాములు మీరు నెం. 2) శ్రీ వెంకట సత్యనారాయణ గజవెల్లికి & మీరు నెం. 4) శ్రీమతి శారద గజవెల్లి ద్వారా పొందబడిన క్రెడిట్ సౌకర్యాలకు ఉమ్మడి సెక్యూరిటీలుగా ఉన్నాయి, వీటిని ఎన్‌పిఎగా కూడా వర్గీకరించారు. పైన పేర్కొన్న అన్ని సందర్భాలలో దాని కోసం ప్రత్యేక రికవరీ చర్యను ప్రారంభించే హక్కు బ్యాంకుకు ఉంది.

బ్యాంక్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి అయిన నేను ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజుల గడువు తీరేలోగా మీ పూర్తి బకాయిలను విడిపించుకొనుటలో మీరు విఫలమైనట్లయితే పైన తెలిపిన సెక్యూరిటీని అమలు చేయుటకు ఉద్దేశించినారు.

తదుపరిగా బహిరంగ వేలం లేదా టెండర్లు కోరడం కొరకు ప్రకటన ప్రచురణ తేదీ వరకు మాత్రమే చట్టంలోని సెక్షన్ 13(8) యొక్క నిబంధనల ప్రకారం లభ్యమగు సమయంలోగా తనఖా పెట్టిన వాటిని విడిపించుకొను హక్కు కలదని మీకు తెలియజేయడమైనది.

ప్రదేశం: మంగళూరు
తేది: 15.07.2025

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ తరపున

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Home Finance | నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూర్పు), ముంబై-400051

కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి తూర్పు, ముంబై-400059
శాఖా కార్యాలయం : సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.

రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర. సం	రుణగ్రహీత/సహ రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నంబరు	ఆస్థి వివరణ/ స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం(రూ.)	శాఖ పేరు
1.	మాధవ రావు షడింబి (రుణగ్రహీత), సంపూర్ణ కోసూరి (సహ రుణగ్రహీత)/ LHGTR00001283770	ఆంధ్రప్రదేశ్-531314, గుంటూరు, రామాలయం వద్ద, జియావుద్దీన్ నగర్ ప్రక్కన ఉన్న ప్లాట్ నం.402లో విఘ్నేశ్వర హైట్స్‌లో డో.నం.15-18-95 వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.549/బి3 కొలత 37 చ.గ.లు. లేదా 30.93 చ.మీ.లు. బయట 759.66 చ.గ.లు. లేదా 635.15 చ.మీ.లు. హద్దులు : ఉత్తరం : టి.పానకాల రావు ఆస్తి, దక్షిణం: ఎ.నాగేంద్రం ఆస్తి, తూర్పు: కె.వీరయ్య మరియు ఇతరుల ఆస్తి, పడమర : 30 అ.లు. వెడల్పు రోడ్డు/ స్వాధీనతా తేది : 11.07.2025	23-04-2025 Rs. 21,76,241/-	గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

అధీకృత అధికారి

తేది : 17 జులై, 2025, ప్రదేశం : గుంటూరు

ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

భారత ప్రభుత్వం
సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ
వికలాంగుల సాధికారత విభాగం (దివ్యాంగ్జన్)
5వ అంతస్తు, పండిట్ దీనదయాళ్ అంత్యోదయ భవన్, సిజిఓ కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూఢిల్లీ-110003

2025-26 సంవత్సరానికి వికలాంగుల విద్యార్థులకు స్కాలర్‌షిప్ (దివ్యాంగ్జన్)

వికలాంగుల సాధికారత విభాగం వికలాంగ విద్యార్థులకు (దివ్యాంగ్జన్) ఈ క్రింది పథకాల కింద స్కాలర్‌షిప్ పొందే అవకాశాన్ని అందిస్తుంది:

(1) ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్, టాప్ క్లాస్ విద్య

(2) వికలాంగుల కోసం జాతీయ ఫెలోషిప్ (NFPwD)

(3) జాతీయ విదేశీ స్కాలర్‌షిప్

2) దరఖాస్తుదారులకు సూచనలు:

(1) వికలాంగుల కోసం జాతీయ ఫెలోషిప్ (NFPwD): ఈ ఫెలోషిప్‌ను రెగ్యులర్ మరియు పూర్తి సమయం ఎం.ఫిల్/ పి.హెచ్‌డి కోర్సులను అభ్యసించే అభ్యర్థులకు ప్రదానం చేస్తారు. జూన్ మరియు డిసెంబర్ నెలల్లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) నిర్వహించే యుజిసి నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (యుజిసి-నెట్) మరియు యుజిసి కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (UGC-CSIR) పరీక్షలలో పొందిన స్కోర్లు/మెరిట్ ఆధారంగా విద్యార్థులకు ఫెలోషిప్ అవార్డుకు ఎంపిక చేయబడుతుంది. జెఆర్ఎఫ్ మరియు నెట్ రెండింటికీ దరఖాస్తు చేసుకుని, నెట్‌కి మాత్రమే అర్హత సాధించిన" బెంచ్‌మార్క్ వైకల్యం కేటగిరీకి చెందిన అర్హత కలిగిన అభ్యర్థుల నుండి NTAఅఖిల భారత స్థాయిలో మెరిట్ జాబితాను రూపొందిస్తుంది. అర్హత కలిగిన అభ్యర్థులకు తాత్కాలిక అవార్డు లేఖలు మరియు ఇతర అవసరమైన పత్రాలతో పాటు విలక్షణతను నిర్ణీత కాలక్రమంలో సమర్పించాలని అభ్యర్థించారు మరియు మెరిట్ జాబితా మరియు అందుబాటులో ఉన్న స్లాట్‌ల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని, అర్హత ఉన్న అభ్యర్థులకు NFPWD పథకం కింద ఫెలోషిప్ పొందడానికి అవార్డు లేఖలు జారీ చేయబడతాయి.

(2) నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకానికి దరఖాస్తులు ఆఫ్‌లైన్‌లో స్వీకరించబడతాయి.
(3) దరఖాస్తుదారులు www.scholarships.gov.inలోని నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ వెబ్‌సైట్‌లో (సైట్‌కు లింక్ www.depwd.gov.inలో కూడా అందుబాటులో ఉంది) లేదా నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ యొక్క మొబైల్ యాప్‌లో ప్రీ-మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ మరియు టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కీమ్‌ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
(4) అర్హత ప్రమాణాలు మరియు దరఖాస్తులను పూరించడానికి సూచనలతో సహా స్కీమ్ వివరాలు www.depwd.gov.inలో అందుబాటులో ఉన్నాయి.
(5) స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు సరైన సమాచారాన్ని అందించాలని దరఖాస్తుదారులకు సూచించబడింది.

3) దరఖాస్తు కాలక్రమం:
(1) నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తులు ఏడాది పొడవునా ఆఫ్‌లైన్‌లో స్వీకరిస్తారు.
(2) స్కాలర్‌షిప్ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థుల రిజిస్ట్రేషన్ కోసం నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ తెరిచి ఉంది:

నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించడానికి తేదీ.	1) ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్	ప్రారంభ తేదీ: 25.06.2025 ముగింపు తేదీ: 31.08.2025
	2) పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ 3) టాప్ క్లాస్ స్కాలర్‌షిప్	ప్రారంభ తేదీ: 25.06.2025 ముగింపు తేదీ:
		31.10.2025

గమనిక: ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ మరియు టాప్ క్లాస్ పథకాల స్లాట్‌లలో తాజా మరియు పునరుద్ధరణ కేసులు ఉంటాయి. అన్ని పునరుద్ధరణ కేసులను ప్రాసెస్ చేసిన తర్వాత మిగిలిపోయిన స్లాట్‌లకు వ్యతిరేకంగా మాత్రమే తాజా కేసులు పరిగణించబడతాయి. అందువల్ల, అర్హత ప్రమాణాలను నెరవేర్చడం వల్ల సంవత్సరంలో స్థిర సంఖ్యలో స్లాట్‌ల కారణంగా స్కాలర్‌షిప్ మంజూరుకు అర్హత ఉండదు.

4) అర్హత ప్రమాణాలు:

1) భారతదేశ జాతీయులకు స్కాలర్‌షిప్‌లు తెరిచి ఉంటాయి.
2) ఉన్న వ్యక్తి బెంచ్‌మార్క్ వైకల్యం అనగా 40% కంటే తక్కువ వైకల్యం కలిగి ఉండటం మరియు సమర్థ వైద్య అధికారం జారీ చేసిన వైకల్య ధృవీకరణ పత్రం కలిగి ఉండటం.
3) ఏదైనా తరగతిలో చదువుకోవడానికి స్కాలర్‌షిప్ ఒక సంవత్సరం మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఒక విద్యార్థి ఒక తరగతిని పునరావృతం చేయాల్సి వస్తే, అతను/ఆమె రెండవ (లేదా తదుపరి) సంవత్సరానికి స్కాలర్‌షిప్ పొందలేరు.
4) ఈ పథకం కింద స్కాలర్‌షిప్ హోల్డర్ ఏ ఇతర స్కాలర్‌షిప్/స్టయిపెండ్‌ను పొందలేరు. అతను/ఆమె ఏదైనా ఇతర స్కాలర్‌షిప్/ స్టయిపెండ్‌ను అంగీకరించిన తేదీ నుండి ఈ పథకం కింద విద్యార్థులకు ఎటువంటి స్కాలర్‌షిప్ చెల్లించబడదు
5) ఏదైనా స్కాలర్‌షిప్ పథకాల కింద ప్రయోజనాలను పొందడానికి వైకల్య ధృవీకరణ పత్రంతో పాటు **ప్రత్యేక వైకల్య గుర్తింపు** (UDID) తప్పనిసరి.
6) స్కాలర్‌షిప్ పొందడానికి దరఖాస్తుదారులు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ప్రామాణీకరణ చేయించుకోవలసి ఉంటుంది
7) నేషనల్ ఓవర్సీస్ కోసం, దరఖాస్తుదారు సంబంధిత మాస్టర్స్ డిగ్రీ లేదా బ్యాచిలర్ డిగ్రీలో యాభై ఐదు శాతం (55%) మార్కులు లేదా తత్సమాన గ్రేడ్ కలిగి ఉండాలి.

cbc 38117/11/0008/2526

AXIS BANK LIMITED
రిటైల్ లెండింగ్ & పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీసు/ బ్రాంచి): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నెం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారాంపురం సర్కిల్, విజయవాడ-520002.

డిమాండ్ నోటీసు

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 3తో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద)

ఏదైతే మీ, దిగువ పేర్కొన్న వ్యక్తుల అభ్యర్థన పై, బ్యాంకుపేరున వివిధ ఆస్తులను తాకట్టుపెట్టి ఆర్థిక సహాయం రూపేనా సమయానుసారం వివిధ రుణ సదుపాయాల మంజూరు పొందియున్నారు. బ్యాంకు పేరున టైటిల్ డీడ్స్ హామీగా డిపాజిట్‌చేసి మీ చేత తాకట్టుపెట్టిన ఆస్తుల వివరాలు ఇందు దిగువ పేర్కొనబడినవి. ఆ విధంగా బ్యాంకుకు బకాయి పడిన డెట్ ను తిరిగి చెల్లించుటలో విఫలంచెందుట ద్వారా, **రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా** ద్వారా జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. ఆ విధంగా బ్యాంకుకు బకాయిగా ఉన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ, ఇందు దిగువ పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసులు రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపబడినవి కాని అవి తపాలా శాఖచేత వెనుదిరిగినవి, అందుకుగాను ఈ నోటీసు జారీచేయబడుచున్నది.

క్ర. సం.	దరఖాస్తుదారు /సహ-దరఖాస్తుదారు/ హామీదారుల పేరు/ ఖాతా నెం.	బకాయి రూ.లలో
2	**1) శ్రీ చిక్కవరపు దుర్గా కిరణ్,** తండ్రి చిక్కవరపు మన్మధ రావు, డోర్ నెం.15-108, రజక వీధి, పాతపేట, తిరువూరు బస్టాండ్ దగ్గర, నూజివీడ్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521201, **ఇక్కడ కూడా:** శ్రీ చిక్కవరపు దుర్గ కిరణ్, తండ్రి చిక్కవరపు మన్మధరావు, డోర్ నెం.18-34, అమ్మగారి తోట, రెవెన్యూ వార్డ్ నం.18, నూజివీడు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ -521201. **ఇంకా ఇక్కడ:** శ్రీ.చిక్కవరపు దుర్గా కిరణ్, (మేనేజర్), కెరాఫ్ యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నెం.21-25/1, తిరువూరు, రోడ్, ఎదురుగా: తాతయ్య బేబీ హాస్పిటల్, నూజివీడు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521201. **2) శ్రీమతి చిక్కావరాపు** ధమాయంతమ్మ, భర్త చిక్కవరపు మన్మధ రావు, నెం.15-108, రజక వీధి, పాతపేట, తిరువూరు బస్టాండ్ దగ్గర, నూజివీడు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521201. **రుణ ఖాతా నెంబరు:** పిహెచ్ఆర్006905227918 & హెచ్‌టిఆర్ 006903363049 **డిమాండ్ నోటీసు తేది: 17-06-2025. ఎన్‌పిఏ తేది: 03-06-2025**	**17-06-2025** నాటికి చెల్లించాల్సిన మొత్తం **రూ.22,45,973/-** (రూపాయలు ఇరవైరెండు లక్షల నలభైఐదు వేల తొమ్మిది వందల డెబ్బై మూడు మాత్రమే)
	ఈక్విటబుల్ తనఖాకు ఆఫర్‌చేసిన ఆస్తులు: నూజివీడు మున్సిపల్ ఏరియా, నూజివీడు రెవెన్యూ మండల్, నూజివీడు సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా పరిధిలోని డోర్ నెం.18-34, ఆర్ఎస్ నెం.755/1బి, అసెస్‌మెంట్ నెం.1071009815లోని ఆర్‌సిసి బిల్డింగ్‌తోసహా సైట్ యొక్క 134 చ.గ.లు లేదా 112.09 చ.మీ.ల విస్తీర్ణపు స్థలం మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** తూర్పు: మున్సిపల్ రోడ్, దక్షిణం: మున్సిపల్ రోడ్, పడమర: దారబోయిన వెంకట రమణ ఆస్తి, ఉత్తరం: పాసేజ్.	
5	**1) శ్రీ షేక్ అబ్దుల్ జలీల్,** తండ్రి శ్రీ మహమ్మద్ జైనీ షేక్, ఫ్లాట్ నం.104, వెంకట రామ టవర్స్, రత్నగిరి నగర్, పలకలూరు రోడ్, గుజ్జనగుండ్ల, పఠాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522006, **ఇక్కడ కూడా:** శ్రీ. షేక్ అబ్దుల్ జలీల్ (సేల్ ఎగ్జిక్యూటివ్), కెరాఫ్ ఈశ్వర్య మార్కెటింగ్, భారతీనగర్, రోడ్ నెం.12, విజయానంద్, బ్యాక్ సైడ్ నోవాటెల్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522008. **అలాగే ఇక్కడ: శ్రీ షేక్ అబ్దుల్ జలీల్,**తండ్రి శ్రీ. మహమ్మద్ జైనీ షేక్, ఫ్లాట్ నెం.ఏ-3, సాయి సునంద టవర్స్, డోర్ నెం.55-ఏ, 55-బి1ఎ, 2వ లైన్, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522006. **2) శ్రీమతి షేక్ రఫత్‌జహా** భర్త షేక్ అబ్దుల్ జలీల్, ఫ్లాట్ నెం.104, వెంకట రామ టవర్స్, రత్నగిరి నగర్, పలకలూరు రోడ్, గుజ్జనగుండ్ల, పఠాభిపురం , గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522006 **రుణ ఖాతా నెం:** పిహెచ్ఆర్ 006905906902 **డిమాండ్ నోటీసు తేది:** 17-06-2025 **ఎన్‌పిఏ తేది:** 03-06-2025	**17-06-2025** నాటికి చెల్లించాల్సిన మొత్తం **రూ.13,53,824/-** (రూపాయలు పదమూడు లక్షల యాభై మూడు వేల ఎనిమిది వందల ఇరవై నాలుగు మాత్రమే)
	ఈక్విటబుల్ తనఖాకు ఆఫర్‌చేసిన ఆస్తులు: షెడ్యూల్-ఏ: డి.నెం.55-A, 55-B1A, B2, B3A, B3B, 56-1A, 1B, 1C, 1D, 1E, 56-2, 57-A, 58-A2 లోని 1080 చ.గ.ల విస్తీర్ణపు సైట్ మొత్తం, నల్లపాడు గ్రామం, పాతగుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కింది సరిహద్దులలో (డోర్ నెం.3-14-118): తూర్పు: బి1/85 హెచ్/ఓ చావలి సూర్యనారాయణ తండ్రి చలపతి రావు, డి.నెం.3-14-118, దక్షిణం: 30 అడుగుల రోడ్డు, పడమర: బి1/82 హెచ్/ఓ నేతి అనంత రామ శాస్త్రి తండ్రి సుబ్బారావు, డి.నెం.3-14-115, ఉత్తరం: 40 అడుగులు రోడ్డు. పైన పేర్కొన్న సరిహద్దులలో 1080 చ.గ.లు లేదా 902.88 చ.మీ.ల విస్తీర్ణపు స్థలం. **షెడ్యూల్- బి:** 1080చ.గ.లలో 26 చదరపు గజాలు లేదా 21.73 చదరపు మీటర్ల విస్తీర్ణంలో విభజించబడని మరియు పేర్కొనబడని వాటా, (ఇది పైన పేర్కొన్న ఈ ఒప్పందం షెడ్యూల్-ఎలో కవర్ చేయబడింది మరియు ఫ్లాట్ నెం.ఏ3- సి రకం "సాయి సునంద టవర్స్" యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో 910 చ.అ.ల విస్తీర్ణపు ప్లింత్ ఏరియా మరియు దీని సరిహద్దులో ఉంది: తూర్పు: ఏ5 ఫ్లాట్ యొక్క ఉమ్మడి గోడ, దక్షిణం: సాయి సునంద టవర్స్ యొక్క ఖాళీ స్థలం, పడమర: ఏ1 మరియు ఏ3 మధ్య ఉమ్మడి మెట్లు మరియు ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడి కారిడార్. పైన పేర్కొన్న సరిహద్దులలో 910 చ.అ.ల (ఉమ్మడి మరియు కార్ పార్కింగ్ ఏరియాతో సహా) 'సాయి సునంద'లో "టవర్స్" అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.ఏ3-సి రకం గ్రౌండ్ ఫ్లోర్‌లో అన్ని సౌలభ్య హక్కులతో ఉంది.	

ఒకవేళ పై పేర్కొన్న వ్యక్తులైన మీరు ఈ నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు యొక్క నియమాలలో పైన చూపినట్లుగా తదుపరి వడ్డీ మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులుతో మీరు బకాయిపడిన పై పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినచో, బ్యాంకు, సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద మరియు సదరు చట్టంలోని ఇతర వర్తించు నియమాలు అనుసరించి అన్ని లేదా ఏవేని అధికారాలను వినియోగిస్తుంది. చట్టం యొక్క ఏవేని ఇతర నియమాల క్రింద ఇది అవసరమైనట్లుగా అట్టి ఇతర చర్యలు లేదా చట్టపరమైన చర్యలు ప్రారంభించుటకు బ్యాంకుకుగల అధికారాలతో పక్షపాతం లేకుండా ఈ ప్రకటన జారీచేయబడినది.

తేది: 17-07-2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

2047 స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు

అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి

- జనాభా పెంచేందుకు ప్రోత్సాహకాలు
- సిఐఐ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు
- 'స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ఏ2047' నివేదిక విడుదల

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

2047 స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రం స్వర్ణాంధ్ర సాధన దిశగా చేపట్టాల్సిన కార్యాచరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టాటా సంస్థల చైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ రూపొందించిన నివేదికను బుధవారం నాడిక్కడ హెూటల్ తాజ్ మహల్‌లో జరిగిన సిఐఐ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేసింది. ఆర్థికాభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధిపై టాస్క్‌ఫోర్స్ నివేదిక రూపొందించింది. టాస్క్‌ఫోర్స్ అందజేసిన 'స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ఏ2047' నివేదిక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 నాటికి దేశం లోనే అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యుత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరిస్తుందని అన్నారు. అతి త్వరలోనే దేశం మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని పేర్కొన్నారు. సంపదను సృష్టించడంలో అనేక దేశాలతో పోలిస్తే భారత్ చాలా ముందంజలో ఉందని అన్నారు. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉంటే, ఇండియాకు అమరావతి క్వాంటం వ్యాలి కాబోతోందని అన్నారు. దీన్ని 2026 జనవరి ప్రారంభిస్తామని వెల్లడించారు. అత్యంత ప్రతిభ ఉన్న నైపుణ్యం ఉన్న మానవ వనరులు ఎపిలో ఉన్నాయని, జనాభాను పెంచేందుకు ప్రోత్సాహకాలు ఇవ్వబోతున్నామని తెలిపారు. అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. టాటా సంస్థ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడుతో గత 25 ఏళ్ల నుండి పని చేస్తున్నానని, ఆయన దూరదృష్టి ఉన్న నాయకుడని పేర్కొన్నారు. ఎపి ప్రస్తుతం ఉన్న జిడిపితో పోలిస్తే రాష్ట్రాన్ని 15 శాతం వృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. ఎపిలో విస్తృతమై వనరులు ఉన్నాయని, ప్రపంచంలో ప్రతి చోటా తెలుగు ఐటి నిపుణులు ఉన్నారని పేర్కొన్నారు. నిపుణులకి కొదవ లేదని, వారిని ఉపయోగించుకోవడానికి అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. పర్యాటకం సహా అనేక రంగాల్లో ఎపిలో విస్తృత అవకాశాలు ఉన్నాయని అన్నారు. వ్యవసాయం, ఆహార, గనులు సహా అనేక రంగాల్లో అపారమైన అవకాశం ఉందన్నారు. ఎపిలో నైపుణ్యమున్న మానవ వనరులకు కొదవ లేదని, కొత్త పరిశ్రమలు స్థాపనకు ఉపాధి అవకాశాలకు ఎపిలో అనేక అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా అమరావతిని నిర్మించబోతున్నారని అన్నారు.

న్యూఢిల్లీలో బుధవారం జరిగిన సిఐఐ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

జైలు నుంచి యావజ్జీవ ఖైదీ పరారీ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు సెంటర్ జైలు నుంచి యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న ఖైదీ బుధవారం పరారయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు అతని కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. సంగం మండలంకు చెందిన ఇండ్ల సురేష్‌కు ఓ హత్య కేసులో 2015 మార్చిలో యావజ్జీవ శిక్ష పడింది. నెల్లూరు సెంటర్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. మంచి ప్రవర్తన ఉండడంతో ఆయనను ఓపెన్ జైల్లో ఉంచారు. మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో ఆయన జైల్లో దుస్తులు ఉతుకుతూ పోలీసులకు కనిపించాడు. రాత్రి 7.30 గంటల తరువాత అతని జాడలేదు. దీంతో జైలు సిబ్బంది వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టారు. బుధవారం రాత్రి వరకు ఆయన ఆచూకీ తెలియలేదు. జైలు గోడ దూకి పరారై ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. సురేష్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో పోలీసులు వెతుకులాట ప్రారంభించారు.

వీధి వ్యాపారాలకు కొత్త లైసెన్స్‌లు ఆపండి : హైకోర్టు ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి

మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో వీధి వ్యాపారులకు కొత్తగా లైసెన్స్ ఇవ్వొద్దని రాష్ట్రానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీధి వ్యాపారుల జీవనోపాధి రక్షణ, విక్రయాల నియంత్రణ చట్టానికి లోబడి వ్యాపార నిర్వహణకు జోన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలంది. దీనిపై ప్రణాళిక సిద్ధం చేసేంత వరకు వీధి వ్యాపారులకు కొత్త లైసెన్సులు ఇవ్వొద్దని పేర్కొంది. వీధి వ్యాపారులకు అనుమతులిస్తే నగరాలు మురికివాడలుగా మారుతాయని వ్యాఖ్యానించింది. వీధి వ్యాపారుల జీవనోపాధి కీలకమైనప్పటికీ ఆ ప్రాంత ప్రజలకు ఇబ్బంది ఉండకూడదని చెప్పింది. ఇరుకు రహదారుల ద్వారా అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు వెళ్లలేవని చెప్పింది. రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వీధి వ్యాపారుల వెనుక వ్యవస్థీకృత దళారులు పాత్రను కొట్టివేయలేమంది. అనుమతులకు ముందు సదరు ప్రాంత వీధి వ్యాపారానికి అనువైనదో కాదో అధికారులు పరిశీలన చేయాలని చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. విజయవాడలోని బీసెంట్ రోడ్డును వీధి వ్యాపారులు ఆక్రమించడం వల్ల ప్రజలకు ఇబ్బందిగా ఉందంటూ బీసెంట్ రోడ్ బిల్డింగ్ ఓనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం వెంకట విజయప్రసాద్ వేసిన ప్రజాహిత వ్యాజ్యంపై తదుపరి విచారణను ఆగస్టు 13కు వాయిదా వేసింది. ఇదే తరహాలో మరోవైపు విశాఖపట్నం పాతజైలు రోడ్డులో జివిఎంసి అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నారంటూ జనసేన కార్పొరేటర్ పివిఎల్ఎన్ మూర్తి మరో పిల్ వేశారు. ట్రాఫిక్ పోలీసులు, విఎంసి అధికారుల మధ్య ఇప్పటికే చర్చలు జరిగాయని, నివేదిక అందజేస్తామని జివిఎంసి న్యాయవాది తెలిపారు.

మోహిత్‌రెడ్డిపై తొందరపాటు చర్యలొద్దు : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

మద్యం కేసులో వైసిపి నేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డిపై తదుపరి విచారణ వరకు తొందరపాటు చర్యలు తీసుకోరాదని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. గతంలోని ఉత్తర్వులను ఈ నెల 23 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. మద్యం విధాన నిర్ణయంలో అక్రమాలు జరిగాయనే కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని మోహిత్‌రెడ్డి వేసిన పిటిషన్‌ను బుధవారం హైకోర్టు విచారించింది. సీనియర్ న్యాయవాది సి నాగేశ్వరరావు వాదిస్తూ, పిటిషనర్‌ను 39వ నిందితుడిగా చేశారని, అయితే, సాక్షిగా దర్యాప్తునకు పిలిచారని చెప్పారు. పిటిషనర్‌పై తొందరపాటు చర్యలు వద్దని మరో న్యాయమూర్తి మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారని గుర్తు చేశారు.

అక్రమ మైనింగ్ చేశారంటూ పిల్

ప్రజాశక్తి-అమరావతి

ఉమ్మడి చిత్తూరు జిల్లా, శ్రీసిటీని ఆనుకొని ఉన్న అటవీ, నీటిపారుదల భూముల్లో గ్రావెల్ అక్రమమైనింగ్ చేస్తున్నారనే పిల్‌ను విచారించిన హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులిచ్చింది. అటవీ భూమిలో అక్రమ మైనింగ్ జరిగిందనే పిల్‌పై కౌంటర్ వేయాలంది. శ్రీ సిటీలోని ట్రిపుల్ ఐటిని ఆనుకొని ఉన్న ఇరిగేషన్ కాలువలో పూడికతీత వల్ల పర్యావరణానికి ఏమైనా నష్టం జరిగిందో లేదో చెప్పాలంది. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరును ఆదేశించింది. అక్రమ మైనింగ్‌పై తిరుపతి జిల్లాకు చెందిన మద్రాసు బాబు వేసిన పిల్‌పై తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులిచ్చింది.

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

- బుధవారం ఒక్కరోజే 260 మిలియన్ యూనిట్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మారిన వాతావరణ పరిస్థితుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. వాతవారణం వేడి, ఉక్కపోతగా ఉండటం వల్ల రోజువారీ డిమాండ్ అనుహ్యంగా పెరిగింది. ప్రతి ఏటా విద్యుత్ డిమాండ్ 10శాతం పెరుగుదల ఉంటుంది. కానీ గత నాలుగు రోజుల నుంచి 21శాతానికి పైగా పెరుగుదల ఉంది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్ 260 మిలియన్ యూనిట్లు(ఎంయు) పైనే నమోదయినట్లు విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. రోజువారీ గరిష్ట డిమాండ్ 12,960 మెగావాట్లు(మెవా)గా నమోదయింది. మంగళవారం 254.72 ఎంయులు నమోదవ్వగా ఆ రోజు మధ్యాహ్నం 2.53గంటలకు 12,376 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ఎనమోదయింది. సాధారణంగా వేసవి కాలంలో ఈ డిమాండ్ ఉంటుంది. కానీ ఈ సారి వర్షాకాలంలో కూడా ఈ స్థాయిలో డిమాండ్ ఉండటం అసాధారణమని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. మరోవైపు రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న జెన్‌కో ప్లాంట్లల్లో ఉత్పత్తి నిలిపివేస్తుండటంతో పవర్ మార్కెట్‌లో అధికంగా కొనుగోలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. జెన్‌కో సొంత సామర్థ్యం 6610 మెగావాట్లు ఉంది. మంగళవారం జెన్‌కో మూడు ప్లాంట్లలో కలిసి 2993 మెగావాట్ల ఉత్పత్తే జరిగింది. 158.64 ఎంయులు ఉత్పత్తి రావాల్సిన విద్యుత్ కేవలం 71.82 ఎంయుల ఉత్పత్తే జరుగుతోంది. అంటే సగానికి పైగా జెన్‌కో ప్లాంట్లలో ఉత్పత్తిని రాష్ట్రప్రభుత్వం నిలిపివేస్తోంది. మరోపక్క అధిక ధరకు మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. సుమారు యూనిట్ రూ.6లతో డిస్కంలు కొనుగోలు చేస్తున్నాయి. బుధవారం సుమారు 20 ఎంయుల విద్యుత్ అధిక ధరకు కొనుగోలు చేశాయి.

మరోపక్క కోతలు

విద్యుత్ డిమాండ్‌తో డిస్కంలు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే కొన్ని చోట్ల అప్రకటితంగా కోతలు పెడుతున్నాయి. రాజధాని అమరావతికి దగ్గరగా ఉన్న మంగళగిరి ప్రాంతంలోనే ఎలాంటి సమాచారం లేకుండా అధికారులు గంటల తరబడి కోతలు పెడుతున్నారు. మెయింటెన్స్, షార్ట్ సర్క్యూట్ అంటూ ఎటువంటి సమాచారం లేకుండా కోతలు విధిస్తున్న పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో 15 నిమిషాలు, 10 నిమిషాలు చొప్పున రోజుకు ఐదుసార్లుకు పైనే కోతలు పెడుతున్నారని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

పడగ విప్పిన పాతకక్షలు

- ఒక గ్రూపుపై మరో గ్రూపు దాడి
- 9 మందికి తీవ్ర గాయాలు
- 307 సెక్షన్ కింద కేసు నమోదు

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం పిడాతపోలూరు పంచాయతీ వడ్డిపాళెం గ్రామంలో పాతకక్షలు పడగవిప్పాయి. ఒక గ్రూపునకు చెందిన వారు వేరే గ్రూపునకు చెందిన వారిపై దాడి చేశారు. ఇళ్లలోని సామగ్రిని ధ్వంసం చేశారు. దాడికి పాల్పడిన వారు, బాధితులు ఒకే సామాజిక తరగతికి చెందిన వారు. వీరంతా బంధువులు. వీరి మధ్య గతం నుంచీ కుటుంబ తగాదాలు ఉన్నాయని గ్రామస్తులు చెప్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం... బుధవారం ఉదయం 8.30 గంటలకు ఒక గ్రూపునకు చెందిన నరసింహం అనే వ్యక్తి ఉద్యోగానికి వెళ్తుండగా అక్కడే వీధిలో కూర్చొని ఉన్న మరో గ్రూపునకు చెందిన రవి, నారాయణమ్మ, పోలయ్య, మనోజ్‌తోపాటు మరో 20 మంది ఆయనపై దాడి చేశారు. అనంతరం నరసింహం ఇంటిపైనా దాడికి పాల్పడ్డారు. ఆయన మద్దతుదారుల ఇళ్లపైనా దాడి చేశారు. ఇళ్ల అద్దాలను, తలుపులను, ఇళ్లలోని వస్తువులను, ఇంటి ముందున్న ఆటోలను, స్కూటర్లను ధ్వంసం చేశారు. ఈ దాడిలో తొమ్మిది మందికి తలలు పగిలాయి, చేతులు విరిగాయి. కృష్ణపట్నం సిఐ సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులను అంబులెన్స్‌లో నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దాడికి పాల్పడిన వారిపై 307 సెక్షన్ కింద కేసులు నమోదు చేశారు. ఈ సంఘటనతో వడ్డిపాళెంలో ఉద్రిక్తత నెలకొంది. గతంలో ఈ గ్రూపుల మధ్య కొట్లాటలు జరిగాయని గ్రామస్తులు చెప్తున్నారు.

ఇగ్నో అడ్మిషన్లకు గడువు పెంపు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ (విశాఖ)

ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) జూలై 2025 విద్యాసంవత్సరానికి గానూ వివిధ దూరవిద్యా కోర్సులతో పాటూ ఆన్‌లైన్ కోర్సుల్లో ప్రవేశాల కోసం గడువు జూలై 31వ తేదీ వరకూ పొడిగిస్తున్నామని సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు తెలిపారు. ఈ అడ్మిషన్లు ఆన్‌లైన్ ద్వారా పొందాల్సి ఉంటుంది. ఇగ్నో వెబ్‌సైట్‌లో ఉన్న అడ్మిషన్ల లింక్ ద్వారా లేదా కింద ఇవ్వబడిన లింక్ ద్వారా అడ్మిషన్లు పొందవచ్చు. https://ignouadmission.samarth.edu.in వెబ్‌సైట్‌లోచూడవచ్చు. విశాఖపట్నం ప్రాంతీయకేంద్రం పరిధిలోని 11 జిల్లాల్లో ఉన్న అధ్యయన కేంద్రాలన్నిటిలో ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాలు పొందే వీలుంది.. ఫీజులు కూడా ఆన్‌లైన్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. ఎంపిక చేసిన డిగ్రీ కోర్సులలో ఎస్‌సి, ఎస్‌టి. విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ విశ్వవిద్యాలయం కల్పిస్తోంది.

డిసెంబర్ నాటికి టిడ్కో గృహాల అప్పగింత

- మంత్రి పి.నారాయణ

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న టిడ్కో గృహాలన్నటినీ వచ్చే డిసెంబరు నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలెక్టరేట్‌లో ఆయన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో తొలుత జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి గత సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన చర్యలను కమిటీకి వివరించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు పి-4 కార్యక్రమంలో చైతన్యవంతమైన భాగస్వామ్యం వహించాలని సూచించారు.

జిల్లాలో 47 వేల మంది రైతులు 21,400 హెక్టార్లలో ప్రకతి వ్యవసాయం చేపటేలా ప్రోత్సహించామన్నారు. 69 వేల మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు జారీ చేసే లక్ష్యం చేపట్టి ఇప్పటి వరకూ 23,636 మందికి కార్డులు జారీ చేశామని, 1914 మంది రైతులు పంటరుణాలు పొందారని తెలిపారు. విద్యుత్ శాఖ సమీక్షలో జిల్లాలో పిఎం సూర్యఘర్ పథకం కింద ఇప్పటి వరకూ 6,218 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన 1,799 రూఫ్ టాప్ యూనిట్లు స్థాపన జరిగిందని తెలిపారు. ఏలేరు రిజర్వాయరులో తగినంత నిల్వలు లేని కారణంగా టైల్ ఎండ్ ప్రాంతాలకు నీరు చేరడం లేదని, ఆగష్టు 1 నుండి పురుషోత్తపట్నం, పుష్కర లిఫ్ట్‌ల ద్వారా నీటిని ఏలేరు, పిబిసికి సరపరా చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్‌లు దాట్ల సుబ్బరాజు, యనమల దివ్య, ఎంఎల్‌సిలు కర్రి పద్మశ్రీ, పి.రాజశేఖరం, ఎంఎల్‌ఎలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, పంతం నానాజీ, వరుపుల సత్యప్రభ, జెసి రాహుల్ మీనా, మున్సిపల్ కమీషనర్ భావన, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా పాల్గొన్నారు.

నేడు సిడిఎంఎ కార్యాలయం ఎదుట ధర్నా

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలపై ఈ నెల గురువారం గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలో సిడిఎంఎ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాలో మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 రోజుల నుంచి మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నారని తెలిపారు. విజయవాడ నగరంలో సమ్మె 22వ రోజుకు చేరుకుందన్నారు. పారిశుధ్య కార్మికులు విజయవాడలోనే గత 4 రోజుల నుంచి సమ్మె చేస్తుండగా, బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలోకి దిగారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి భేషరతుగా కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించడంతో సమ్మెను నివారించాలని డిమాండ్ చేశారు.

ఇదేచివరి అవకాశం

- టాయిలెట్ల విషయంలో ఆదేశాలు పాటించలేదేం?
- ఎనిమిది వారాల్లో నివేదిక దాఖలు చేయాలి
- లేకపోతే తీవ్ర పరిణామాలు
- హైకోర్టులపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ : దేశంలోని అన్ని కోర్టులు, ట్రైబ్యునళ్లలో టాయిలెట్ సౌకర్యాలపై ఇచ్చిన ఆదేశాలను పాటించకపోవడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సౌకర్యాల నిర్ధారణ నివేదికలను సమర్పించకపోవడంపై 20 హైకోర్టులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే అఫిడవిట్ దాఖలు చేసేందుకు ఎనిమిది వారాల సమయమిచ్చింది. ఇదే చివరి అవకాశమని బుధవారం జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ధర్మాసనం చెప్పింది. ఎనిమిది వారాల్లోపు రిపోర్టు దాఖలు చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. న్యాయవాది రాజీబ్ కలిత దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం సరైన పారిశుధ్యం పౌరుల ప్రాథమిక హక్కు అని జనవరి 15న ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు గుర్తు చేసింది. దేశంలోని అన్ని కోర్టు ప్రాంగణాలు, ట్రైబ్యునళ్లలో పురుషులు, మహిళలు, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక టాయిలెట్లను ఏర్పాటు చేయాలని హైకోర్టులు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరింది. దీనిపై నాలుగు నెలల్లోపు అప్పటి పరిస్థితిపై నివేదికను కూడా సమర్పించాలని తెలిపింది. అయితే జార్ఖండ్, మధ్యప్రదేశ్, కోల్‌కత్తా, ఢిల్లీ, పాట్నా హైకోర్టులు మాత్రమే తీర్పును పాటిస్తూ తీసుకున్న చర్యల వివరాలను తెలుపుతూ అఫిడవిట్ దాఖలు చేశాయని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇంకా అనేక హైకోర్టులు తమ అఫిడవిట్లు దాఖలు చేయలేదని, వీరందరికి ఎనిమిది వారాల చివరి అవకాశాన్ని ఇస్తున్నట్లు చెప్పింది. ఒకవేళ అఫిడవిట్ దాఖలు చేయడంలో విఫలమైతే హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్ వ్యక్తిగతంగా కోర్టులో హాజరుకావాలని ఆదేశించింది. జనవరి 15న ఇచ్చిన ఆదేశాలను హైకోర్టులు పర్యవేక్షించాలని గుర్తు చేసింది. దీంతో పాటు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి టాయిలెట్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని చెప్పింది.

హైకోర్టుల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశం

ఇంకా ఇందుకోసం ప్రతి హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి నామినేట్ చేసిన న్యాయమూర్తి అధ్యక్షతన హైకోర్టు రిజిస్ట్రార్, ప్రధాన కార్యదర్శి, పీడబ్ల్యూడీ కార్యదర్శి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి, బార్ అసోసియేషన్ ప్రతినిధి సహా ఇతర అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని సూచించింది. టాయిలెట్ల ఏర్పాటుపై సమగ్ర ప్రణాళికను రూపొందించాలని, ఇందుకోసం సగటున కోర్టులకు ఎంతమంది వస్తున్నారనే అంశాన్ని పరిశీలించాలని సలహా ఇచ్చింది. అందుకు తగినట్టుగా టాయిలెట్లు నిర్మించి, సరైన నిర్వహణ చేయాలని కమిటీని ఆదేశించింది. ఇంకా కోర్టు ప్రాంగణంలోని టాయిలెట్ సౌకర్యాల నిర్మాణం, నిర్వహణ, శుభ్రత కోసం రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగినంత నిధులను కేటాయించాలని కోరింది. హైకోర్టులు ఏర్పాటు చేసిన కమిటీలు వీటిని సమీక్షించాలని పేర్కొంది.

మహారాజశ్రీ విజయవాడ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ లో
ఓ.ఎస్.నెంబర్. 744/2023

బిట్వీన్:
ఐసిఐసి బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ,
రిప్రజెంటెడ్ బై జిపిఏ హోల్డర్, విజయవాడ ...వాది
మరియు
1. లైఫ్ స్టైల్ హౌసింగ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ పార్టనర్, ముప్పవరపు మహేశ్వర రెడ్డి, డోర్ నెం. 40-6-4A, 1వ ఫ్లోర్, రెవెన్యూ ఎంప్లాయిస్ కాలనీ, మొగల్రాజపురం, విజయవాడ-520010.
2. ముప్పవరపు మహేశ్వర రెడ్డి, S/o. ఎం. రాఘవ రెడ్డి, మేనేజింగ్ పాట్నర్- లైఫ్ స్టైల్ హౌసింగ్, R/o. డోర్ నెం.52-1/3-5/1-K, గ్రౌండ్ ఫ్లోర్, దివ్య అపార్ట్‌మెంట్, ఎన్.టి.ఆర్. కాలనీ, విజయవాడ-520010. ...ప్రతివాదులు

పై నెంబరు దావా నందు పైన తెలిపిన ప్రతివాదులకి దావా సమన్లు అందజేయు నిమిత్తం ది.01.08.2025 వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాదులు. వాయిదా రోజు ఉదయం గం. 10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మానము కాబడునని ఇందు మూలముగా తెలియ చేయటమైనది.

(కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారము)

వాయిదా తేదీ : 01.08.2025

ఇట్లు
కునుకు రాజశేఖర్,
వాది తరుపు అడ్వకేట్,
గాంధీ నగర్, విజయవాడ-520003

इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD
బర్కత్‌పుర బ్రాంచ్
3-4-499 & 3-4-764, బర్కత్‌పుర కమాన్ దగ్గర, బర్కత్‌పుర, హైదరాబాద్-500027, ఫోన్: 040 27564472, 27568152

అనుబంధము-4-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలు చూడుము)
స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)లోని నిబంధనలు చదవబడును...

మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కొరకు PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్, నెం.8291220220పై సంప్రదించగలరు. బిడ్డర్లు వెబ్‌సైట్ https://baanknet.comలో ఆస్తి కోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నంబర్‌ను ఉపయోగించాలని సూచించబడుతున్నారు.

తేదీ: హైదరాబాద్,
ప్రదేశం: 16.07.2025
అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

సంప్రదించవలసిన వ్యక్తి:
1. శ్రీ ఉమేష్ కుమార్ సింగ్ అధీకృత అధికారి- 9948123054
2. శ్రీమతి జె. సంగీత బ్రాంచ్ మేనేజర్/బర్కత్‌పురా-9948123041

ARKA
ARKA FINCAP LIMITED
రిజిష్టర్డు ఆఫీస్: 2504, 25వ అంతస్తు, వన్‌లోధా ప్లేస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబై-400013 మహారాష్ట్ర, ఇండియా

స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(2) ప్రకారం)

ఏదైతే, దిగువ సంతకందారు **అర్కా ఫిన్ క్యాప్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న దిగువ మొత్తాలను తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలోవిఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని క్రింద ఇచ్చిన తేదీలలో స్వాధీనంలోకి తీసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేనిలావాదేవీలు జరపదలచిన వారు **అర్కా ఫిన్‌క్యాప్ లిమిటెడ్** కు చెల్లించుటకు లోబడి ఉంటుంది.

A Kirloskar Group Company
The mark 'Kirloskar' in the status line is owned by Kirloskar Proprietary Limited and Arka Fincap Limited is the permitted user.

AXIS BANK LIMITED
రిటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీస్/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డో.నెం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారామపురం సర్కిల్, విజయవాడ-520002
రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

నేడు ఒడిస్సా బంద్

- ముఖ్యమంత్రి రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్
- మృతురాలి తండ్రిని పరామర్శించిన రాహుల్

న్యూఢిల్లీ : ఒడిస్సాలో ప్రొఫెసర్ వేధింపులకు తాళలేక ఒక విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనకు వ్యతిరేకంగా గురువారం ఆ రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. అలాగే ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని విజ్ఞప్తి చేసింది. బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించేందుకు రాష్ట్రానికి వచ్చిన మహిళా కాంగ్రెస్ చీఫ్ అల్కా లాంబా ఒరిస్సాలో వ్యవస్థ వైఫల్యం చెందడం వల్లనే విద్యార్థిని మృతి చెందిందని విమర్శించారు. ఈ వ్యవస్థకు అధిపతి ముఖ్యమంత్రి అయినందున ముందుగా ఆయన పదవినుండి వైదొలగాలన్నారు.

రాజస్థాన్‌లో మహిళలు, బాలికలకు రక్షణ లేకుండా పోతోందని అంటూ గతంలో ప్రధాని మోడీ రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేసిన విషయాన్ని లాంబా ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వాన్ని నిర్వహించడంలో ముఖ్యమంత్రికి ఎలాంటి అనుభవం లేదని, అందుకే ఆయన ఏడాది కాలంలోనే విఫలమయ్యారని ఆమె విమర్శించారు.

ఇటీవల మరణించిన కాలేజీ విద్యార్థిని తండ్రితో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బుధవారం ఫోన్‌లో మాట్లాడారు. బాధితురాలికి న్యాయం జరిగేందుకు చేసే పోరాటంలో తమ మద్దతు పూర్తిగా వుంటుందని హామీ ఇచ్చారు. ఈ మేరకు రాహుల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. జరిగిన సంఘటన అమానుషమైనదే కాదని, యావత్ సమాజానికి సిగ్గుచేటైనదని రాహుల్ వ్యాఖ్యానించారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సంఘటనపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఒరిస్సా బంద్‌కు కాంగ్రెస్ పిలుపిచ్చింది. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు భక్త చరణ్ దాస్ కూడా బాధితురాలి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు.

గళమెత్తి.. ప్రాణాలు పోగొట్టుకొంది
మృతి చెందిన విద్యార్థిని తండ్రి ఆవేదన

లెక్చరర్ వేధింపులకు వ్యతిరేకంగా తన కుమార్తె చేసిన ఫిర్యాదు గురించి తెలిసినా చాలా మంది అధికారులు పట్టించుకోలేదని బాధితురాలి తండ్రి ఆరోపించారు.

ఆయన ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. 'నా కుమార్తె గళమెత్తి మూల్యం చెల్లించుకుంది. నిందితులను కఠినంగా శిక్షించాలి. ప్రిన్సిపల్‌కు ఆమె ఫిర్యాదు చేసినప్పుడు ఎస్‌పి నాకు ఫోన్ చేశారు. ఘటనకు పాల్పడిన వారికి శిక్ష పడాలని డిమాండ్ చేశాను. అధికారులకు ఇప్పటికే ఈ సంఘటన గురించి తెలుసు. అయినా చాలా మంది దాన్ని పట్టించుకోలేదు. ఫలితంగా నా బిడ్డ ఇలాంటి చర్యకు పాల్పడింది' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అంతర్గత కమిటీ సభ్యులను కూడా అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసినప్పుడు వారు తన కుమార్తెకు అండగా నిలబడలేదని వాపోయారు.

ఉద్రిక్తతగా బాలాసోర్ బంద్

విద్యార్థిని ఆత్మహత్యకు వ్యతిరేకంగా బుధవారం రాష్ట్రంలో పెద్దయెత్తున నిరసనలు చెలరేగాయి. మృతిచెందిన విద్యార్థినికి న్యాయం చేయాలంటూ బిజూ జనతాదళ్ (బిజెడి) కార్యకర్తలు 'బాలాసోర్ బంద్'కు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా కోల్‌కతా–చెన్నై జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో రాష్ట్ర పోలీసులు వారిని అడ్డుకునేందుకు బారికేడ్లను ఏర్పాటుచేశారు. వాటిని తోసుకొని వచ్చేందుకు ప్రయత్నించిన వారిని చెదరగొట్టారు. ఉద్రిక్తతలు తీవ్రమైన నేపథ్యంలో ఆందోళనకారులపై టియర్ గ్యాస్, వాటర్‌ను ప్రయోగించారు. ఈ క్రమంలో పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించండి

- పార్లమెంట్ వర్షాకాల సమావేశంలో చట్టాన్ని తీసుకురావాలి
- ప్రధాని మోడీకి ప్రతిపక్షనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే సంయుక్త లేఖ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జమ్మూ కాశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని లోక్‌సభ, రాజ్యసభ ప్రతిపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి సంయుక్తంగా లేఖ రాశారు. 'రానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో జమ్మూకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతానికి పూర్తిస్థాయి రాష్ట్ర హోదాను మంజూరు చేస్తూ చట్టాన్ని తీసుకురావాలని కేంద్రాన్ని కోరుతున్నాం. లడఖ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని విజ్ఞప్తి చేస్తున్నాం' అని లేఖలో పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలని గత ఐదేళ్లుగా ప్రజలు కోరుతున్నారని గుర్తు చేశారు. దీనితో పాటు లఢఖ్‌ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఈ రెండు డిమాండ్లు చట్టబద్ధమైనవని, అవి రాజ్యాంగపరంగా, ప్రజాసామ్యపరంగా ప్రజలకున్న హక్కులని పేర్కొన్నారు. కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర పతిపత్తి కల్పించిన ఉదాహరణలు గతంలో ఉన్నాయని, అయితే జమ్మూ కాశ్మీర్ విషయంలో ఇందుకు భిన్నంగా జరిగిందని, పూర్తి స్థాయి రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతానికి తగ్గించి విభజించడం మొదటిసారిగా జరిగిందని విమర్శించారు. 'రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యక్తిగతంగా మీరు పలుమార్లు చెప్పారు. 2024 మే 19న భువనేశ్వర్ ఇంటర్వ్యూలో జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటామని మీరు చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని పార్లమెంటులో చెప్పినట్టు కూడా శ్రీనగర్‌లో 2024 సెప్టెంబర్ 19న జరిగిన ర్యాలీలో మీరు పునరుద్ఘాటించారు' అని ప్రధాని మోడీకి గుర్తు చేశారు. 370వ ఆర్టికల్ రద్దు సమయంలోనూ సాధ్యమైనంత త్వరగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చిన విషయాన్ని కూడా గుర్తుచేశారు.

విజయనగరం కలెక్టరేట్ వద్ద విద్యార్థులను అడ్డుకుంటున్నపోలీసులు

డిగ్రీ ప్రవేశాల కోసం గళమెత్తిన విద్యార్థులు

- విజయనగరంలో విద్యార్థినులపై పోలీసుల దాడి
- పోలీసుల తీరును నిరసిస్తూ కలెక్టరేట్ వద్ద బైఠాయింపు

ప్రజాశక్తి-యంత్రాంగం

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. విజయనగరంలో విద్యార్థినులపై ఎస్‌ఐ చేయి చేసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసుల తీరుపై ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మండిపడ్డారు. విద్యార్థులపై దాడి చేసే హక్కు ఎవరిచ్చారని నిలదీశారు. దీంతో విద్యార్థులంతా కలెక్టరేట్ ఆవరణలోకి వెళ్లి బైఠాయించారు. ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ ఆర్.మురళికి సమాచారం ఇవ్వడంతో విద్యార్థులు శాంతించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు కల్పించాలని, బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, జిఒ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం పలు జిల్లాల్లో ఆందోళనలు చేపట్టారు. విజయనగరం కలెక్టరేట్‌ను విద్యార్థులు ముట్టడించారు. తొలుత ఆర్‌టిసి కాంప్లెక్సు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఔట్ గేటు వద్ద బైఠాయించారు. మధ్యాహ్నం 12 గంటలైనా అధికారులెవరూ రాకపోవడంతో విద్యార్థులు గేట్లు తీసుకుంటూ ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో కొద్దిసేపు పోలీసులకు, విద్యార్థులకు తోపులాట జరిగింది. ఆ సమయంలో ఎస్‌ఐ అప్పారావు విద్యార్థినులపై చేయి చేసుకున్నారు. పోలీసుల తీరుపై ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మండిపడ్డారు. విద్యార్థినులపై పోలీసులు చేయి చేసుకునే హక్కు ఎవరిచ్చారంటూ ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సందర్భంలో విద్యార్థులంతా కలెక్టరేట్ ఆవరణలోకి వెళ్లి బైఠాయించారు. దీంతో ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ ఆర్.మురళికి సమాచారం ఇవ్వడంతో వారి వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్నకుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.రాము, సిహెచ్ వెంకటేష్ సమస్యలను వివరించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని డిఆర్‌ఒ తెలిపారు. విద్యార్థుల ఆందోళనకు యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి మద్దతు తెలిపి మాట్లాడారు. శ్రీకాకుళంలోని 80 అడుగుల రోడ్డు నుంచి ర్యాలీగా విద్యార్థులు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అనంతరం కలెక్టర్‌ను కలిసేందుకు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. కొద్దిసేపటికి కొందరిని మాత్రమే కలెక్టరేట్‌లోకి అనుమతి ఇవ్వడంతో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, కొంతమంది విద్యార్థులతో కలిసి లోపలకు వెళ్లారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ ఆర్‌డిఒ కార్యాలయం వద్ద విద్యార్థులు ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు.

జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

- ఇద్దరు మావోయిస్టులు, ఒక జవాన్ మృతి

రాంచీ : జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు, ఒక సిఆర్‌పిఎఫ్ జవాన్ మరణించినట్లు పోలీసులు తెలిపారు. గోమియా పోలీస్ స్టేషన్ పరిధిలో బిర్హోర్డెరా అటవీ ప్రాంతంలో ఉదయం 5.30గంటల ప్రాంతంలో భద్రతాదళాలు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఈ ఎన్‌కౌంటర్ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. మావోయిస్టులు ముందుగా కాల్పులు జరిపారనీ, దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు ప్రారంభించినట్లు చెప్పారు. ఈ ఎన్‌కౌంటర్‌లో భద్రతాదళాలు ఇద్దరు మావోయిస్టులు మరణించగా, సిఆర్‌పిఎఫ్ కోబ్రా బెటాలియన్‌కు చెందిన ఒక జవాన్ కూడా మృతిచెందినట్లు బొకారో జోన్ ఐజి తెలిపారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సోదాలు కొనసాగుతున్నాయని అన్నారు. మృతి చెందిన మావోయిస్టుల గుర్తింపు చేపట్టినట్లు వెల్లడించారు.

'బ్లడ్‌మనీ'కి అంగీకరించం

- నిమిష ప్రియ కేసులో మృతుడి కుటుంబం

న్యూఢిల్లీ : కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. బుధవారం అమలుకావాల్సిన ఆమె మరణ శిక్షను యెమెన్ ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేయడంతో కాస్త ఊరట లభించింది. అయితే మృతుడు తలాల్ అదిబ్ మెహది కుటుంబం మాత్రం దోషికి శిక్ష పడాల్సిందేనని పట్టుబడుతోంది. నేరానికి క్షమాపణ ఉండదని మృతుడు సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహది పేర్కొన్నారు. ఆమెకు శిక్ష పడాల్సిందేనని, బ్లడ్‌మనీకి అంగీకరించబోమని వెల్లడించారు. శిక్ష అమలు వాయిదా అనంతరం అతడు ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. 'మధ్యవర్తిత్వం, సయోధ్య కోసం ప్రస్తుతం జరుగుతోన్న ప్రయత్నాలు కొత్తవేమీ కావు. మాకు ఎలాంటి ఆశ్చర్యాన్ని కలిగించడం లేదు. అలాగే మేం ఎదుర్కొన్న ఒత్తిళ్లు మా అభిప్రాయాన్ని మార్చవు. ఈ వాయిదాను మేం ఊహించలేదు. డబ్బుతో మనిషి ప్రాణాన్ని వెలకట్టలేం. మాకు న్యాయం దక్కాల్సిందే' అని అర్థం వచ్చేలా పోస్టులో రాసుకొచ్చారు. అలాగే దోషిని బాధితురాలిగా చిత్రీకరించే ప్రయత్నం చేయొద్దని వ్యాఖ్యానించారు.

పాక్ పంజాబ్ ప్రావిన్స్‌లో 24మంది మృతి

లాహోర్ : పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో వర్షాలు విజృంభిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా గత 24గంటల్లో చోటు చేసుకున్న వివిధ సంఘటనల్లో 24మంది మరణించారు. 150మందికి పైగా గాయపడ్డారు. దీంతో ఈ వర్షాకాల సీజనులో పాకిస్తాన్ వ్యాప్తంగా మరణించినవారి సంఖ్య 140కి చేరుకుందని అధికారులు బుధవారం తెలిపారు. లాహోర్‌లో, పంజాబ్‌లోని ఇతర జిల్లాల్లో మంగళవారం రాత్రంతా నిరంతరాయంగా వర్షం పడుతునే వుంది. గురువారం వరకు ఇదే పరిస్థితి వుండే అవకాశం వుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. లాహోర్‌లో గత రాత్రి ఉరుములు, భారీ వర్షాల కారణంగా మూడు ఇళ్ళు కూలిపోయిన ఘటనల్లో 12మంది మరణించారు. ఇందులో ఐదుగురు ఒకే కుటుంబానికి చెందినవారు.

పాక్‌లో ఇద్దరు పోలీసుల కాల్చివేత

పెషావర్ : విధుల్లో వున్న ఇద్దరు పోలీసు సిబ్బందిని గుర్తు తెలియని దుండగులు కాల్చిచంపారు. పాకిస్తాన్‌లోని ఖైబర్ ఫక్తునువా ప్రావిన్స్‌లోని డెరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలో ఈ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. జిల్లాలోని కులాచి ఏరియాలో యాద్గార్ చెక్ పోస్టు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారని స్థానిక పోలీసులు ధృవీకరించారు. మరణించిన పోలీసు అధికారులను గుర్తించారు. విధుల్లో వున్న వారు సమీపంలోని దుకాణానికి వెళుతుంగా, తీవ్రవాదులు వారిపై కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు.

ఆర్థిక సహాయం చేయండి

- అమరావతికి రెండో విడత నిధులను గ్రాంటుగా విడుదల చేయాలి
- రెవెన్యూ లోటు భర్తీ వినతిని అంగీకరించాలి
- సాస్కి కింద అదనంగా రూ.10 వేల కోట్లు కేటాయించాలి
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సహాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. అమరావతికి రెండో విడత నిధులను గ్రాంటుగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ లోటు భర్తీ వినతిని అంగీకరించాలని కోరారు. బుధవారం నాడిక్కడ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను సిఎం చంద్రబాబు లేవనెత్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. 2025–26 సంవత్సరానికి గాను సాస్కి కింద అదనంగా రూ. 10,000 కోట్లు కేటాయించాలని విన్నవించారు. 16వ ఆర్థిక సంఘానికి రెవెన్యూ లోటును భర్తీ చేయాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వినతిని అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. అమరావతికి రెండో విడత నిధులను గ్రాంటుగా విడుదల చేయాలని అభ్యర్థించారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. సిఎం చంద్రబాబు వెంట కేంద్ర మంత్రి మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టిడిపి ఎంపిలు ఉన్నారు.

అమరావతిలో బ్యాడ్మింటన్, వాటర్ స్పోర్ట్స్ హబ్

అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో సిఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో చర్చించారు. కృష్ణా తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు విస్తృత అవకాశాలున్నాయని వివరించారు. క్రీడలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రతిపాదనలను మంత్రిత్వశాఖకు పంపినట్టు కేంద్రమంత్రికి గుర్తు చేశారు. నాగార్జునా యూనివర్సిటీ, కాకినాడలలో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు అన్నారు. తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలలో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియం అభివృద్ధికి రూ. 27 కోట్లు, గుంటూరు బిఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు రూ.170 కోట్లు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రూ.341 కోట్లు మంజూరు చేయాలని చంద్రబాబు కోరారు. జిల్లాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు అదనంగా ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు చేయాలని అన్నారు. రాయలసీమలోని తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణా కేంద్రం ఏర్పాటును పరిశీలించాలని కోరారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ 2025ను ఎపిలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వడంపై కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ గేమ్స్ నిర్వహణకు రూ.25 కోట్లు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో చంద్రబాబుతో పాటు టిడిపి, జనసేన ఎంపిలు ఉన్నారు.

గాజాలో ఆహార కేంద్రం వద్ద తొక్కిసలాట !

- 21మంది మృతి

గాజా : దక్షిణ గాజాలో జిహెచ్‌ఎఫ్ ఆహారం పంపిణీ చేస్తున్న కేంద్రాల వద్ద తాజాగా జరిగిన మారణహోమంలో 21మంది పాలస్తీనియన్లు మరణించారు. వీరిలో చాలామంది తొక్కిసలాటలోనే చనిపోయినట్లు తెలుస్తోంది. ఖాన్ యూనిస్ నగరంలోని రేషన్ సెంటర్ వద్ద బుధవారం ఉదయం ఈ సంఘటన చోటు చేసుకుంది. సాయుధులైన ఆందోళనకారులే ఈ సంఘటనకు బాధ్యులని జిహెచ్‌ఎఫ్ చేసిన ఆరోపణలను గాజా ఆరోగ్య శాఖ తీవ్రంగా ఖండించింది.

జిహెచ్‌ఎఫ్ కేంద్రం వద్ద బుధవారం 21మంది పాలస్తీనియన్లు మృతిచెందగా, వారిలో తొక్కిసలాట కారణంగా 15మంది చనిపోయారని,, ఆహారం కోసం వచ్చిన వారిపై బాష్పవాయు గోళాలను ప్రయోగించడంతో ఊపిరాడక ఉక్కిరిబిక్కిరై మరికొంతమంది చనిపోయారని గాజా ఆరోగ్య శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. మొదటిసారిగా ఆహార పంపిణీ కేంద్రాల వద్ద తొక్కిసలాటలో ఊపిరాడక మరణాలు సంభవించాయని ఆ ప్రకటన పేర్కొంది. అక్కడున్న గుంపుపై బాష్పవాయు గోళాలను ప్రయోగించడం తాము చూసినట్లు ప్రత్యక్ష సాక్షి తెలిపారు. దీంతో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితులు నెలకొని తొక్కిసలాటకు దారితీసిందని చెప్పారు. ఆహారం కోసం సుదూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలకోర్చి బాధితులు వచ్చారని, వారు వచ్చిన తర్వాత ఆహార కేంద్రం ప్రధాన గేటు కూడా మూసివేశారని, అది కూడా కొంత కారణమైందని నాజర్ ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

సాయుధులే కారణమన్న జిహెచ్‌ఎఫ్

ఆహార కేంద్రం వద్ద ఒక్కసారిగా ప్రమాదకరమైన రీతిలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, 19మంది తొక్కిసలాటకు గురి కాగా, మరొకరు కత్తిపోట్లకు గురయ్యారని జిహెచ్‌ఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఆహారం కోసం వచ్చిన ఆ గుంపులోనే హమాస్‌కు చెందినవారు, సాయుధులైన వ్యక్తులు వున్నారని, వారి కవ్వింపు చర్యలతోనే ఈ తొక్కిసలాట జరిగిందని పేర్కొంది. అయితే ఇందుకు సంబంధించి ఎలాంటి సాక్ష్యాధారాలను చూపలేదు. ఆ గుంపులో అనేకమంది ఆయుధాలు చేబూని వుండడం తాము చూశామని జిహెచ్‌ఎఫ్ సిబ్బంది చెప్పారని ఆ ప్రకటన పేర్కొంది. తమ కాంట్రాక్టర్లలో ఒకరిని తుపాకీతో బెదిరించారని కూడా చెప్పారు. అయితే ఈ సంఘటనలపై జిహెచ్‌ఎఫ్ వాదనను, వారి వైఖరిని పాలస్తీనా అధికారులు తీవ్రంగా ఖండిస్తున్నారు.

కొత్త మిలటరీ కారిడార్ ఏర్పాటు

ఖాన్ యూనిస్ నగరంలో కొత్త మిలటరీ కారిడార్‌ను ఇజ్రాయిల్ నిర్మిస్తోంది. తూర్పు, పశ్చిమ ఖాన్‌యూనిస్ ప్రాంతాలను వేరు చేస్తూ కొత్తగా మిలటరీ రోడ్‌ను వేసినట్లు మిలటరీ తెలిపింది. 15కిలోమీటర్ల పొడవున్న ఈ కారిడార్ గాజాను విభజించడానికి ఇజ్రాయిల్ ఏర్పాటు చేసిన నాల్గవ మార్గం.

ఉక్రెయిన్ ప్రధాని రాజీనామా

కీవ్ : ఉక్రెయిన్ ప్రధాని డెనిస్ షిమిహల్ తన పదవికి రాజీనామా చేశారు. అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రభుత్వ పునర్వ్యవస్థీకరణ యత్నాల్లో భాగంగా ప్రధాని ఈ చర్య తీసుకున్నారని భావిస్తున్నారు. అలాగే అమెరికాలో ఉక్రెయిన్ రాయబారిని కూడా మార్చాలని జెలెన్‌స్కీ యోచిస్తున్నారు. ప్రధాని డెనిస్ తన రాజీనామా లేఖను మంగళవారం టెలిగ్రామ్ పేజీలో పోస్టు చేశారు. ప్రస్తుతం డిప్యూటీ ప్రధానిగా వున్న దేశ తొలి మహిళా ఆర్థిక మంత్రి యులియా సిరిడెంకోను ప్రధానిగా చేయాలని భావిస్తున్నట్లు సోమవారం జెలెన్‌స్కీ చెప్పారు. అమెరికా–ఉక్రెయిన్ ఖనిజ ఒప్పందంలో యులియా కీలకపాత్ర పోషించారు. రక్షణ సహకారం, ఆర్థిక పునరుద్ధరణ, పునర్నిర్మాణం వంటి అంశాలపై పశ్చిమ దేశాల భాగస్వాములతో ఉన్నత స్థాయి చర్చలు జరిపేటపుడు తరచుగా యులియానే పాల్గొంటారు. అయితే మొత్తంగా ప్రభుత్వ పునర్వ్యస్థీకరణ ఎప్పుడు జరుగుతుందనేది స్పష్టంగా తెలియరాలేదు. ఎందుకంటే జెలెన్‌స్కీ తీసుకునే చర్యలకు ఉక్రెయిన్ పార్లమెంట్ ఆమోద ముద్ర వేయాల్సి వుంటుంది. అయితే అమెరికాతో సంబంధాలను బలోపేతం చేసుకోవాలంటే తాము కొన్ని చర్యలు తీసుకోవడం కీలకమని భావిస్తున్నట్లు జెలెన్‌స్కీ గత వారంలో చెప్పారు. ఉక్రెయిన్‌కు మరిన్ని ఆయుధాలు సరఫరా చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే హామీ ఇచ్చి వున్నారు.

ఉక్రెయిన్‌కి ఆయుధాల సరఫరాను పరిశీలిస్తున్నాం : రష్యా

మాస్కో : ఉక్రెయిన్‌కి పశ్చిమదేశాల ఆయుధాల పంపిణీని నిశితంగా పరిశీలిస్తున్నామని రష్యా బుధవారం తెలిపింది. పశ్చిమదేశాల ఆయుధాల సరఫరా ప్రధాన అజెండాగా ఉందని పేర్కొంది. ఇది వ్యాపారంలో భాగమని, కొన్ని యూరోపియన్ దేశాలు ఆయుధాల కోసం నగదు చెల్లిస్తాయని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ అన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఫోన్ సంభాషణ కోసం ప్రణాళిక చేయలేదని, త్వరలోనే ఉండవచ్చని అన్నారు.

ఎలాంటి ఆంక్షలనైనా ఎదుర్కొంటాం

ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు 50 రోజుల్లోపు ఒప్పందం కుదుర్చుకోకపోతే పెద్దఎత్తున టారిఫ్‌లు విధిస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే, ఈ హెచ్చరికలను రష్యాకొట్టిపారేసింది. ఎలాంటి అదనపు ఆంక్షలను ఎదుర్కొనేందుకు తాము సన్నద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది.

"రష్యాపై ఇప్పటికే పెద్దఎత్తున ఆంక్షలు అమలులో ఉన్నాయి. వాటిని మేం సమర్థంగా ఎదుర్కొంటున్నాం. కొత్తవాటినీ దీటుగా ఎదుర్కొంటామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు" అని రష్యా విదేశాంగశాఖ మంత్రి సెర్గెయ్ లావ్రోవ్ ధీమా వ్యక్తం చేశారు. చైనాలో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సభ్యదేశాల విదేశాంగశాఖ మంత్రులు సమావేశం అనంతరం ఆయన మాట్లాడారు. ఉక్రెయిన్ యుద్ధం పరిష్కారానికి 50 రోజుల సమయం ఇవ్వడం వెనుక ట్రంప్ ఆంతర్యాన్ని తెలుసుకోవాలని ఉందన్నారు. గతంలోనూ 24 గంటలు, 100 రోజులు ఇలా గడువులు ఇచ్చారని గుర్తుచేశారు.

ప్రాంతీయ శాంతి సుస్థిరతల పరిరక్షణలో ఎస్‌సిఓ కీలక పాత్ర

- చైనా, కజక్ విదేశాంగ మంత్రుల వ్యాఖ్యలు

అస్తానా : సుస్థిర అభివృద్ధి కోసం, ఎస్‌సిఓను శాంతి, సంక్షేమాలకు నెలవైన ప్రాంతంగా మార్చేందుకు గానూ పరస్పరం లబ్ది చేకూర్చే భాగస్వామ్యాలను నిర్మించడానికి అవసరమైన శక్తి సామర్థ్యాలు ఎస్‌సిఓకు వున్నాయని కజక్ డిప్యూటీ ప్రధాని, విదేశాంగమంత్రి మురత్ నూర్టెలు విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. సెప్టెంబరులో జరగనున్న ఎస్‌సిఓ (షాంఘై సహకార సంస్థ) సదస్సు కోసం చేయాల్సిన సన్నాహాలు, విదేశాంగ విధానం సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ఎస్‌సిఓ విదేశాంగ మంత్రుల సమావేశం చర్చించింది. తియాన్‌జిన్‌లో మంగళవారం జరిగిన ఈ సమావేశానికి నూర్టెలు హాజరయ్యారు. షాంఘై స్ఫూర్తి సిద్ధాంతాల ప్రాతిపదికన సమాన సహకారమనే విశిష్ట నమూనాతో బహుళపక్ష సంస్థగా ఎస్‌సిఓ అంతర్జాతీయంగా తన అధికారాలను బలపరుచుకుంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. గతేడాది జులైలో అస్తానాలో కుదిరిన ఒప్పందాలను అమలు చేసేందుకు చైనా వ్యవస్థాగతంగా అనుసరిస్తున్న వైఖరిని ఆయన ప్రశంసించారు. అభివృద్ధి, పునరుజ్జీవనాన్ని ప్రోత్సహిస్తునే, ప్రాంతీయ శాంతి సుస్థిరతలను పరిరక్షించడంలో ఎస్‌సిఓ మరింత కీలకమైన పాత్ర పోషించగలదని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి అన్నారు. తియాన్‌జిన్‌లో ఎస్‌సిఓ సెక్రటరీ జనరల్ నర్లాన్ యెర్మెబయెవ్‌తో సమావేశం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ సమాజంనుండి ఎస్‌సిఓకు ప్రాధాన్యత పెరుగుతోందని వాంగ్ అన్నారు. కొత్త తరహాలో అంతర్జాతీయ సంబంధాలను ఏర్పరచుకోవడానికి, మానవాళికి ఉమ్మడి భవిష్యత్తును నిర్మించడానికి ఎస్‌సిఓ కృషి చేస్తుందన్నారు.

బెంగాలీ మాట్లాడేవారిపై వేధింపులు సిగ్గుచేటు !

- కోల్‌కతా వీధుల్లో మమత నేతృత్వంలో భారీ నిరసన ప్రదర్శన

కోల్‌కతా : దేశవ్యాప్తంగా బెంగాలీ మాట్లాడే వారిని వేధింపులకు గురిచేస్తూ, వారి పట్ల దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా నిరసించారు. తక్షణమే ఈ విధానాలను ఆపని పక్షంలో తీవ్రమైన రాజకీయ పర్యవసానాలను ఎదుర్కొనాల్సి వుంటుందని ఆమె బిజెపిని హెచ్చరించారు. రాష్ట్రాల్లో తన రాజకీయ కాంక్షలను నెరవేర్చుకోవడానికి భారత ఎన్నికల కమిషన్‌ను కేంద్రం తీవ్రంగా ప్రభావితం చేస్తోందని మమత విమర్శించారు. భారీ వర్షం పడుతున్నప్పటికీ లెక్క చేయకుండా మమత కోల్‌కోతా వీధుల్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మధ్యాహ్నం 1.45గంటల సమయంలో సెంట్రల్ కోల్‌కతాలోని కాలేజీ స్క్వేర్ నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శనలో తృణమూల్ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీతో సహా వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో బెంగాలీ మాట్లాడే వారిపట్ల పోలీసుల వేధింపులను ఆమె తీవ్రంగా ఖండించారు. అనంతరం ఒక బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. బెంగాలీల పట్ల కేంద్రం, బిజెపి వైఖరిని చూసి తాను సిగ్గుపడుతున్నానని, ఆవేదన చెందుతున్నానని మమత పేర్కొన్నారు. ఈ విషయంలో బిజెపితో పోరుకు సిద్ధమని ప్రకటించారు. ఇకనుండి బెంగాలీలోనే మరింతగా మాట్లాడతా, మీరు చేయగలిగితే నన్ను నిర్బంధ శిబిరాల్లో పెట్టాలని ఆమె బిజెపికి సవాలు విసిరారు.

ప్రశ్నిస్తే కేసులు... దాడులు

(మొదటిపేజీ తరువాయి)

అన్ని చోట్లా టాపిక్ డైవర్షన్ చేయిస్తున్నారని మండిపడ్డారు. సినిమా డైలాగులను పోస్టర్ ప్రదర్శిస్తే 131 మందిపై కేసులు పెట్టారని, అవి తప్పయితే సినిమాలో డైలాగులు తీసేయాలని, సెన్సార్ బోర్డు ఎలా సర్టిఫికెట్ ఇచ్చిందని ప్రశ్నించారు. చిత్తూరులో టిడిపికి చెందిన వారి కంపెనీలు కుమ్మక్కయి మామిడి రైతులకు అన్యాయం చేశాయని, ప్రశ్నించేందుకు వెళుతుంటే ముగ్గురు ఎస్‌పిలు అడ్డుకున్నారని చెప్పారు. విద్యార్థులకు రూ.6,600 కోట్లు బకాయి ఉందని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో రూ.1,75,112 కోట్లు అప్పులు చేశారని పేర్కొన్నారు. పాల ధరలు పెంచారని పేర్కొన్నారు.

ఇండోసోల్‌కు భూములిచ్చాం

ఇండోసోల్‌కు వైసిపి ప్రభుత్వ హయాంలో భూములిచ్చినట్లు జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఆ భూములను బిపిసిఎల్‌కు ఇవ్వాలని చెబుతూ ఇండోసోల్‌ను తెలుగుదేశం ప్రభుత్వం కరేడుకు పొమ్మంటోందని జగన్ చెప్పారు. బిపిసిఎల్‌కు భూమి ఇవ్వాలనుకుంటే ప్రకాశం జిల్లాలో వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, దాన్ని ఇవ్వొచ్చని, వారికి ఇండోసోల్ కంపెనీ భూమి ఇవ్వాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.

జీవన సౌరభం

సన్మానం పొందడంలో గొప్పదనం లేదు. దానిని పొందడానికి నీకున్న అర్హతలోనే గొప్పదనం ఉంది.

మీ కోసం

కూరల్లో పులుపు తక్కువైనప్పుడు మామిడి పొడితో పాటు కొంచెం పెరుగు కలిపి కూరలో వేస్తే టమోటా రుచి వస్తుంది.

'అనగనగా'

హాయ్ ఫ్రెండ్స్,

నా పేరు జ్ఞానేంద్ర. నేను ఈ మధ్య 'అనగనగా' సినిమా చూశాను. ఆ చిత్రం నాకు బాగా నచ్చింది. ఈ సినిమాలో భార్య, భర్త (వ్యాస్) ఇద్దరూ ఒక స్కూల్లో పని చేస్తుంటారు. భర్త స్కిల్ డెవలప్మెంట్ ఉపాధ్యాయుడిగా, అతని భార్య ప్రిన్సిపాల్‌గా ఉంటారు. అదే స్కూల్లో వాళ్ళ అబ్బాయి కూడా చదువుతూ ఉంటాడు. వ్యాస్ ఎప్పుడూ 'అన్ని విషయాలను చదివి నేర్చుకోవాల్సిన అవసరం లేదు' అని అనుకుంటాడు. తన కొడుక్కి అన్ని సమాధానాలు తెలిసినా అంతమందిలో మాట్లాడడానికి భయపడుతూ ఉంటాడు. వ్యాస్ తన కొడుకుని ఎప్పుడూ ప్రోత్సహిస్తూ నిజమైన జీవితం గురించి చెబుతూ ఉంటాడు. వాళ్ల స్కూల్లో పాస్, ఫెయిల్ విద్యార్థులని తప్పుగా గుర్తించడం వ్యాస్‌కి నచ్చదు. దీంతో ఆ స్కూల్‌ని వదిలిపెట్టి సొంతంగా ఒక ట్యూషన్ సెంటర్‌ని మొదలుపెడతాడు.

రోజూ స్కూల్‌కి వెళ్తూ ఆ ట్యూషన్‌కి వచ్చిన పిల్లలందరూ చక్కని మార్కులతో పరీక్షల్లో పాస్ అవుతారు. అలా ఒక చిన్న ట్యూషన్ నుంచి వ్యాస్ ఒక పెద్ద స్కూల్‌గా దాన్ని మారుస్తాడు. ఆ స్కూల్లో 'చేయడం ద్వారా నేర్చుకోవడం' అనే దాన్ని మొదలు పెట్టి విద్యార్థులందరికీ మార్గదర్శకంగా నిలుస్తాడు. ప్రతి విషయాన్ని కళ్ళకు కట్టినట్లు కథలా మలిచి చెప్పడం ఈ సినిమాలో ఉన్న మరొక ప్రత్యేకత. అందుకే ఈ సినిమా నాకు బాగా నచ్చింది ఫ్రెండ్స్.

– టి. జ్ఞానేంద్ర,
9వ తరగతి,
అరవింద హైస్కూల్,
కుంచనపల్లి,
గుంటూరు జిల్లా.

సిరుల ప్రేమలు

పువ్వులం మేం పువ్వులం
అరవిరిసిన చిరు నవ్వులం
ఆకాశంలో హరివిల్లులం
మమతను పంచే మల్లెలం

పచ్చని పసరికలో ఆరుద్రలం
రంగు రంగుల
సీతాకోకచిలుకలం
కల్లాకపటం తెలియని కలువలం
వెలకట్టలేని సిరుల ప్రేమలం

అమ్మా నాన్నల ప్రతిరూపాలం
అలవి కానీ ఆనందాలం
చిన్ని చిన్ని బాలలం

చిన్నారి బుడతలం

పొద్దు పొడుపులో రవికిరణాలం
ఉదయ సమీరపు వీచికలం
నీటిలో ఈదే మీనాలం
నింగిన వెలిగే నక్షత్రాలం

మానవత్వపు పరిమళంతో
మనసు మనసునా గుబాళిస్తాం

చక్కగా మేము చదువుకుని
జ్ఞాన జ్యోతులు వెలిగిస్తాం

అబద్ధాలకు మేము ఆమడ దూరం
నిజాయితీకి మేము నిదర్శనం
నిజాలే ఎప్పుడు మాట్లాడతాం
ఆత్మవిశ్వాసమే మా ఆయుధం

విశ్వ సోదర తత్వం మాది
విశ్వ మానవ మతం మాది
చిన్న పెద్ద భేదం విడిచి
అందరిని ప్రేమిస్తాము
ఐక్యతతోనే అడుగేస్తాము

– నెల్లుట్ల సునీత,
79894 60657.



నేను గీసిన బొమ్మ

యు.వైష్ణవి,
8వ తరగతి,
జిల్లాపరిషత్
ఉన్నత పాఠశాల,
పులిపర్తి,
యలమంచిలి,
అనకాపల్లి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

యోధుల త్యాగాలను కళ్లకుగట్టే

సృజనాత్మక కళారూపాలు

పిల్లల్లో సృజన అపారం. వారికి ఏది నేర్పిస్తే అదే చక్కగా నేర్చుకుంటారు. ప్రతిభను ఆవిష్కరిస్తారు. ఆద్యంతం సృజనాత్మకతను ప్రదర్శిస్తుంటారు. పిల్లలను అక్కున చేర్చుకుని వారికి సమగ్రమైన పద్ధతుల్లో విద్యాబుద్ధులు నేర్పిస్తే ప్రతిభతో దూసుకుపోతారు. పాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాల్లోనూ చురుగ్గా ఉంటుంటారు. సమాజంలో సామాజిక బాధ్యతలను తెలియజేస్తే వంటబట్టించుకుంటారు. అవసరమైనప్పుడు సేవా తత్పరతను ప్రదర్శిస్తుంటారు. కళల్లో ప్రోత్సహిస్తే ప్రదర్శించి భళా అని పిలిపించుకుంటారు. అలాంటి సృజనాత్మక విద్య, కళా సృజనకు వేదికలుగా విద్యాలయాలు నిలుస్తున్నాయి.

విజయవాడలోని జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక సాహిత్య, సాంస్కృతిక, కళలను ప్రోత్సహించేందుకు పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి. విద్యార్థినీ విద్యార్థుల్లో నిబిడీకృతమైన సృజనాత్మక శక్తులను వెలికితీసే అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. చరిత్రను వక్రీకరిస్తూ నాటక ప్రదర్శనలు, సినిమాలు వెల్లువలా వస్తున్న క్రమంలో వాస్తవ సత్యాలను ప్రజానీకానికి తెలియజేసేందుకు నా గమ్యం (భగత్‌సింగ్ స్ఫూర్తి), మన్యం పోరాటం (అల్లూరి సీతారామరాజు చరిత్ర), వీరగంధం (కన్నెగంటి హనుమంతు జీవిత చరిత్ర–పుల్లరికి వ్యతిరేకంగా బ్రిటీషువారితో పోరాడిన నాయకుడు) వంటి నాటకాలను జాషువా సాంస్కృతిక వేదికతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలోని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్రాంతి హైస్కూలు, రాయ్‌పబ్లిక్‌స్కూల్ (విజయవాడ ఒన్‌టౌన్), పాయకాపురం ప్రకాష్‌నగర్‌లోని రుషి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, వివేకానంద, పబ్లిక్‌స్కూల్ (విజయవాడ అజిత్‌సింగ్‌నగర్), గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎస్ఎల్ఎం చైతన్య స్కూలు, గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరు కెఆర్ఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థినీ విద్యార్థులు ఆయా నాటకాల్లో పాత్రలు పోషిస్తూ, దేశభక్తి గీతాలు, జానపదాలు ఆలపిస్తూ చరిత్రను ఉత్తేజకరంగా ప్రదర్శిస్తున్నారు. గత కొన్ని రోజులుగా రిహార్సల్స్ జరుగుతున్నాయి. ఈనెల 21 నుంచి 24 వరకూ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణలు జరగబోతున్నాయి. ఆగస్టు 13న విజయవాడ ఎంబివికెలో తుది ప్రదర్శనలు జరుగుతాయి. క్రాంతి కాన్వెంట్ ప్రిన్సిపాల్ వెనిగళ్ల అమ్మాజీ, రుషి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ తాళ్లూరి శ్రీనివాసరావు తమ పాఠశాలల్లో పిల్లల చేత రిహార్సల్స్ చేయిస్తున్నారు. జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణ పర్యవేక్షిస్తున్నారు.

క్రాంతి విద్యార్థుల అసమాన ప్రతిభ

నా గమ్యం (భగత్‌సింగ్ స్ఫూర్తి), మన్యం పోరాటం (అల్లూరి సీతారామరాజు చరిత్ర), వీరగంధం (కన్నెగంటి హనుమంతు జీవిత చరిత్ర–పుల్లరికి వ్యతిరేకంగా బ్రిటీషువారితో పోరాడిన నాయకుడు) వంటి నాటకాలను ఇబ్రహీంపట్నం మండలంలోని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్రాంతి హైస్కూల్, రాయ్ పబ్లిక్ స్కూల్ (విజయవాడ ఒన్‌టౌన్), వివేకానంద పబ్లిక్‌స్కూల్ (విజయవాడ అజిత్‌సింగ్‌నగర్) పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఆయా నాటకాల్లో పాత్రలు పోషిస్తూ చరిత్రను కాపాడే కృషిలో పునీతమవుతున్నారు. ఈనెల 21 నుంచి 24 వరకూ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణలు ఇస్తున్నాం. ఆగస్టు 13న విజయవాడ ఎంబివికెలో ప్రదర్శనలు జరుగుతాయి. గురుపూర్ణిమ సందర్భంగా ఈనెల 10న ఎన్టీఆర్‌జిల్లా జి.కొండూరు మండలం కవులూరులో మా గమ్యం నాటకాన్ని విద్యార్థినీ విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు.

నా గమ్యం సాగిందిలా....

'ఏమి నేలతల్లి ఇది పనికిరాని బీడు
ఎటుల జరిగెనమ్మా ఈ ఘోర దారుణంబు
ఇది రత్నగర్భ కాదు సమాధి రాళ్ల బీడు
అది పలుకలేని భాష నూరేళ్ల దీన ఘోష' అని

పాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాద చెరలోని భారతమాత దైన్యాన్ని అభినయం ద్వారా కళ్లకు కట్టారు. వెనువెంటనే ఆనాడు దేశమంతటా అలుముకున్న 'సైమన్ గో బ్యాక్ ఉద్యమం రంగస్థలంపై ఆవిష్కృతం అవుతుంది. 'బోలో స్వతంత్ర భారత్ కీ జై..వందేమాతరం నినాదాలు మిన్నంటాయి. స్వరాజ్యం మా జన్మహక్కు అని నినదించిన లాలాలజపతిరాయ్ నేలకొరుగుతాడు. దేశస్వాతంత్ర్యం...సౌభాగ్యం కన్నా నా ప్రాణాలు గొప్పవి కావు. ఇక నా ప్రాణవాయువు దేశమంతటా వ్యాపిస్తుంది' అని సగర్వంగా భగత్‌సింగ్ చెబుతాడు.

స్ఫూర్తిదాయకంగా రుషి విద్యాలయం విద్యార్థులు

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర పోరాటంలో ఒక ప్రత్యేక అధ్యాయం. భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని విప్లవపథం వైపు నడిపిన యోధుడు. భరతమాత దాస్య శృంఖలాలను తెంచడానికి సాగిన సమరంలో త్యాగం చేసిన అసమాన శూరుడు. మన్యం ప్రజల మాన ప్రాణ రక్షణకు తెల్లదొరలను ఎదిరించిన యువకిశోరం. ఆయన జీవితంలోని తుది ఘట్టాలను పట్టిచూపుతూ సాగిన 'మన్యం పోరాటం'ను రుషి ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థులు గుర్తుచేశారు.

యువతకు 'వీరగంధం' మేల్కొలుపు

'దేశస్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వారిలో కన్నెగంటి హనుమంతు ఒకరు. ఆయన నడిపిన ఉద్యమాలను చూసి ఆనాటి తెల్లదొరలు గడగలాడారు. ఆనాటి అడవి పుల్లరి ఉద్యమం ఎందరికో స్ఫూర్తినిచ్చింది. భారతజాతి జనుల విముక్తికోసం తన లేలేత గుండెనెత్తుటిని తల్లి భారతి పాదాలకు పారాణి పూసిన నిష్కళంక దేశభక్తుడు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యంపై పిడికిలి బిగించిన తొలితరం వీర విప్లవ సేనాని. తన దేశ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు సాధించటం కోసం బ్రిటీష్‌వారు కాల్చేస్తారని తెలిసినా ఎదురొడ్డిన ధీరుడు' అంటూ మంగళగిరికి చెందిన ఎస్ఎల్ఎం చైతన్య స్కూలు విద్యార్థులు వీరగంధం పేరుతో తొలి స్వాతంత్ర్య సమరయోధుడు కన్నెగంటి హనుమంతు జీవిత చరిత్రను పట్టిచూపుతున్నారు. పల్నాడుప్రాంతంలో బ్రిటీష్ వారికి ఎదురొడ్డి పుల్లరి ఉద్యమం నడిపిన పోరాట యోధుడాయన.

చరిత్రను కాపాడేలా కెఆర్ఆర్, వివేకానంద విద్యార్థులు

నాడు దేశం కోసం త్యాగం చేసి త్యాగధనులను దేశద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేస్తూ వాస్తవ చరిత్ర ఘట్టాలను కళారూపాల ద్వారా కెఆర్ఆర్, వివేకానంద పాఠశాలల విద్యార్థులు ప్రదర్శిస్తున్నారు. ముస్లింలీగ్, హోంరూల్ ఉద్యమం, జలియన్‌వాలాబాగ్ దురంతం, ఖిలాఫత్ ఉద్యమం, చౌరీచౌరా సంఘటన, సైమన్ కమిషన్, ఉప్పుసత్యాగ్రహం, క్రిప్స్ రాయబారం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి చారిత్రక ఘట్టాలను భావితరాలకు తెలియజేసేలా పలు కళారూపాలను ప్రదర్శిస్తున్నారు. జాషువా సాంస్కృతిక వేదిక బాధ్యులు ఐకాక్ న్యూటన్ ఆధ్వర్యంలో కోలాటం, డప్పులు నేర్చుకుంటున్నారు.

– యడవల్లి శ్రీనివాసరావు

వార్-2 కొత్త పోస్టర్

హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కాంబోలో నటిస్తున్న 'వార్–2' చిత్రం నుండి కొత్త పోస్టర్ విడుదలైంది. ఎన్టీఆర్ ఈ పోస్టర్‌ని సోషల్ మీడియాలో విడుదల చేశారు. ఈ కొత్త పోస్టర్‌లో హృతిక్, ఎన్టీఆర్, కియారా కనిపిస్తున్నారు. ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. యష్ రాజ్ ఫిలిమ్స్ అధినేత ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. కియారా అద్వానీ హీరోయిన్‌గా చేస్తున్నారు.

రూ.200కి మించకూడదు..



రాష్ట్రంలో ఉన్న సినిమా థియేటర్లకు, మల్టీప్లెక్స్‌లకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది కర్ణాటక ప్రభుత్వం. ఇకపై థియేటర్‌లలో విడుదలయ్యే అన్ని భాషల సినిమాలకు వినోదపు పన్నుతో కలిపి సినిమా టికెట్ ధర రూ.200 మించకూడదని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి రానున్నట్లు ప్రకటించింది. వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే 15 రోజుల్లో తెలియజేయాలని కోరింది. ప్రేక్షకులకు సినిమాను మరింత అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కర్ణాటక ప్రభుత్వం పేర్కొంది. 'గతంలో మల్టీప్లెక్స్‌లలో టికెట్ ధరలు రూ.600 నుంచి రూ.1000 వరకు కూడా ఉన్న సందర్భాలున్నాయని.. ఈ అధిక ధరల వల్ల సామాన్య ప్రజలు సినిమాకు వెళ్లడం కష్టమవుతోంద'ని ప్రభుత్వం వెల్లడించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై సినీ పరిశ్రమలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు సామాన్య ప్రేక్షకులు సంతోషం వ్యక్తం చేస్తుండగా, మరోవైపు మల్టీప్లెక్స్ యజమానులు తమ ఆదాయంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రీమియం ఫార్మాట్‌లు, ఐమాక్స్, 4డిఎక్స్ వంటివి భారీ పెట్టుబడులతో నిర్మించబడతాయని, వాటికి కూడా ఒకే ధర పరిమితి విధించడం వల్ల నష్టాలు వస్తాయని వారు వాదిస్తున్నారు. ఈ విషయమై మల్టీప్లెక్స్ అసోసియేషన్లు కోర్టును ఆశ్రయించే అవకాశం కూడా ఉంది. మరోవైపు కన్నడ సినీ పరిశ్రమలోని కొన్ని వర్గాలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి.



21 ఏళ్ల తరువాత ...

90వ దశకంలో తమ కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ప్రభుదేవా, వడివేలు కాంబినేషన్ మళ్ళీ తెరపైకి రాబోతోంది. ఈ హిట్ జోడి కలిసి ఓ కొత్త సినిమా చేయనున్నట్లు తాజాగా ప్రకటించారు. ప్రోడక్షన్ 4 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మోషన్ పోస్టర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో ఇద్దరు కౌబాయ్ దుస్తుల్లో కనిపిస్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ ప్రాజెక్ట్‌కు సామ్ రోడ్రిగ్స్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. కన్నన్ రవి నిర్మిస్తున్న ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. విఘ్నేష్ వాసు సినిమాటోగ్రఫీ, ఆంటోనీ ఎడిటింగ్, పీటర్ హెయిన్ స్టంట్స్ అందిస్తున్నారు. ఈ చిత్రం 2026లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

రవితేజ తండ్రి భూపతి రాజగోపాల్ రాజు కన్నుమూత

రవితేజకు తండ్రి రాజగోపాల్ రాజు (90) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని రవితేజ నివాసంలో మంగళవారం రాత్రి ఆయన తుదిశ్వాస విడిచారు. రాజగోపాల్ రాజుకి ముగ్గురు కుమారులు కాగా.. వారిలో రవితేజ పెద్ద కుమారుడు. రెండో కుమారుడు భరత్ 2017లో కారు ప్రమాదంలో కన్నుమూశారు. మరో కుమారుడు రఘు నటుడిగా పలు సినిమాల్లో కనిపించారు. తూర్పు గోదావరి జిల్లాలో జన్మించిన రాజగోపాల్ రాజు ఫార్మాసిస్ట్‌గా వర్క్ చేశారు. ఉద్యోగరీత్యా ఉత్తర భారతదేశంలో ఎక్కువగా గడిపారు. చిత్ర పరిశ్రమకు రాకముందు రవితేజ కూడా జైపూర్, ఢిల్లీ, ముంబయిల్లో ఉన్నారు. రాజగోపాల్ రాజు మృతిపై సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 'సోదరుడు రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు మరణవార్త విని చాలా బాధపడ్డాను. ఆయన్ని చివరిసారి 'వాల్తేరు వీరయ్య' సెట్లో కలిశాను. ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను' అని చిరంజీవి అన్నారు. 'ప్రముఖ కథానాయకుడు రవితేజ తండ్రి రాజగోపాల రాజు కన్నుమూశారని తెలిసి చింతించాను. రవితేజకు, ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

రాణించిన క్రాంతి, స్నేహ్ రాణా

- డంక్లీ, రిచర్డ్స్ అర్ధ సెంచరీలు
- భారత మహిళల లక్ష్యం 259 పరుగులు

సౌథాంప్టన్: ఇంగ్లండ్‌లో తొలిసారి టి20 సిరీస్‌ను చేజిక్కించుకొని రికార్డు నెలకొల్పిన భారత మహిళల జట్టు వన్డే సిరీస్‌లోనూ సమిష్టిగా రాణించింది. బౌలర్లు క్రాంతి గౌడ్, స్నేహ్ రాణాకు తోడు తెలుగమ్మాయి శ్రీ చరణి, అమన్‌జ్యోత్ కౌర్ కూడా రాణించడంతో ఇంగ్లండ్‌ను కేవలం 258పరుగులకే పరిమితం చేసింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్ మహిళలతో రోస్ బౌల్ వేదికగా బుధవారం జరిగిన తొలి వన్డేలో ఇంగ్లండ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు సోఫీ డంక్లీ (83; 92బంతుల్లో 9ఫోర్లు), ఆలిస్ డేవిడ్సన్ రిచర్డ్స్(53; 74బంతుల్లో 2ఫోర్లు) అర్ధ శతకాలు బాదారు. ఓపెనర్లు టామీ బ్యూమాంట్(5), అమీ జోన్స్(1)ని క్రాంతి గౌడ్ వరుస ఓవర్లలో పెవిలియన్‌కు పంపింది. దీంతో ఇంగ్లండ్ జట్టు 20 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఎమ్మా లాంబ్ (39; 50 బంతుల్లో 4ఫోర్లు), నాట్ సీవర్ (41; 52బంతుల్లో 5ఫోర్లు) ఆదుకున్నారు. అయితే, వీరిద్దరినీ స్నేహ్ రాణా స్వల్ప వ్యవధిలో ఔట్ చేయడంతో ఆతిథ్య జట్టు 97 పరుగులకే 4వికెట్లు చేజార్చుకొని కష్టాల్లో పడింది. ఈ దశలో డంక్లీ, రిచర్డ్స్ బాధ్యత ఆడారు. వీరిద్దరూ రాణించడంతో ఇంగ్లండ్ జట్టు స్కోరు 200 దాటిన తర్వాత రిచర్డ్స్‌ని తెలుగమ్మాయి శ్రీ చరణి వెనక్కి పంపడంతో ఐదో వికెట్ పడింది. దీంతో ఐదో వికెట్‌కు 106 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. ఎకిల్‌స్టోన్ (23; 19 బంతుల్లో) పరుగులు చేసింది. అమన్‌జ్యోత్ వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్‌లో చివరి బంతికి డంక్లీ ఔటైంది. స్నేహ్ రాణా, క్రాంతి గౌడ్‌కు రెండేసి, శ్రీ చరణి, అమన్‌జ్యోత్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

స్కోర్‌బోర్డు...

ఇంగ్లండ్ మహిళల ఇన్నింగ్స్: బ్యూమౌంట్ (ఎల్‌బి)క్రాంతి 5, జోన్స్ (బి)క్రాంతి 1, లాంబ్ (సి)హర్మన్‌ప్రీత్ (బి)స్నేహ్ రాణా 39, స్కీవర్ బ్రంట్ (సి)రోడ్రిగ్స్ (బి)స్నేహ్ రాణా 41, డంక్లే (బి)అమన్‌జ్యోత్ 83, రిచర్డ్స్ (స్టంప్)రీచా (బి)శ్రీ చరణి 53, ఎక్లేస్టోన్ (నాటౌట్) 23, అదనం 13. (50 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 258పరుగులు.

వికెట్ల పతనం: 1/8, 2/20, 3/90, 4/97, 5/203, 6/258

బౌలింగ్: అమన్‌జ్యోత్ కౌర్ 10–58–1, క్రాంతి గౌడ్ 9–0–55–2, దీప్తి శర్మ 10–0–58–0, శ్రీ చరణి 10–0–46–1, స్నేహ్ రాణా 10–0–31–2, ప్రతికా రావల్ 1–0–7–0.

లక్ష్యసేన్ శుభారంభం

తొలిరౌండ్‌లోనే ఓడిన సింధు

టోక్యో: జపాన్ ఓపెన్ సూపర్–750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. మహిళల సింగిల్స్‌లో పివి సింధు తొలిరౌండ్‌లోనే ఓటమిపాలవ్వగా.. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, డబుల్స్‌లో చిరాగ్‌శెట్టి–సాత్విక్ సాయిరాజ్ రెండోరౌండ్‌కు చేరారు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత సింధు 15–21, 14–21తో కొరియాకు చెందిన సిమ్–యు–జిన్ చేతిలో వరుససెట్లలో ఓటమిపాలైంది. ఇక పురుషుల డబుల్స్‌లో 15వ ర్యాంక్ జోడీ చిరాగ్–సాత్విక్ 21–18, 21–10తో కేవలం 42 నిమిషాల్లోనే కొరియా జంటను చిత్తుచేసింది. ఇక పురుషుల సింగిల్స్‌లో 18వ సీడ్ లక్ష్యసేన్ 21–11, 21–18తో చైనాకు చెందిన జెంగ్ షింగ్‌పై పోరాడి విజయం సాధించాడు. ఇద్దరు భారత షట్లర్ల మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో అనుపమ ఉపాధ్యాయ 21–15, 18–21, 21–18తో రష్మితను ఓడించి రెండోరౌండ్‌కు చేరారు. ఇక ఉన్నతి హుడా 8–21, 12–21తో థాయ్‌లాండ్‌కు చెందిన 7వ సీడ్ ఛోఛువాంగ్ చేతిలో పరాజయాన్ని చవిచూసింది.

టాప్‌లోనే బుమ్రా

ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) టెస్ట్ ర్యాంకింగ్స్‌ను బుధవారం విడుదల చేసింది. బౌలర్ల జాబితాలో జస్ప్రీత్ బుమ్రా, బ్యాటర్ల జాబితాలో జో రూట్ అగ్రస్థానంలో నిలిచారు. తాజా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్–10లో భారత ఆటగాళ్లు ముగ్గురు నిలిచారు. జో రూట్ తొలి ఇన్నింగ్స్‌లో 104, రెండో ఇన్నింగ్స్‌లో 40 పరుగులు చేయడంతో టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం అతని ఖాతాలో 888 పాయింట్లు ఉన్నారు. ఇక మరో ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్ రెండుస్థానాలు దిగజారి మూడోస్థానానికి పడిపోయాడు. న్యూజిలాండ్ సీనియర్ ప్లేయర్ కేన్ విలియమన్స్ రెండోస్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ నాలుగో స్థానంలో ఉన్నాడు. ఇక టీమిండియా యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ ఒక స్థానం దిగజారి ఐదోస్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా ఆరు, శ్రీలంక ప్లేయర్ కమిందు మెండిస్ ఏడు, టీమిండియా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఎనిమిది, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొమ్మిదో స్థానాల్లో ఉన్నారు. ఇక పదో స్థానంలో ఇంగ్లండ్ ప్లేయర్ జేమీ స్మిత్ నిలిచాడు. అయితే, లార్డ్స్‌లో 72 పరుగులు, 61 నాటౌట్‌గా నిలిచిన జడేజా ఐదు స్థానాలు ఎగబాకి 34వ స్థానానికి చేరుకున్నాడు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్ టీమిండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా నెంబర్ వన్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం బుమ్రా ఖాతాలో 901 పాయింట్లు ఉన్నాయి. ఇక దక్షిణాఫ్రికాకు చెందిన కగిసో రబాడా రెండోస్థానంలో, స్కాట్ బోలాండ్(ఆస్ట్రేలియా) ఆరో స్థానానికి చేరుకున్నాడు.

న్యూజిలాండ్ గెలుపు

టి20 ట్రయాంగులర్ సిరీస్

హరారే: టి20 ట్రయాంగులర్ సిరీస్‌లో న్యూజిలాండ్ జట్టు శుభారంభం చేసింది హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో బుధవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 172పరుగులు చేయగా.. ఛేదనలో దక్షిణాఫ్రికా జట్టు 18.2ఓవర్లలో 152పరుగులకే ఆలౌటైంది. న్యూజిలాండ్ జట్టులో రాబిన్సన్(75; 57బంతుల్లో 6ఫోర్లు, 3సిక్సర్లు), జాకోబ్(44; 30బంతుల్లో ఫోర్, 3సిక్సర్లు) రాణించగా.. దక్షిణాఫ్రికా బౌలర్లు క్వెనాకు రెండు, ఎన్గిడి, కోర్ట్జే, ముత్తుసామికి ఒక్కో వికెట్ దక్కాయి. ఇక దక్షిణాఫ్రికా జట్టులో బ్రెవీస్(35), లిండే(30) బ్యాటింగ్‌లో రాణించగా.. న్యూజిలాండ్ బౌలర్లు హెన్రీ, డఫీకి మూడేసి, సోధీకి రెండు, సాంట్నర్‌కు ఒక వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మాయచ్ రాబిన్సన్‌కు దక్కింది. తొలి లీగ్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు 5వికెట్ల తేడాతో జింబాబ్వేను చిత్తుచేసిన సంగతి తెలిసిందే.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68